Crime News
# ది క్రైమ్ న్యూస్
తెలుగు దినపత్రిక

శుక్రవారం, అక్టోబర్ 17, 2025 | సంపుటి - 20 | సంచిక 37 | వెల - 4రూ | పేజీలు - 12

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar.

## రష్యా నుంచి ఇక భారత్ చమురు కొనదు

**మోడీ నాతో చెప్పి.. హామీ కూడా ఇచ్చారు**

**మరోమారు ట్రంప్ సంచలన వ్యాఖ్యలు**





వాషింగ్టన్ : రష్యా నుంచి భారత్ చమురు కొనుగోళ్లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఇకపై రష్యా నుంచి భారత్ చమురు కొనుగోలు చేయదని.. ఈమేరకు ప్రధాని మోదీ తనకు హామీ ఇచ్చారని ట్రంప్ చెప్పారు. ఉక్రెయిన్ యుద్దానికి సంబంధించి రష్యాను ఒంటరిని చేయడంలో ఇదొక కీలక అడుగని అభివర్ణించారు.

## పాత పద్ధతిలోనే ఎన్నికలకు వెళ్లండి

**బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వానికి దక్కని ఊరట**

- స్పెషల్ లీవ్ పిటిషన్‌పై విచారణకు సుప్రీం తిరస్కరణ
- హైకోర్టు విచారణపై జోక్యం చేసుకోలేమన్న ధర్మాసనం
- 50శాతం మించి రిజర్వేషన్లను ఆమోదించలేమని వ్యాఖ్య
- ప్రభుత్వం తదుపరి కార్యాచరణపై ఉత్కంఠ






**సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి చుక్కెదురైంది. బీసీ రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్ ఎస్‌ఎల్‌పీని సర్వోన్నత న్యాయస్థానం కొట్టేసింది. 50 శాతం రిజర్వేషన్లతోనే ఎన్నికలకు వెళ్లండని ప్రభుత్వానికి సుప్రీంకోర్టు సూచించింది. పాత రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లాలని సర్వోన్నత న్యాయస్థానం ఆదేశించింది. సుప్రీంకోర్టు ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని ధర్మాసనం హైకోర్టుకు సూచించింది.**

న్యూఢిల్లీ : స్థానిక ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అంశంపై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఈ అంశం హైకోర్టులో పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని అత్యున్నత న్యాయస్థానం స్పష్టం చేసింది. తమ ఆదేశాలతో సంబంధం లేకుండా తదుపరి విచారణ చేపట్టాలని.. మెరిట్స్ ప్రకారం విచారించాలని హైకోర్టుకు సూచించింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్ల ఆధారంగా స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. స్థానిక ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ జారీ చేసిన జీఓ 9పై హైకోర్టు విధించిన స్టేను సవాల్ చేస్తూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో ఎస్‌ఎల్‌పీ దాఖలు చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు ఈ నెల 9న జారీచేసిన మధ్యంతర ఉత్తర్వులను సవాల్‌చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం 13వ తేదీన పిటిషన్ దాఖలుచేసింది.

మిగతా 2లో




### ట్రంప్‌కు లొంగిపోయిన మోడీ

- పదేపదే ప్రశంసలే ఇందుకు నిదర్శనం
- ఎక్స్ వేదికగా విపక్షనేత రాహుల్ విమర్శలు




### పాక్‌తో చెలిమి కోసం ట్రంప్ ఆరాటం

- భారత్‌లో సంబంధాలు దెబ్బతీసుకుంటున్నారు
- అమెరికా మాజీ రాయబారి రహమ్ ఇమాన్యుయేల్ వ్యాఖ్యలు




### రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- కారును ట్రక్కు ఢీకొనడంతో మంటలు
- మంటల్లో నలుగురు సజీవ దహనం

జయపుర : రాజస్థాన్‌లో బార్మర్ జిల్లాలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది.



## ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170మంది మావోలు

**మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు**

**లొంగిన వారిలో వాసుదేవరావు తదితరులు**

**ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా**

న్యూఢిల్లీ : మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురు దెబ్బలు తగులు తున్నాయి. మావోయిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవ హరించిన మల్లోజుల వేణుగోపాల్ రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావో యిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27మంది; మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్ షా.. నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ

మిగతా 2లో

## వ్యూస్ మాయలో విలువలు మరిచిపోతే ఎలా?

- వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్
- చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం సమంజసమా
- చిన్నారులతో అసభ్యకరమైన కంటెంట్ ఉంటే నేరం
- ఇలాంటి వాటిని తొలగించండి..భవిష్యత్‌లో పెట్టకండి
- చట్టప్రకారం చర్యలు తప్పవని సిపి సజ్జన్నార్ హెచ్చరిక



హైదరాబాద్ : వ్యూస్ మాయలో పడి విలువలు మరిచిపోతే ఎలా అని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ యూ ట్యూబర్లను ప్రశ్నించారు. వ్యూస్, లైక్స్‌తో సోషల్ మీడియాలో ఫేమస్ అయ్యేందుకు చిన్నారుల భవిష్యత్‌ను పణంగా పెట్టడం ఎంతవరకు సమంజసమని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 2లో

## మీడియాకు ఎక్కి రచ్చ చేయవద్దు

**కొండాసురేఖకు మీనాక్షి సున్నిత హెచ్చరిక**




హైదరాబాద్ : తెలంగాణ మంత్రి కొండా సురేఖతో ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ ఫోన్‌లో మాట్లాడారు. మీడియా ముందుకు వెళ్లవద్దని కొండా సురేఖకు ఆమె సూచించారు. కూర్చొని మాట్లాడదామని మీనాక్షి నటరాజన్ చెప్పినట్లు సమాచారం. మంత్రి కొండా సురేఖ ఓఎస్డీగా ఉన్న సుమంత్‌ను ఆ బాధ్యతల నుంచి ఇటీవల తప్పించిన విషయం తెలిసిందే. ఉమ్మడి నల్గొండ జిల్లాలోని సిమెంటు కంపెనీల యాజమాన్యాలను ఆయన బెదిరించినట్లు ప్రభుత్వం దృష్టికి రావడంతో గట్టిగా వ్యవహరించాలని నిర్ణయించినట్లు సమాచారం. ఈ పరిణామాల నేపథ్యంలో హైదరాబాద్‌లో కొండా సురేఖ ఇంటికి పోలీసులు వెళ్లారు. సురేఖ నివాసంలో ఆమె మాజీ ఓఎస్డీ సుమంత్ ఉన్నారన్న సమాచారంతో మఫ్టీలో ఉన్న పోలీసులు అక్కడికి చేరుకున్నారు. మంత్రి కుమార్తె సుస్మిత వారిని ప్రశ్నించారు.

మిగతా 2లో

### జూబ్లీహిల్స్‌లో బోగస్ ఓట్లపై విచారణ

ఇప్పుడు ఇసికి ఆదేశాలు ఇవ్వలేమన్న హైకోర్టు





## శ్రీశైలంలో స్వామి అమ్మవార్లను దర్శించుకున్న మోడీ

ప్రత్యేక పూజల్లో పాల్గొన్న స్వామికి రుద్రాభిషేకం

పూర్ణకుంభంతో స్వాగతించి..ఆశీర్వించిన పండితులు

శ్రీశైలం : కర్నూలు పర్యటనకు వచ్చిన ప్రధాని నరేంద్ర మోదీ శ్రీశైలం క్షేత్రాన్ని దర్శించుకున్నారు. అర్చకులు, ఆలయ అధికారులు ఆయనకు వేదోక్తంగా స్వాగతం పలికారు.

మిగతా 2లో



### ఎపిలో పర్యటించడం అదృష్టంగా భావిస్తున్న

**మల్లికార్జునుడి ఆశీర్వాదం పోదడం అనందంగా ఉంది**

**ఎక్స్‌లో పోస్ట్ చేసిన ప్రధాని మోడి**

న్యూఢిల్లీ : ఏపీలో పర్యటించడం ఎంతో ఆనందంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీర్వాదం పొందడం అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడించారు.

మిగతా 2లో

## ఓకల్ ఫర్ లోకల్ నినాదంతో సాగాలి

**జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు**

- డ్రోన్ టెక్నాలజీలో కర్నూలుకు స్థానం
- ఆవిష్కరణలకు కేంద్రంగా ఆంధ్రప్రదేశ్
- గూగుల్ రాకతో విశాఖ దశ మారతుంది
- రాష్ట్రంలో చంద్రబాబు, పవన్‌ల విజనరీ నాయకత్వం
- కర్నూలు సభలో ప్రధాని మోడీ ప్రసంగం





కర్నూలు : జిఎస్టీ సంస్కరణలతో పేదలకు మేలు జరుగుతోందని, అయితే అది ఓకల్ ఫర్ లోకల్ కావాలని ప్రధాని మోడీ అభిలషించారు. డ్రోన్ టెక్నాలజీకి కర్నూలు కేంద్రం కాబోతోందన్నారు. మరోవైపు.. ఆపరేషన్ సిందూర్ ప్రపంచానికి మన సైనిక బలాన్ని నిరూపించింది. అందులో దేశీయ టెక్నాలజీ అద్భుతంగా పనిచేసిందన్నారు. ఇది మన ఆత్మనిర్భరతకు గర్వకారణమన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగ సభకు సీఎం చంద్రబాబు, గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, నారా లోకేశ్ తదితరులు హాజరయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా పలుచోట్ల నిర్మించిన, నిర్మించబోతున్న రూ.13,429 కోట్ల విలువైన ప్రాజెక్టులకు ప్రధాని నరేంద్రమోదీ వర్చువల్‌గా ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ .. ఆత్మగౌరవం, సంస్కృతికి నిలయంగా ఆంధ్రప్రదేశ్ ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. సైన్స్, ఆవిష్కరణల కేంద్రంగా ఆంధ్రప్రదేశ్ ఉంది. ఏపీలో అనంత అవకాశాలతో పాటు యువతకు అపార శక్తి ఉంది. నర్సింహస్వామి, మహానంది ఈశ్వరుడికి నమస్కరిస్తున్నా.

మిగతా 2లో

## సూపర్ జిఎస్టీ.. సూపర్ సేవింగ్స్ ప్రారంభం మాత్రమే

**21వ శతాబ్దం మోడీదే అవుతుందనడంలో సందేహం లేదు**

**మోడీలాంటి నేత ఉండడం మన అదృష్టం**

**కర్నూలు సభలో సిఎం చంద్రబాబు ప్రశంసలు**



కర్నూలు : సూపర్ జీఎస్టీ ..సూపర్ సేవింగ్స్ ఇది ప్రారంభం మాత్రమే అని ఏపీ సిఎం చంద్రబాబు అన్నారు. కర్నూలులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్' పేరుతో నిర్వహించిన భారీ బహిరంగ సభలో ప్రధాని నరేంద్ర మోడీ, గవర్నర్ అబ్దుల్ నజీర్, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కల్యాణ్, నారా లోకేష్ సహా పలువురు కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఇతర నేతలు పాల్గొన్నారు. 2లో

# ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం

## న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు

## సుప్రీంను కోరిన పైలట్ సుమిత్ సభర్వాల్ తండ్రి

న్యూఢిల్లీ,అక్టోబర్16 : ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదం ఘటనలో 260 మంది మృతి చెందారు. ప్రధాన పైలట్ కెప్టెన్ సుమిత్ సభర్వాల్, కో-పైలట్ క్లైవ్ కుందర్ కూడా మరణించిన వారిలో ఉన్నారు. తాజాగా ఈ కేసులో న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు కోరుతూ.. సుమిత్ సభర్వాల్ తండ్రి పుష్కరాజ్ సభర్వాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. భారత పైలట్ల సమాఖ్య సైతం ఈమేరకు పిటిషన్ దాఖలు చేసింది. పైలట్‌గా సభర్వాల్‌కు విస్తృత అనుభవం ఉందని, 30 ఏళ్ల కెరీర్‌లో ఒక్క మచ్చ కూడా లేదని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు విశ్రాంత జడ్జి నేతృత్వంలో.. స్వతంత్ర నిపుణుల కమిటీతో న్యాయ పర్యవేక్షణలో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కూలిపోయింది. ఈ ప్రమాదంపై






ఏఏఐబీ జులైలో తన ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. రెండు ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచిపోవడంవల్లే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఇంధన సరఫరాను ఎందుకు ఆపావని ఒక పైలట్ ప్రశ్నించగా.. తాను ఆపలేదని మరో పైలట్ సమాధానమివ్వడం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో నమోదైందని తెలిపింది. ఇదికాస్త పైలట్ల లోపం ఉందనే ఊహాగానాలకు దారితీసింది. ఈ నివేదికను పైలట్ సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. పైలట్లపై నిందలు దురదృష్ట కరమని సుప్రీం కోర్టు సైతం వ్యాఖ్యానించింది. ఇప్పుడు దర్యాప్తుపై పైలట్ తండ్రి సుప్రీం గడప తొక్కారు. ఎయిరిండియా విమాన ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని పిటిషనర్లు విమర్శించారు. దర్యాప్తు బృందం ప్రధానంగా పైలట్లపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. ఈ విషాదానికి దారితీసిన సాంకేతిక, విధానపరమైన అంశాలను పరిశీలించడంలో విఫలమైందన్నారు. నివేదికలోని ఎంపిక చేసిన భాగాలను బహిర్గతం చేయడం ద్వారా వాస్తవాలను తప్పుదోవ పట్టించడం.. ముఖ్యంగా పైలట్లను లక్ష్యంగా చేసుకోవడం వంటివి అసలైన కారణాలను గుర్తించడాన్ని కష్టతరం చేస్తాయని పిటిషనర్లు పేర్కొన్నారు. 'విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో' నియంత్రణలోని దర్యాప్తు బృందం కూర్పునూ ప్రశ్నించారు. ఇందులో డీజీసీఏ, విమానయాన అధికారులే ఉన్నారని చెప్పారు. ఏ వ్యక్తి కూడా తన సొంత కేసులో న్యాయమూర్తిగా ఉండకూడదనే సహజ న్యాయ సూత్రాన్ని ఇది ఉల్లంఘిస్తోందన్నారు.

# మిర్చియార్డులో కలెక్టర్ పరిశీలన

## మిర్చి కొనుగోళ్లపై ఆరా

గుంటూరు,అక్టోబర్16 : రైతుల శ్రేయస్సుకు సహకరించి కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. గుంటూరు మిర్చి యార్డులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి గురువారం పర్యటించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలు పరిశీలించారు. రైతు నుండి ఎగుమతిదారు వరకు జరిగే ప్రక్రియను వారు స్వయంగా తనిఖీ చేశారు.బిడ్డింగ్ రూమ్ ను పరిశీలించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలను మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, యార్డు ఇన్ ఛార్జ్ సుబ్రహ్మణ్యం, వ్యాపారులు వివరించారు. మిర్చి యార్డులో రైతులు స్వయంగా విక్రయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని అన్నారు. 415 మంది ట్రేడర్లు ఉన్నారని తెలిపారు. మార్కెట్ ధరకు అనుగుణంగా ఎగుమతి ధరలు ఉంటాయని వివరించారు. పంట కాలంలో రెండు లక్షల బస్తాల వరకు సరుకు వస్తుందని, మిగిలిన కాలంలో యాభై వేల బస్తాల వరకు వస్తాయని చెప్పారు. చైనా, థాయిలాండ్, కొలంబో, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతులు జరుగుతాయన్నారు. తేజ రకం ఎగుమతుల్లో ప్రధానమైనది పేర్కొన్నారు. 334, 341 రకం స్థానిక వినియోగానికి ఉపయోగిస్తారని తెలిపారు. గత ఏడాది దిగుబడులు ఎక్కువగా ఉండటం, నాణ్యత కొంత మేర తక్కువగా ఉండటం వలన ధరలు తక్కువగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎ. చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై కర్ణాటక కీలక నిర్ణయం





బెంగళూరు: కర్ణాటక మంత్రివర్గం గురువారం రోడ్లపై కవాతులు చేయడం, బహిరంగ ప్రదేశాలు,ప్రభుత్వ ప్రాంగణాల్లో కార్యక్రమాలు నిర్వహించడం వంటి ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నియంత్రించేందుకు నియమనిబంధనలు తీసుకురావలని నిర్ణయించింది. 'మేము ఏ సంస్థను నియంత్రించలేము. కానీ ఇకపై బహిరంగ ప్రదేశాలలో లేదా రోడ్లపై మీకిష్టమున్నట్లు చేయలేరు. మీరు ఏది చేయాలన్నా అది ప్రభుత్వం అనుమతితోనే చేయాల్సి ఉంటుంది' అని కర్ణాటక మంత్రి ప్రియాంక్ ఖర్గే విలేకరులతో అన్నారు. %ూశ్రీంశీ =ఝుం% - అందుకే.. రష్యా నుంచి ఇండియా చమురు కొంటోంది: అలిపోవ్ %ూంజవతీఱంవఎవత్% మరిన్ని కనుగొనండి ప్రయాణ బీమా క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లు టెక్ ట్రెండ్స్ నివేదిక జిల్లా వార్తలు సేవ కెరీర్ మార్గదర్శకత్వం జాతీయ వార్తలు సేవ వార్తల వీడియోలు సినిమా సమీక్షలు తాజా వార్తలు బ్రేకింగ్ న్యూస్ అలర్ట్స్ రాష్ట్ర సమాచార, సాంకేతిక పరిజ్ఞానం, బయోటెక్నాలజీ మంత్రి అయిన ప్రియాంక్ ఖర్గే ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలు, దాని అనుబంధ సంస్థలపై నిషేధం కోరుతూ ముఖ్యమంత్రి సిద్దరామయ్యకు లేఖ రాసాక ఈ నిర్ణయం తీసుకున్నారు. ఆర్ఎస్ఎస్ కార్యకర్తల నుంచి ఆయనకు ఇటీవలే చావు బెదిరింపులు అందాయన్నది ఇక్కడ గమనార్హం. బహిరంగ ప్రదేశాలలో ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలకు అనుమతి ఇవ్వడమో లేక నిషేధించడమో చేయాల్సింది ఇక ప్రభుత్వం చేతిలోనే ఉందని ప్రియాంక్ ఖర్గే అన్నారు. 'అధికారులకు సమాచారం ఇచ్చేసి కర్రలు చేతపట్టుకుని మీరు రోడ్లపై కవాతులు చేస్తూ 'పథ సంచలన'(మార్చ్) చేయలేరు. మేము ప్రవేశపెట్టే నియమాలకు లోబడే మీ కార్యక్రమాలుండాలి' అని ఆయన తెలిపారు. అక్రమాస్తుల కేసులో పంజాబ్ డిఐజి అరెస్టు 'ప్రభుత్వ స్థలాలు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, ప్రభుత్వ ప్రాంగణాలు, ప్రభుత్వ యాజమాన్యంలోని సంస్థలు, అనుబంధ సంస్థలకు సంబంధించిన నియమాలను మేము తేవాలనుకుంటున్నాము. హోం శాఖ, న్యాయ శాఖ, విద్యా శాఖ జారీచేసిన మునుపటి ఆదేశాలను ఒకచోట చేర్చి కొత్త నియమాలను రూపొందిస్తాము. రాబోయే రెండు, మూడు రోజుల్లో చట్టం, రాజ్యాంగం చట్రంలో కొత్త నియమం అమలులోకి రాగలదు' అని ప్రియాంక్ ఖర్గే క్యాబినెట్ సమావేశం తర్వాత అన్నారు.

# యుద్ధభూమిలో అంతరిస్తున్న మతం

ఒకప్పుడు ప్రపంచంపై క్రైస్తవాన్ని బలవంతంగా రుద్దిన ఇంగ్లాండ్‌లో ప్రస్తుతం అక్కడ తగ్గుముఖం పడుతూ ఉంది. క్రైస్తవాన్ని పాటించే జనాభా శాతం ఒకప్పుడు ప్రపంచంపై క్రైస్తవాన్ని బలవంతంగా రుద్దిన ఇంగ్లాండ్‌లో ప్రస్తుతం అక్కడ తగ్గుముఖం పడుతూ ఉంది. క్రైస్తవాన్ని పాటించే జనాభా శాతం అక్కడ వేగంగా మారిపోతూ ఉంది. ఒకప్పుడు అది పూర్తి క్రైస్తవ దేశం. ఇటీవలి కాలం దాకా అక్కడ అరవై శాతం క్రైస్తవులు ఉండేవారు. ఆ శాతం కిందికి పడిపోయి, ప్రస్తుతం అక్కడ నలభైఆరు శాతం మాత్రమే ఉన్నారు. ఏ మతాన్నీ పాటించని వారి సంఖ్య ఇంగ్లాండ్‌లో గణనీయంగా పెరుగుతూ వుంది. ఇటీవలి కాలంలో 25.2 శాతం ఉన్న మానవవాదుల శాతం 37.2కు పెరిగింది. మరో పదేళ్లలో ఈ శాతం ఇంకా పెరిగే అవకాశాలున్నాయని పరిశీలకులు అంటున్నారు. అదే నిజమైతే, ఇంగ్లాండ్‌లో క్రైస్తవులు మైనారిటీలో పడిపోయే అవకాశం ఉంది. ఇలా చెప్పుకోవాలంటే మరో తాజా ఉదాహరణ ఉంది. క్రీస్తు జన్మ స్థలంలోనే క్రైస్తవం తగ్గుముఖం పడుతూ ఉంది. %ూశ్రీంశీ =ఝుం% - ఉగ్రవాదుల ఉచ్చులో పాకిస్తాన్ %ూంజవతీఱంవఎవత్% మరిన్ని కనుగొనండి జిల్లా వార్తలు సేవ వార్తల వీడియోలు జీవిత బీమా పాలసీలు క్రైమ్ నవలలు చట్టపరమైన సలహా సేవలు ఈ-పేపరు చందా సాంకేతిక గాడ్జెట్లు లైఫ్ స్టైల్ బ్లాగ్ క్రికెట్ మ్యాచ్ టిక్కెట్లు స్థానిక వంటకాల వంట పుస్తకాలు రెండు వేల సంవత్సరాల క్రితం బెత్లెహామ్‌లో ఏసుక్రీస్తు జన్మించాడనీ, అక్కడి నుంచే ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవం వ్యాపించిందనీ ఒక అభిప్రాయం ఉంది. అది కూడా చాలా బలంగా ఉంది. అయితే ఆ బెత్లెహామ్ ప్రస్తుతం ఇజ్రాయెల్‌లో కాకుండా పాలస్తీనా ఆక్రమించిన ప్రాంతంలో ఉంది. అక్కడి ప్రధానమైన చర్చిల తాళాలు రెండు ముస్లిం కుటుంబాల దగ్గర ఉంటాయి. ఉదయం వచ్చి తెరవడం, మళ్లీ రాత్రికి వచ్చి మూయడం వారే చేస్తారు. ఆ మధ్య కాలంలో అక్కడి ఆరు క్రైస్తవ వర్గాలు వంతుల వారీగా తమ ఆధ్యాత్మిక సేవల్ని కొనసాగించుకుంటూ ఉంటాయి. ఇది ఇలా ఉంటే, అక్కడ మరో విచిత్రం కూడా జరుగుతూ ఉంది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు బెత్లెహామ్‌కు వచ్చి, ఏసు జన్మస్థలాన్ని దర్శించుకుని వెళ్లొచ్చు. వారికి వీసాలు సులభంగా దొరుకుతాయి కూడా! కానీ, స్థానికంగా ఉన్న క్రైస్తవులకే అక్కడి ప్రధాన చర్చిలలోకి అనుమతి లేదు. అది పాలస్తీనా ఆక్రమిత ప్రాంతం కాబట్టి, అక్కడ ఆ విషయంలో రాజకీయ కారణాలు పని చేస్తూ ఉండొచ్చు. ఏసు నడయాడిన ప్రాంతం ఇజ్రాయెల్ పాలస్తీనా వివాదాల్లో, యుద్ధంలో నలుగుతూ ఉంది. ఇది జగద్విదితం! %ూశ్రీంశీ =ఝుం% - ఈశాన్యంలో రగులుతున్న విద్వేషాగ్నులు బెత్లెహామ్‌లోని ఏసుక్రీస్తు జన్మస్థలమని భావిస్తున్న నేటివిటీ చర్చ్, జెరూసలేంలో ఏసును శిలువ వేశారని భావిస్తున్న చోట ఉన్న హోలీ సెపల్చర్ చర్చి ఈ రెండూ క్రైస్తవుల ప్రధాన చర్చ్‌లు, ఈ రెండు చర్చ్‌ల తాళాలే అక్కడి రెండు ముస్లిం కుటుంబాల ఆధీనంలో ఉన్నాయి. ఈ రెండు చర్చ్‌ల మధ్య ఉన్న 'స్టార్ స్ట్రీట్స్' (వీధు)లన్నీ వేల ఏళ్ల క్రితం ఏర్పాటు చేసినవి. కాబట్టి, ఇప్పుడు అవి మరీ ఇరుకుగా, అసౌకర్యంగా అయిపోయాయి. అమితమైన భక్తిశ్రద్ధలున్న వారు తప్ప, మామూలు వారు ఆ వీధుల్లో తిరగాలంటే ఇబ్బందిపడతారు. ఒక రకంగా ఇష్టపడరు. ఇవీ అక్కడి పరిస్థితులు. అయితే ఇప్పుడక్కడ క్రైస్తవానికి తీవ్రమైన విఘాతం కలిగింది. ఇజ్రాయెల్ ఏర్పడినప్పుడు అక్కడ క్రైస్తవుల జనాభా ఎనభై శాతంగా నమోదయింది. ఇప్పుడు అది పన్నెండు శాతానికి పడిపోయింది. ఏసు జన్మించాడని భావిస్తున్న చోటే క్రైస్తవం అంతరించిపోవడం ప్రపంచం ప్రత్యక్షంగా చూస్తూ ఉంది. అందుకు కారణాలు చాలా ఉన్నాయి. అందులో ముఖ్యమైనవి కొన్ని ఇలా ఉన్నాయని పరిశీలకులు చెపుతున్నారు. %ూశ్రీంశీ =ఝుం% - కల్తీ మద్యప్రవాహం ఆగేనా? %ూంజవతీఱంవఎవత్% మరిన్ని కనుగొనండి తాజా వార్తలు వీడియో వార్తలు సేవ వార్తాపత్రిక చందా జీవిత బీమా పాలసీలు వార్తల వీడియోలు సినిమా సమీక్షలు తాజా వార్తలు సేవ చట్టపరమైన సలహా సేవలు ఈ-పేపర్ చందా జాతీయ వార్తలు సేవ 1. ప్రపంచ వ్యాప్తంగా మతాల పట్ల ప్రజల్లో ఏర్పడిన విముఖత. 2. మతం నేపథ్యంలో వచ్చే పండగలంటే ఆసక్తి లేకపోవడం ఒకవేళ జరుపుకుంటున్నా, ఏదో ఒక ఫార్మాలిటీగా, యథాలాపంగా జరుపుకోవడం. 3. అక్కడి యువత మెరుగైన అవకాశాల కోసం యూరోపు, మధ్యప్రాచ్యదేశాలకు, కెనడా వంటి దేశాలకు వలస వెళ్లడం జరుగతూ ఉంది. 4. ఆక్రమణ, వలస, నిత్యం తనిఖీలతో స్థానికులు విసుగెత్తిపోతున్నారు. 5. పై కారణాల ప్రభావం అక్కడి జన జీవితం మీద ఒత్తిడి పెంచుతోంది. ఫలితంగా జనాభా తగ్గిపోతూ ఉంది. 6. క్రైస్తవుల సంఖ్య తగ్గిపోవడం వల్ల, అక్కడ క్రైస్తవం గడ్డు రోజుల్ని ఎదుర్కొంటూ ఉంది. %ూశ్రీంశీ =ఝుం% - గిన్నిస్ రికార్డు అంత గొప్పా? క్రిస్‌మస్ వచ్చిందంటే ప్రపంచ వ్యాప్తంగా ప్రతి క్రైస్తవుడూ తన ఇంటి మీద ఒక నక్షత్రాన్ని (మోడల్) ప్రత్యేకంగా అలంకరించుకుంటాడు. రంగు రంగులుగా అది వెలుగుతూ ఉండే విధంగా విద్యుత్ దీపాలు కూడా అలంకరించుకుంటాడు. కారణం ఏమంటే ఏసుక్రీస్తు జన్మించినప్పుడు ఆకాశంలో ఒక నక్షత్రం వెలిగిందీ అనే దానికి అది సంకేతం! అంతేకాదు, ఏసు తమ ఇంట్లోనే జన్మించాడని గర్వంగా ప్రకటించుకోవడానికి కూడా అది సంకేతం! ఆకాశంలో ఉండే నక్షత్రం తమ కోసం ఏసుగా జన్మించాడని కూడా క్రైస్తవుల భావన! భావనలు సరే కాని, ఏవైనా చారిత్రక ఆధారాలున్నాయా అంటే లేవు.



రోమన్, ఈజిప్టు, గ్రీక్, మెసపటోమియా మొదలైన ప్రాచీన నాగరికతల్లోని జానపద మత సాహిత్యంలో అద్భుత శక్తులను ప్రదర్శించే కల్పిత పాత్రల పుట్టిన రోజు సామాన్యంగా డిసెంబర్ 25 అనే ఉంది. దాని దృష్టిలో ఉంచుకుని, అనేక చర్చోప చర్చలు, తర్జనభర్జనల అనంతరం క్రీస్తు జీసస్ పుట్టిన రోజును కూడా డిసెంబర్ 25 నే నిర్ణయించారు. అదే క్రిస్టమస్ అయ్యింది. సాధారణ శకానికి ముందు పుట్టిన అరిస్టాటిల్, ప్లేటో వంటి వారి వివరాలు చరిత్రకు అందుతుండగా, దేవుడి కుమారుడు, పాపుల రక్షకుడు అని భావించే ఏసుక్రీస్తు వివరాలు లభించకపోవడం విచిత్రంగా ఉంది. ఇక ఏసు చారిత్రక వ్యక్తి అని ప్రపంచానికి పరిచయం చేసిన వాడు జోసెఫస్ (%జీశీంవజూష్ట్రబం%) అని చెపుతున్నారు. కాని, నిజంగానే ఆయన ఏసును చారిత్రక వ్యక్తి అని అన్నాడా? అనుమానమే! ఎందుకంటే అందుకు ఆధారాలే లేవు. %జీశీంవజూష్ట్రబం% మాత్రమే గాక, ఇంకా చాలా మంది ఏసును చారిత్రక వ్యక్తి అని అన్నారని కొందరు బుకాయిస్తుంటారు. బుకాయింపు అని అన్నది ఎందుకంటే వారెవరూ తగిన ఆధారాలు చూపలేదు. పైగా వీరెవరూ ఏసుకు సమకాలీనులు కాదు. తర్వాత కాలంలో జీవించిన వారు. చాలా మందికి తెలియని విషయమేమంటే సాధారణ శకం 354 (సిఇ) దాకా 'క్రిస్టమస్' ఉనికిలో లేదు. అలాగే సాధారణ శకం 786 దాకా ప్రపంచ దేశాలలో ఒక్కడ క్రీస్తు పూర్వం/ క్రీస్తు శకం అనే సంక్షిప్త రూపాలు వాడుకలో లేవు. (వీటిని మనం ఇప్పుడు బిసిఇ/ సిఇ గా వాడుతున్నాం) అమెరికాలోని కొన్ని క్రైస్తవ శాఖల్లో క్రిస్టమస్ జరుపుకోవడంపై సా.శ. 1836 కు ముందు నిషేధం ఉండేది. క్రిస్టమస్ జరుపుకోవడాన్ని తప్పుపట్టే క్రైస్తవ మత శాఖలు ఇప్పటికీ అక్కడక్కడా ఉన్నాయి. ఇలాంటి విషయాల గురించి ఎవరూ పెద్దగా మాట్లాడరు. క్రైస్తవులు కాని ఇతర మతస్థులు కూడా వేలం వెర్రిగా క్రిస్టమస్ జరుపుకుంటూ ఉంటారు. అయితే అది ఒక 'గెట్ టు గెదర్'గా సరదాగా గడపడం కోసం వినియోగిస్తారు. వారి పవిత్ర మత గ్రంథాల్లోని ఇలాంటి విషయాల్ని జీర్ణించుకుని కొందరు క్రైస్తవ బ్రిటీష్ రచయితలు భారత దేశం మొగలుల పాలనలో ఉన్నప్పుడు నిరాధారమైన విషయాల్ని గ్రంథస్థం చేశారు. మొగలు చక్రవర్తులకు ఒక్కొక్కరికి వెయ్యి, పదిహేను వందల మంది భార్యలుంటారని, వారికి స్వేచ్ఛ ఉండదని, వారు భవనాల్లోనే మగ్గిపోతుంటారని, వ్యక్తిత్వం ఉన్న మనుషులుగా కాకుండా, స్త్రీలని కేవలం భోగ వస్తువులుగా చూశారని రాశారు. మొగలు రాజులు మద్యానికి, జూదానికి, స్త్రీలోలత్వానికీ బానిసలని రాశారు. నిజాయితీగా నిజాల్ని నమోదు చేసిన ఆనాటి చరిత్రకారులు, ఆధునిక చరిత్ర పరిశోధకులు తేల్చిన విషయాలు వేరే విధంగా ఉన్నాయి. మొగల్ మహిళలు ఎవరూ అనైతిక చర్యలకు పాలు పడలేదని, చాలా మంది స్త్రీలు విద్యావంతులని, కొందరు రచయిత్రులు కూడా అయ్యారని తేల్చిచెప్పారు. అంతేకాదు, అనుభవజ్ఞులైన మహిళలు పరిపాలనా వ్యవహారాలలో చక్రవర్తులకు సలహాలిచ్చేవారని, కొందరు అంతర్జాతీయ స్థాయిల్లో వ్యాపారాలు సాగించారనీ పూర్తి ఆధారాలతో రుజువు చేశారు. ఓర్వలేని తనంతోనూ, ఎదుటి వారిని తక్కువ చేసి చూపాలని ప్రయత్నించే వారి రాతల్ని, ప్రచారాల్ని మనం పట్టించుకోకూడదు. నిదానంగా నిజాల్ని తవ్వి బయటికి తీసుకోవాలి!

# సురేఖ ఓఎస్టీ గురించి తెలియదు

## తన కుమార్తె ఏం మాట్లాడిందో కూడా తెలియదు

### కాంగ్రెస్ నేత కొండా మురళి

హనుమకొండ,అక్టోబర్16 : మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ విషయం తనకేమీ తెలియదని ఆమె భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. తన కుమార్తె సుస్మిత హైదరాబాద్‌లో ఏం మాట్లాడిందో తెలియదన్నారు. స్మార్ట్ ఫోన్ చూడటం తనకు రాదని చెప్పారు. సిమెంట్ కంపెనీ యాజమాన్యాలను సుమంత్ బెదిరించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను ఓఎస్డీ బాధ్యతల నుంచి ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో బుధవారం రాత్రి హైదరాబాద్‌లో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్దకు సుమంత్ కోసం పోలీసులు రావడం.. మంత్రి కుమార్తె సుస్మిత అడ్డుకోవడం తదితర పరిణామాల నేపథ్యంలో హనుమకొండలో కొండా మురళి మీడియాతో మాట్లాడారు. నా కుమార్తె, అల్లుడు లండన్‌లో ఉన్నారు.. అక్కడ వ్యాపారం చేస్తున్నారు. నా బిడ్డకు పదవి ఏమీ లేదు.. ఆమె ఏ పార్టీలోనూ లేదు. మంత్రి ఛాంబర్‌కు ఇప్పటివరకు నేను వెళ్లలేదు. భద్రతా కారణాల వల్ల వేర్వేరు కార్లలో నేను, సురేఖ వెళ్తాం. సీఎం రేవంత్‌రెడ్డి నాకు ఎమ్మెల్సీ ఇస్తామన్నారు.. ఇస్తారు. ఆయన సీఎం కావాలని కోరుకున్న వారిలో నేనూ ఒకడిని. సీఎం, మంత్రి పొంగులేటి మా ఇంటికి వచ్చారు.. నన్నెందుకు టార్గెట్ చేస్తారని కొండా మురళి వ్యాఖ్యానించారు.

## స్కూలుకు కోటి విరాళం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే బిగాల

నిజామాబాద్,అక్టోబర్16 : నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిగాల గణెశిష్ గుప్తా మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. కోటి విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం ఆయన తన సోదరుడు బిగాల మహేశ్‌తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి వచ్చి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డికి కోటి రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ పాల్గొన్నారు.

## 18న బీసీ బంద్‌లో పాల్గొంటాం.. బీఆర్ఎస్ బీసీ నేతలు



హైదరాబాద్ : బీసీ రిజర్వేషన్ల సాధనకు మద్దతుగా ఈ నెల 18న బీసీ జేఏసీ చేపట్టబోయే బీసీ బంద్‌లో పాల్గొంటామని బీఆర్ఎస్ పార్టీకి చెందిన బీసీ నాయకులు తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో వీరు మీడియాతో మాట్లాడారు. తెలంగాణ భవన్ నుంచే వెళ్లి బీసీ బంద్‌లో పాల్గొంటాం. బీసీ రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ డ్రామా చేయడానికి చూసింది. కానీ ఆ డ్రామా వర్కవుట్ కాలేదు. మేము అసెంబ్లీ లోనే చెప్పినం.. ప్రభుత్వం పై వ్యతిరేకత ఉందని. కుల గణన సరిగా జరగలేదు. కులగణన సర్వే పత్రంపై ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఫోటో పెట్టడం తప్పు అని వారు పేర్కొన్నారు. గవర్నర్ వద్దకు తీర్మానం వెళ్ళక ముందే ఢిల్లీలో ధర్నా చేశారు. మల్లికార్జున్ ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ కూడా ధర్నాకు రాలేదు. తెలంగాణ కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి ఎంజాయ్ చేసి వచ్చారు. పార్టీల పరంగా ఎన్నికలకు వెళ్తామంటే తాము ఒప్పుకోమన్నారు. 42 శాతం రిజర్వేషన్ ఇచ్చాకనే ఎన్నికలకు వెళ్లాలి. చట్ట పరంగా షెడ్యూల్ 9 ప్రకారం ఎన్నికలకు పోవాలి. ముఖ్యమంత్రి ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తే తీవ్ర పరిమాణాలు ఉంటాయని హెచ్చరించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలు అమలు చేసే వరకు వారి వెంట పడుతూనే ఉంటాం. 17 నెలల నుంచి కాంగ్రెస్ నిద్ర పోయింది. చట్టమే లేనిది జడ్జిలు తీర్పు ఎలా ఇస్తారు. అందరూ ఈ నెల 18వ తేదీన న బంద్‌కు సహకరించాలి. ప్రతి బీసీ బిడ్డ బంద్‌లో పాల్గొనాలని తలసాని శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు.

## నా ఆలోచనలు' పుస్తకాన్ని ఆవిష్కరించిన కేటీఆర్

హనుమకొండ, అక్టోబర్ 16 : గొప్ప సామాజిక స్పృహ, తెలంగాణ మీద మమకారంతో పనిచేస్తున్న బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ నాయకత్వంపై నమ్మకంతో కాకతీయ యూనివర్సిటీ బీఆర్ఎస్వీ నాయకుడు పిన్నింటి విజయ్‌కుమార్ రాసిన అనేక వ్యాసాలను 'నా ఆలోచనలు' అనే శీర్షికతో ఒక మంచి పుస్తకంగా తేవడం గొప్ప పరిణామమని కేటీఆర్ రచయితను అభినందించారు. తెలంగాణ భవన్‌లో రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో కేటీఆర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం గురించి, ప్రాంతీయ, జాతీయ పరిస్థితులపై చాలా మంచి అవగాహనతో ఎన్నో వ్యాసాలను గతంలో రాశారు. ఇప్పుడు కొత్తగా ఆ వ్యాసాల సంకలనాన్ని నా చేతుల మీదుగా ఆవిష్కరించడం ఆనందంగా ఉందన్నారు. పుస్తక పఠనం తగ్గిపోయిన ఈ రోజుల్లో ఇలాంటి యువ రచయితలు ముందుకు వచ్చి పుస్తకాలు రాస్తున్న విజయ్ లాంటి వారిని తప్పకుండా ప్రోత్సహించాలని కేటీఆర్ సూచించారు.అనంతరం రచయిత, విద్యార్థి నాయకుడు విజయ్‌ని అభినందించారు. ఈ సందర్భంగా జనగామ శాసన సభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్రలు ప్రత్యేకంగా పుస్తక ఆవిష్కరణ శుభాకాంక్షలు తెలిపారు.

# సంపాదకీయం

## తాయిలాలకు లొంగితే అంతే సంగతులు !

ఎన్నికల ముందు హామీలు ఇచ్చే వారిని ప్రజలు నమ్మడం మానేస్తే ప్రజాస్వామ్యం బోలపేతం అవుతుంది. అంతెందుకు అసలు నాయకుల హామీలను పట్టించుకోవద్దు. ప్రజలు ఈ విషయంలో చైతన్యం పొందాలి. ఉచిత పథకాలు, నగదు బదిలీల హామీలను దరిచేరకుండా చూసుకోవాలి. రాజకీయ నాయకులు హామీలు ఇవ్వడం కాదు..ప్రజలు తమ ఎజెండాను నాయకుల ముందు ఉంచాలి. గ్రామాల వారీగా ప్రజలే ఎజెండా విధించాలి. రోడ్లు వేస్తారా లేదా అడగాలి. మంచినీటి సరఫరా చేస్తారా లేదా నిలదీయాలి. ఇలాంటి సమస్యల ను ఏ గ్రామానికి ఆ గ్రామ ప్రజలే గుర్తించి నాయకులకు ఎజెండా నిర్దేశించాలి. కిలోరూపాయి బియ్యం, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్లు వంటి వాటికి లొంగితే అంతే సంగతులు. అలా చేసి అధికారంలోకి వచ్చిన నేతలు రాష్ట్రాలను లూటీ చేసేస్తున్నారు.అందుకు తెలుగు రాష్ట్రాలు పక్కా ఉదాహరణ అని చెప్పవచ్చు. బీహార్‌లో పదేళ్లుగా అటుఇటుగా ఎన్‌డిఎ ప్రభుత్వమే నడుస్తోంది. నితీశ్ కుమార్ సిఎంగా పెద్దగా మార్పులకు శ్రీకారం చుట్టింది లేదు. అంతుకుముందు లాలూ ప్రసాద్ యాదవ్ కూడా కుటుంబ సంక్షేమానికే ప్రాధాన్యం ఇచ్చారు. లాలూ లేదా, నితీశ్ కుమార్‌లు పెద్దగా బీహార్‌లో ప్రభావితం చేసేంతగా పాలన సాగించలేదు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీహార్ మొదటి నుండి రాజకీయంగా అత్యంత చురుకుగా ఉండే రాష్ట్రంగా గుర్తింపు పొందింది. బీహార్ ఓ రకంగా కళింగ రాజ్యంగా చెప్పుకోవాలి. పాటలీపుత్రాన్ని రాజధానిగా చేసుకుని మౌర్యులు పాలించారు. ఆర్య చాణక్యుడు అక్కడే ఉండేవారు. నలంద విశ్వవిద్యా లంయం ఒకప్పుడు ప్రపంచానికి మార్గం చూపింది. ఇలాంటి నేల బీహార్‌లో ఇప్పుడు అరాచకం సాగుతోంది. ఇకపోతే రాజకీయంగా ఎంతో చైతన్యం కలిగిన నేల అది. అక్కడ చోటుచేసుకునే పరిణామాలు అనేక సందర్భాలలో దేశ వ్యాప్తంగా ప్రభావం చూపాయి. దేశ రాజకీయాలకు దిశా నిర్దేశం చేశాయి. బీహార్‌కు చెందిన జయప్రకాశ్ నారాయణ్ జనతా పార్టీని స్థాపించి దేశ రాజకీయాలను మలుపు తిప్పారు. ఈ నేపథ్యంలోనే అక్కడ జరగనున్న ఎన్నికలు ఆ రాష్ట్రానికే కాకుండా దేశానికే కీలకంగా మారాయి. మరోమారు ఎన్‌డిఎ అధికారం కోసం ఎత్తులు వేస్తోంది. వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ రాజకీయంగా తన అదృష్టాన్ని పరీక్షించుకోబోతున్నారు. బీహార్‌లో అధికారంలో కొనసాగడమే లక్ష్యంగా బిజెపి నేతృత్వం లోని ఎన్‌డిఎ కూటమి ఎన్నో అడ్డదారులు తొక్కుతోంది. హడావిడిగా చేపట్టిన ప్రత్యేక ఓటర్ల సవరణ (సర్)తో ఎన్నికల కమిషన్ స్వతంత్రత ప్రశ్నార్థకం గా మారింది. పెద్దఎత్తున ఓట్ చోరీ ఆరోపణలు వెల్లువెత్తాయి. వీటికి జవాబు ఇచ్చి, సందేహాలను నివృత్తి చేయాల్సిన ఎన్నికల కమిషన్ (ఇసి) గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్షాలపై దాడికి దిగుతోంది. అయితే బంగ్లా చొరబాటు దారుల సమస్య కూడా తీవ్రంగా ఉంది. ఓటర్ల జాబితాపై కొనసాగుతున్న నిరసనల మధ్యే తుది జాబితాను, ఎన్నికల షెడ్యూల్‌ను ఇసి విడుదల చేసింది. ఈ షెడ్యూల్ ప్రకారం 243 మంది సభ్యులుగల బీహార్ శాసనసభకు నవంబర్ 6, 11 తేదీలలో పోలింగ్ జరగనుంది. 14వ తేదీన ఫలితాలు ప్రకటిస్తారు. మరోవైపు ఇసి విడుదల చేసిన ఓటర్ల తుది జాబితాపై కూడా దుమారం రేగుతోంది. ఈ జాబితాలోని చేర్పులు, తొలగింపులకు సంబంధించిన పూర్తి వివరాలను తమకు అందచేయడంతో పాటు, వాటిని క్షేత్రస్థాయి వరకు ప్రదర్శించాలని దేశ అత్యున్నత న్యాయస్థానం ఎన్నికల కమిషన్‌ను ఆదేశించింది. ఇకపోతే ఓట్ల తొలగింపు ఆరోపణలు చేస్తున్న రాహుల్ సక్రమంగా రుజువు చేయలేక పోయారు. సుప్రీం కూడా తొలగించిన ఓట్లకు సంబంధించి రుజువులతో అఫిడవిట్ వేయాలని సూచించినా వెనక్కి పోయింది. మరోవైపు ఎన్‌డిఎ కూటమిలో కీలక భాగస్వామిగా ఉన్న నితిష్ కుమార్ ఇప్పటికే 9 సార్లు ముఖ్యమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు. పదోసారి కూడా ఆ పదవిని ఆయన ఆశిస్తున్నారు. బిజెపి నేతలు ఆ విషయాన్ని తేల్చకుండా రాష్ట్రంలో ప్రభుత్వ వైఫల్యాలకు మాత్రం నితీష్‌ను పూర్తి బాధ్యుడిని చేస్తున్నారు. దీంతో క్షేత్రస్థాయిలో ఓటర్లను మభ్య పెట్టే కుతంత్రాలకు తెరతీస్తోందన్న అభిప్రాయం వ్యక్తమవుతోంది. రాబోయే రోజుల్లో ఈ తరహా విన్యాసాలు మరింత జోరందుకోనున్నాయి. 2020లో జరిగిన ఎన్నికల్లో ఎన్‌డిఎ కూటమి కేవలం 0.2 శాతం ఓట్ల ఆధికత్యతను మాత్రమే సాధించింది. దీంతో త్వరలో జరగనున్న ఎన్నికలలో ప్రతి ఓటు కీలకంగా మారనుంది. అదే సమయంలో ప్రతిపక్షాల మధ్య గరిష్ట స్థాయిలో ఐక్యత పెరగాల్సి ఉంది. గత ఎన్నికల్లో చోటు చేసుకున్న తప్పులు మరోసారి జరగకుండా చూసుకోవడంతో పాటు, ప్రజలకు నమ్మకం ఇయ్యవలసిన బాధ్యత ప్రతిపక్షాలదే! అయితే అధికారమే పరమావధిగా అన్ని పార్టీలు విన్యాసాలు చేస్తున్నాయి. తాజాగా 7.42 కోట్ల మంది అర్హులైన ఓటర్లు ఉన్నట్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ ప్రకటించారు. ఈ క్రమంలో బీహార్ అభివృద్ధికి ఏం చేస్తారన్న దానిపై రాజకీయ పార్టీల్లో స్పష్టత లేదు. కేవలం ఓట్లు కొల్లగొట్టి అధికారం దక్కించుకోవడం అందరిపనిగా మారింది. ఈ క్రమంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. నేతల కుయుక్తులను గమనించాలి. తమ ఓటును సక్రమంగా వినియోగించుకోవాలి. తాయిలాలు ఆశపడితే మరో ఐదేళ్లు లొంగిపోవాల్సి ఉంటుందని గుర్తించాలి.

# కల్తీ మద్యప్రవాహం ఆగేనా?



తెలంగాణలో అక్రమమార్గంలో రవాణా అవుతున్న కల్తీ మద్యాన్ని అరికట్టడంలో ఎక్సైజ్ శాఖ సత్ఫలితాలు సాధించేనా... తెలంగాణ ఖజానాకు ఆదాయం తెచ్చిపెట్టే రెవెన్యూ వనరుల్లో అబ్కారి శాఖ చెప్పుకోదగ్గ రెవెన్యూ సమకూర్చుతూ పెద్దన్న జిఎస్‌టి రెవెన్యూకు తోడుగా ఉందనే చెప్పుకోవచ్చు. గత పది సంవత్సరాలుగా ఎక్సైజ్ ఆదాయం 400 శాతం పెరిగిందని సాక్షాత్తు ఆ శాఖమంత్రి జూపల్లి కృష్ణారావు వెల్లడించారు. రెవెన్యూ అంచనాల ప్రకారం ఎక్సైజ్ ఆదాయం 2025- 26 సంవత్సరానికి గాను రూ. 54,193 కోట్లుగా నిర్ధారించి ఆ దిశగా ప్రభుత్వం, ఆ శాఖ యంత్రాంగం వడివడిగా అడుగులు వేస్తోంది. అయితే అనుకున్నట్లుగా కాకుండ ఆగస్టు 2025 నాటికి మొత్తం అనుకున్న టార్గెట్‌కు 28.09 శాతం మాత్రమే సాధించినట్లుగా గణాంకాలు చెబుతున్నాయి. ఎక్సైజ్ చట్టం 1968 ప్రొహిబిషన్ చట్టం 1995 ప్రకారం ప్రభుత్వం రెవెన్యూ కంటే ప్రజల్లో మద్యం వల్ల కలిగే దుష్ప్రభావాలపై, నాటుసారా వల్ల కలిగే ఆరోగ్య సమస్యపై, వాటి ప్రభావం నుంచి తాగుడుకు బానిసైనవారికి డిఅడిక్షన్ సెంటర్లపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించేందుకు సమీక్ష సమావేశంలో అబ్కారి మంత్రి తెలిపారు. అబ్కారి భవన్‌లో జరిగిన సమీక్ష సమావేశంలో కల్తీ మద్యంపై ఉక్కుపాదం మోపాలని, ఎట్టి పరిస్థితుల్లోను కల్తీ మద్యం గ్రామాల్లో ప్రవేశించకుండ కట్టుదిట్టం చేయాలని సూచించారు. %ూశ్రీంశీ =ఝఎ% - ఉగ్రవాదుల ఉచ్చులో పాకిస్తాన్ %ూఎజవతీఱంవఎవత్% మరిన్ని కనుగొనండి వార్తల వీడియోలు సినిమా సమీక్షలు స్థానిక వంటకాల వంట పుస్తకాలు లైఫ్ స్టైల్ బ్లాగ్ వార్తాపత్రిక చందా ఆరోగ్య బీమా అంతర్జాతీయ వార్తలు సేవ జీవిత బీమా పాలసీలు వ్యవసాయ ఉత్పత్తులు చట్టపరమైన సలహా సేవలు ఎక్సైజ్ కమిషనర్ చేకూరి హరికిరణ్, ప్రిన్సిపల్ సెక్రెటరీ రిజివీ, ఇతర ఉన్నతాధికారులతో రివ్యూ చేస్తూ అసలు మద్యాన్ని మరిపించేలా ఊడలా పాకుతున్న కల్తీ మద్యం ఎట్టి పరిస్థితుల్లోనూ ఉక్కుపాదంతో అణచివేయాలని గట్టిగ కోరారు. ఇదే కాకుండా ఎక్సైజ్ డ్యూటీ చెల్లించని ఎన్‌డిపిఎల్ మద్యం రాష్ట్ర సరిహద్దు జిల్లాల నుంచి విచ్చలవిడిగా పారుతుండడం తెలంగాణ ఖజానాను కలవరపరుస్తోంది. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్‌ను బలోపేతం చేస్తూ, అవసరమైతే అబ్కారి ఉద్యోగులకు రివాల్వర్‌లూ అందచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. ఖాళీ మద్యం సీసాల్లో ఖరీదైనా బ్రాండ్లుగా మరిపిస్తూ, నకిలీ మద్యాన్ని అంటగట్టే ముఠాలు బార్లకు, మద్యం దుకాణాలకు, బెల్ట్ షాపులకు సరఫరా చేస్తూ ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండికొడుతున్నాయి. ఆదిలాబాద్, నిజామాబాద్ ముఠాలు హైదరాబాద్‌లో స్థావరాలు ఏర్పాటు చేసుకొని, ఇతర రాష్ట్రాల మద్యంతోపాటు కల్తీ మద్యాన్ని కూడా సరఫరా చేస్తూ ప్రభుత్వ ఆదాయాన్ని గణనీయంగా దోచుకుంటున్నాయి. నకిలీ మద్యం ముఠాల ఆగడాలను కట్టడి చేయడానికి ఎన్‌ఫోర్స్‌మెంట్ విభాగం గణనీయంగా కృషి చేస్తోందని చెప్పవచ్చు. ఇతర రాష్ట్రాల నుంచి గంజాయి, సింథటిక్ డ్రగ్స్ సరఫరాను కట్టడి చేయడంతోపాటు వారిని కఠినంగా శిక్షించాలని ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉంది. %ూశ్రీంశీ =ఝఎ% - ఈశాన్యంలో రగులుతున్న విద్వేషాగ్నులు నల్లబెల్లం తయారీ, అమ్మకంపై నిషేధించాలని, పట్టుకున్న నల్లబెల్లాన్ని సేంద్రియా ఎరువుల కోసం రైతులకు ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించడం ముదావహం. అంతేకాకుండా నిషేధిత డ్రగ్స్ తయారీపై గట్టి నిఘా ఉంచి నాచారం, చర్లపల్లి వంటి పారిశ్రామికవాడల్లోనూ ఎప్పటికప్పుడు కనిపెట్టి ఉండాలని, అధికారులను అప్రమత్తంగా ఉంచాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాలనుంచి ముఖ్యంగా కర్ణాటక, మహారాష్ట్రనుంచి రెక్టిఫయిడ్ స్పిరిట్‌ను అక్రమ రవాణా కాకుండా నియంత్రించాలని, నిఘా విభాగం పటిష్టం చేయాలని నిశ్చయించింది. అంతే కాకుండా ఎన్‌డిపిఎల్ మద్యం అక్రమంగా గోవా, హర్యానా, గుర్గాన్, కోల్ కత్తా, కర్ణాటక రాష్ట్రాల నుంచి ఇక్కడికి తరలించకుండా చెక్ పోస్టులను పటిష్టపరిచారు. స్టేట్ టాస్క్‌ఫోర్స్, డిస్ట్రిక్ట్ టాస్క్‌ఫోర్స్ స్పెషల్ డ్రైవ్ ద్వారా ఎన్‌డిపిఎల్‌ను కంట్రోల్ చేస్తున్నాయి. కానీ ఆదిలాబాద్ జిల్లాలో ప్రముఖంగా వడ్డెర బస్తీ, సుందరయ్య నగర్, ఖురషీద్ నగర్‌లో దేశిదారు అక్రమంగా తరలించే వారిని అబ్కారి అధికారులు అరెస్ట్ చేస్తున్నా ఆగడాలు ఆగడం లేదు. %ూశ్రీంశీ =ఝఎ% - పాలస్తీనా హసించేనా? %ూఎజవతీఱంవఎవత్% మరిన్ని కనుగొనండి టెక్ ట్రెండ్స్ నివేదిక వ్యాపార సలహా సేవలు అంతర్జాతీయ వార్తలు సేవ స్థానిక వంటకాల వంట పుస్తకాలు ఆరోగ్య బీమా ఆంధ్రప్రదేశ్ వార్తలు సినిమా టిక్కెట్లు ఆన్‌లైన్ జిల్లా వార్తలు జ్యోతిష్య సేవలు స్థానిక టూర్ ప్యాకేజీలు మహారాష్ట్ర నుంచి వచ్చే దేశిదారు పలు రుచుల్లో లభిస్తుండటంతో స్థానికులు అలవాటుపడి బానిసలుగా మారి దానికే అలవాటుపడ్డారు. ఈ దేశిదారు రాష్ట్ర ఆదాయానికి గణనీయంగా గండికొడు తుంది. ఇటీవలి దసరా ఉత్సవాలను ఆసరా చేసుకుని దేశిదారు అక్రమంగా తెలంగాణ జిల్లాల్లోకి ప్రవహిస్తున్నా అబ్కారి అధికారులు అడ్డుకట్టవేయలేక పోతున్నారనే ఆరోపణలున్నాయి. ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న తూ తూ మంత్రంగా విధులు కొనసాగిస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మహారాష్ట్ర, తెలంగాణ సరిహద్దులోని పెంగంగా పరీవాహక ప్రాంతాల గ్రామాల నుంచి దేశిదారు ఏరులై పారుతున్నది. ముఖ్యంగా భీంపూర్ మండలంలోని కరంజి, జైనథ్ మండలంలోని ఆనందపూర్, పెండల్వడ, కౌటా, పిప్పల్‌వాడ, సాంగిడి గ్రామాల వారు పెంగంగా నుంచి దేశిదారును అక్రమంగా తరలిస్తున్నారు. రాత్రివేళ నది దాటిస్తూ ఆదిలాబాద్ జిల్లాలోకి ప్రవహించి ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్న దేశిదారును అబ్కారి అధికారులు అప్రమత్తంగా ఉండి అరికట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఆరెంజ్, మ్యాంగో, సోంఫ్ ఫ్లేవర్లతో లభించే దేశిదారుకు తెలంగాణ ప్రజలు బానిసలై ధనప్రాణాలు కోల్పోకముందే అబ్కారి అధికారులు మేల్కొవలసిన అవసరం ఎంతైనా ఉంది.

## కులగణన సర్వేకు నారాయణమూర్తి దంపతులు దూరం

### ఎలాంటి సర్వేతో తమవద్దకు రావద్దని తెలిపినట్లు సమాచారం

బెంగళూరు,అక్టోబర్16 : కర్ణాటక ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వేకు దూరంగా ఉండాలని, అందులో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు స్పష్టం చేసినట్లు సమాచారం. సర్వేలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. అయితే, ఈ సర్వే లో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి దంపతులు చెప్పినట్లు తెలుస్తోంది. తాము వెనకబడిన వర్గానికి చెందిన వ్యక్తులం కాదని వారు అధికారులతో తెలిపినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. సామాజిక, ఆర్థిక గణనలో భాగంగా బెంగళూరులోని జయానగర్‌లోని నారాయణమూర్తి నివాసానికి ఇటీవల సిబ్బంది వెళ్లారు. అయితే తమ వివరాలు చెప్పేందుకు నారాయణమూర్తి, ఆయన సతీమణి, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి నిరాకరించినట్లు తెలుస్తోంది. మా నివాసంలో ఎలాంటి సర్వే నిర్వహించొద్దు. మేం వెనకబడిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులం కాదు. అందువల్ల ఈ సర్వేలో పాల్గొనాల్సిన అవసరం లేదని వారు చెప్పారని తెలుస్తోంది. ఇదే విషయాన్ని వారు సర్వే పత్రంపై రాసి సంతకాలు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి. తమ ఇంట్లో ఈ సర్వే చేయడం వల్ల ప్రభుత్వానికి ఏ ఉపయోగం ఉండబోదని పేర్కొంటూ నారాయణమూర్తి దంపతులు స్వీయ ధ్రువీకరణ పత్రాలను కూడా సమర్పించినట్లు సమాచారం. కాగా.. ఈ పరిణామాలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. సర్వేలో పాల్గొనాలని తాము ఎవరినీ బలవంతం చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇది పూర్తిగా స్వచ్ఛందంగా చేపడుతున్న గణన అని స్పష్టంచేశారు. సెప్టెంబరు 22 నుంచి రాష్ట్రంలో ఈ సర్వే జరుగుతోంది.

## బెయిల్ షరతులు ఉల్లంఘించిన జగన్

### విదేశీ పర్యటన అనుమతిని రద్దు చేయాలని సిబిఐ మెమో

హైదరాబాద్,అక్టోబర్16 : వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ విదేశీ పర్యటనపై కోర్టును సీబీఐ ఆశ్రయించింది. విదేశీ పర్యటనకు వెళ్లిన జగన్ తన సొంత సెల్ నెంబర్‌కు బదులు.. మరో నెంబర్ ఇచ్చారంటూ కోర్టులో దాఖలు చేసిన మెమోలో సీబీఐ స్పష్టం చేసింది. ఆయన బెయిల్ షరతులు ఉల్లంఘించారని ఆరోపించింది. ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనకు ఇచ్చిన అనుమతిని రద్దు చేయాలని కోర్టుకు సీబీఐ విజ్ఞప్తి చేసింది. అందుకు కౌంటర్ దాఖలు చేయాలని జగన్ తరఫు న్యాయవాదికి సీబీఐ కోర్టు ఆదేశించింది. ఈ కౌంటర్‌పై సీబీఐ కోర్టు ఈ రోజు అంటే.. గురువారం విచారణ చేపట్టనుంది. అక్టోబర్ 1 నుంచి 30వ తేదీ మధ్య.. 15 రోజుల పాటు ఐరోపా పర్యటనకు వెళ్తున్నాననీ.. అందుకు అనుమతించాలంట సీబీఐ కోర్టులో వైసీపీ అధినేత వైఎస్ జగన్ పిటిషన్ దాఖలు చేశారు. విదేశాలకు వెళ్లే ముందు తన ఫోన్ నెంబర్, ఈమెయిల్ ఐడీ సహా పర్యటన వివరాలను సమర్పించాలని షరతులు విధిస్తూ సీబీఐ కోర్టు అనుమతి మంజూరు చేసింది. అయితే కోర్టుకు వైఎస్ జగన్ ఇచ్చిన ఫోన్ నెంబర్ ఆయనది కాదని సీబీఐ పరిశీలనలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో బెయిల్ షరతులను వైఎస్ జగన్ ఉల్లంఘించిన అంశాన్ని కోర్టు దృష్టికి సీబీఐ తీసుకు వెళ్లింది. వేరే నెంబర్ కోర్టుకు సమర్పించడంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. దీంతో వైఎస్ జగన్ విదేశీ పర్యటనను రద్దు చేయాలంటూ హైదరాబాద్‌లోని సీబీఐ ప్రధాన కోర్టులో మెమో దాఖలు చేసింది. ఈ మెమోపై ఇటీవల న్యాయమూర్తి విచారణ చేపట్టారు. అందులో భాగంగా జగన్ తరఫు న్యాయవాదికి కౌంటర్ దాఖలు చేయాలని ఆదేశించింది. ఈ కౌంటర్‌పై ఈ రోజు విచారణ జరగనుంది.


## స్వీట్ షాపులపై ఫుడ్ సేఫ్టీ అధికారుల దాడులు

### దీపావళి కోసం నాసిరకం స్వీట్లు గుర్తింపు

హైదరాబాద్,అక్టోబర్16 : దీపావళి పండుగ సందర్భంగా హైదరాబాద్ నగరంలో స్వీట్ షాపులపై జీహెచ్‌ఎంసీ, ఫుడ్ సేఫ్టీ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. నగరంలోని 43 స్వీట్ షాప్స్ లో 3 రోజుల పాటు అధికారులు ఫుడ్ సేఫ్టీ స్పెషల్ డ్రైవ్ చేపట్టారు. గడువు ముగిసిన పదార్థాలు స్వీట్ల తయారీలో వాడుతున్నట్లు గుర్తించారు. స్వీట్ షాప్ లో అమ్మే వస్తువులకు ఎలాంటి లేబెల్, ఎక్స్ పైరీ డేట్ లేదని అధికారులు తెలిపారు. మిఠాయిలల్లో ప్రమాదకరమైన సింథటిక్ ఫుడ్ కలర్స్ వాడుతున్నట్లు నిర్ధారించారు. వంటశాలలు అపరిశుభ్రంగా ఉన్నట్లు గుర్తించారు. దీపావళి గిరాకీ ఎక్కువగా వస్తుందని నాసిరకంగా టన్నుల కొద్దీ స్వీట్స్ తయారు చేస్తుండటంతో ఫుడ్ పాయిజన్ అయ్యే అవకాశం ఉందని ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు హెచ్చరించారు. నిబంధనలు పాటించని స్వీట్ షాప్స్ కి నోటీసులు, భారీ పెనాల్టీలు విధించినట్లు తెలిపారు.

## మానవత్వమే మనిషి బలం !

తిరుమల : సముద్రం ఇచ్చిన నీరు గ్రహించి సూర్యుడు ఆవిరి చేస్తున్నాడు. ఫలితంగా ఏర్పడిన మేఘాలు వర్షిస్తున్నాయి. ఆ నీరు గ్రహించిన నేల- మనిషికి చెట్టు, ఫలాలు, కలప ఇస్తోంది. వీటిలో దేనికి స్వార్థం ఉంది. ప్రకృతి నుంచి పంచభూతాలనుంచి మనం నేర్చుకో వలసింది ఇదే! ఎంత నిరుపమానమైన త్యాగం చేసి రుషులు, మునులు, పలు, బుధులు, నేతలు సమాజ కల్యాణానికి తమను తాము సమర్పించుకున్నారు. జగతి ప్రగతి కోసం అంకిత మైపోయారు! మనకు మెతుకు ఇవ్వడానికి రైతు । శ్రమిస్తున్నాడు. మనకు బతుకునివ్వడానికి తన ప్రాణాన్ని పణం పెడుతున్నాడు. ఇలా ఎందరెందరో జీవితం అంటే । ఇవ్వ డమన్న మాటలకు సాక్షీభూతులై కనపడుతున్నారు. ఆనందంగా ఉన్న సమయంలో మనతో కలిసి నవ్విన మనిషిని మరిచిపోవచ్చు కాని, కష్టకాలంలో మనతో పాటు విలపించిన మనిషిని మాత్రం మరిచిపోకూడదు. అదే మానవత్వం. ప్రతి మనిషికీ మరణం ఉంటుంది. కాని, మానవత్వానికి ఉండదు.



ఆధ్యాత్మికం

# ఎరుకల జాతి ప్రజలకోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**- ఎరుకల ప్రజాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కె.తిరుపతి**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఎరుకల జాతి ప్రజలకు ఉద్యోగ, ఉపాధి, రాజకీయ అవకాశాలు కల్పించాలని తెలంగాణ ఎరుకల ప్రజాసమితి రాష్ట్ర అధ్యక్షుడు కెమసారం తిరుపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో జిల్లాఅధ్యక్షుడు మానుపాటి రవి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మానుపాటి శ్రీనివాస్ ఆద్వర్యంలో గురువారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, పందుల సంఖ్యను తగ్గించడంలో భాగంగా వాటిని చంపడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పందులను చంపడం నిలిపివేయాలని అధికారులను కోరారు. పందుల పెంపకదారులకు ఒక్కొక్కరికి 10గుంటల చొప్పున స్థలం ఇప్పించాలని, కమ్యూనిటీ హాల్ కట్టించాలని, ఎరుకల నిరుద్యోగులకు మున్సిపల్ శాఖలో ఔట్ సోర్సింగ్ ఉద్యోగాలు ఇవ్వాలని, బ్యాంకులకు సంబందం లేకుండా కుటుంబానికి రూ.10లక్షల రుణాలు అందించాలన్నారు. ప్రభుత్వ కమర్షియల్ భవనాల్లో షట్టర్లు కేటాయించాలని, ప్రతీ జిల్లా కేంద్రంలో ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేయాలని, ప్రత్యేక ఎరుకల కార్పోరేషన్ ఏర్పాటు చేసి రూ.5వందలకోట్లు నిధిని విడుదల చేయాలని ఆయన అల్టిమేటం ఇచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతి, సంపత్, లోకిని రాజయ్య, రేవెళ్ళి శీనయ్య, సార్ల రాజయ్య, కుర్ర శంకర్, మానుపాటి సంపత్, లోకిని సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# బీసీ సంఘం బలోపేతానికి పటిష్ట చర్యలు



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బీసీ సంఘం బలోపేతానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని బీసీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ ఆదేశాల మేరకు నూతన నియామకాలు చేపట్టామని అన్నారు. బిసిల సత్తా చాటేందుకు ఐక్యంగా ముందుకు సాగుదామని ప్రతిన బూనారు. సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర జనరల్ సెక్రటరీ సురేష్ గౌడ్, బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షులు సింగారపు రవికుమార్ యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్ సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా సలహాదారులుగా మంద భాస్కర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా దాసరి కొమురయ్య యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులుగా గోవిందుల ఎల్ల స్వామి, ఎలిగేడు మండల అధ్యక్షులుగా బింగి రాజు, మండల యూత్ అధ్యక్షునిగా మొలుగూరి పరశురామ్ గౌడ్, జూలపల్లి మండల జనరల్ సెక్రటరీగా అమిటిషెట్టి శ్రీనివాస్, కనగర్తి గ్రామ అధ్యక్షులు పారిపెల్లి తిరుపతి, నాగులపల్లి గ్రామ అధ్యక్షులు కందుకూరి వెంకటయ్య, ఉపాధ్యక్షులు అమీరిశెట్టి రాజారెడ్డి లని నియమించారు. బీసీల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తామని, బీసీల హక్కులకై పోరాడుతామని నూతనంగా నియామకమైన వారు తెలిపారు.

# ప్రజాసేవలో వాలంటీర్ల సేవలు ప్రశంసనీయం

**- వాలంటీర్లకు గౌరవ వేతనం అందించిన యాదవ నేతలు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ప్రభుత్వ సంస్థల్లో వాలంటీర్లుగా సేవలందిస్తున్న వారికి తగిన గుర్తింపు లభించాలని యాదవ చారిటబుల్ ట్రస్ట్ నాయకులు అభిప్రాయం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ప్రధాన ఆసుపత్రిలో వాలంటీర్లుగా సేవలందిస్తున్న నలుగురికి యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో గురువారం రూ.4వేల అయిదువందలు చొప్పున గౌరవవేతనం అందించారు. ఈసందర్భంగా మాజీ జెడ్పిటీసి గంట రాములుయాదవ్, అఖిల భారత యాదవమహాసభ జిల్లా అధ్యక్షుడు మేకల మల్లేశం యాదవ్, ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ, వాలంటీర్లు ప్రజాసేవలో చూపుతున్న అంకితభావం ప్రశంసనీయమని తెలిపారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగించాలని ఆకాంక్షను వెలుబుచ్చారు. గౌరవవేతనం అందించడంలో సహకరించిన గంట రాములుయాదవ్, మేకల మల్లేశంయాదవ్, సందనవేని రాజేందర్ యాదవ్, గొడుగు రాజకుమార్ యాదవ్ తదితరులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, సభ్యులు బత్తిని లక్ష్మణ్ యాదవ్, మేకల కొమురయ్య యాదవ్, మల్లెత్తుల నాగరాజుయాదవ్ పాల్గొన్నారు.

# రిక్రియేషన్ క్లబ్బు సభ్యులను సన్మానించిన వాకర్స్



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రిక్రియేషన్ క్లబ్ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో సెక్రటరీ ఇతర పదవులకు గెలుపొందిన రిక్రియేషన్ క్లబ్బు సభ్యులను మార్నింగ్ వాకర్స్ ఘనంగా సన్మానించారు. గురువారం రోజున ఉదయం ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో రిక్రియేషన్ క్లబ్ సెక్రటరీ కొట్టే సదానందం, గౌరవ సభ్యులు కోశాధికారి కేశెట్టి వేణు, కల్చరర్ సెక్రెటరీ ఎడ్ల మహేందర్ ఈసీ మెంబర్లు ఎల్లంకి మారుతి, బండ లింగారావు,కెమిస్ట్, డ్రగ్స్ పెద్దపల్లి జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ రాచకట్ల నరసింహ స్వామి లను ఘనంగా సన్మానించి సత్కరించారు రిక్రియేషన్ క్లబ్ లో జరిగే క్రీడా కార్యక్రమాలు రాష్ట్రవ్యాప్తంగా పేరొచ్చే దిశగా ముందుకెళ్లాలని కొనియాడారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి వాకర్స్ అధ్యక్షులు తిరుపతి గౌడ్, జక్కె శ్రీనివాస్, చంద్ర శ్రీనివాస్, తిరుమల్, విజయ్, అవునూరీ రవి, చంద్రమౌళి అంజయ్య సత్యనారాయణ బండి మల్లేష్ అతిక్, నార్ల రమేష్, కన్న శివ, మహేష్, ధర్మన్న, వీరన్న,కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలో పేదలకు మెరుగైన వైద్య సేవలు

◆ సేవలు అందించడంలో గణనీయమైన మార్పులు ◆ ప్రజలకు 24 గంటల అధునాతన వైద్య సేవలు, 50 పడకల నుండి 100 పడకలకు పెంపు ◆ ప్రభుత్వ ఆసుపత్రి ప్రసూతి ప్రక్రియ ఆడబిడ్డలకు పుట్టినిల్లుగా మారింది ◆ కలెక్టర్ సహకారంతో కార్పొరేట్ కు మించిన వైద్య సేవలు ◆ ఆసుపత్రి అభివృద్ధికి అందరూ సహకరించాలి ◆ స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు







**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రైవేటు కు దీటుగా పేదలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నారని, ఆసుపత్రి సేవలలో గణనీయమైన మార్పులు తీసుకువచ్చి 50 పడకలు ఉన్న ఆసుపత్రిని 100 పడకలుగా పెంచి 24 గంటలు ప్రజలకు అధునాతన వైద్య సేవలు అందిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు తెలిపారు. గురువారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన ఎమ్మెల్యే ఆసుపత్రిలో వైద్యశాఖ అధికారులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ముందుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో వాడే బెడ్ షీట్ ల వినియోగాన్ని ప్రారంభించారు.ఈ సందర్బంగా గౌరవ ఎమ్మెల్యే విజయ రమణ రావు మాట్లాడుతూ రాష్ట్రంలోనే తొలి సారి ప్రతి రోజు ఒక్కో రకం రంగులతో కొన్ని బెడ్ షీట్ లను వినియోగించడం పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఈ విధానం వల్ల ప్రతిరోజు శుభ్రమైన బెడ్ షీట్లను గుర్తించవచ్చున్నారు. జిల్లా కేంద్రంలో 100 పడకల ఆసుపత్రి నూతన భవన నిర్మాణం శరవేగంగా సాగుతోందని చెప్పారు. గత నెలలో పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి రాష్ట్రంలోనే సేవల విషయంలో మొదటి స్థానంలో ఉందని అన్నారు. సెప్టెంబర్ మాసంలో 250 మంది గర్భిణి స్త్రీలకు ప్రసూతి సేవలు అందించడం జరిగిందని అలాగే గతంలో కంటే ఆసుపత్రిలో 26,730 ఓ.పి సేవలు అందించారని, 123 మంది గర్భిణి స్త్రీలకు టిఫా అనే స్కానింగ్ ప్రభుత్వ ఆసుపత్రిలో చేశారని, గత మాసంలో 316 మందికి ఆరోగ్య శ్రీ సేవలు అందించి వారందరికి ప్రైవేటుకు ధీటుగా వైద్యసేవలు అందించామని అన్నారు. జిల్లా ఆసుపత్రిలో గ్రామీణ ప్రాంతాల ప్రజలు పెద్ద మొత్తంలో ప్రభుత్వ వైద్య సేవలు వినియోగించుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష గారి సహకారంతో ప్రైవేట్ ఆసుపత్రులకు ధీటుగా జిల్లా ఆసుపత్రి మరియు మాత శిశు ఆసుపత్రి, పెద్దపల్లిలో అందించే సేవలను ఉపయోగించుకోవడం ద్వారా పెద్దపల్లి ప్రాంతంలోని సాధారణ ప్రజలకు సమిష్టిగా నెలకు సుమారు ?7,04,10,000/- కోట్ల రూపాయలు ఆదా చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే గత సంవత్సరంతో పోలిస్తే డెలివరీ కేసులు గణనీయమైన పెరుగుదల ఉంది. ప్రైవేట్ ఆసుపత్రులకు దీటుగా పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో కంటికి సంబంధించిన వైద్య సేవలు చేయడం జరుగుతున్నదని, నవజాత శిశు కేంద్రం ద్వారా పుట్టిన పిల్లలకు మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతున్నదని తెలిపారు. భవిష్యత్తులో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు ప్రారంభిస్తామని, అలాగే 20 కోట్ల ఎక్విప్మెంట్ ఆర్డర్ పెడుతున్నామని, ఇందులో వెంటిలేటర్లు, ఎమ్మారై, సి టీ లాంటివి అందుబాటులో తెస్తామన్నారు. ఇంకా కొంత మంది రెగ్యులర్ డాక్టర్లను అందుబాటులోకి తెస్తామని, మోకాళ్ళ మార్పిడి సర్జరీ సదుపాయాలు ఏర్పాటు చేస్తామని అన్నారు.ఏ ఒక్క పేషెంట్ కూడా అసంతృప్తితో ఇంటికి పోకూడదని, ఎలాంటి సమస్య ఉన్న ఆసుపత్రి సూపరింటెండెంట్ అందుబాటులో ఉంటారని, వారికి తమ సమస్యలను చెప్పాలని సూచించారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో జవాబుదారీ తనంతో మేము మా సిబ్బంది పని చేస్తున్నామని ఇందుకు ఉదాహరణగా ఇప్పటికే పక్క జిల్లా ప్రజలు పెద్దపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని అన్నారు. అనంతరం కొత్తగా నిర్మితం అవుతున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణ పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య శాఖ అధికారులు,డాక్టర్స్, మార్కెట్ చైర్మన్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

◆ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ◆ మెగా పశు వైద్య శిబిరం ప్రారంభించిన పెద్దపల్లి ఎమ్మెల్యే





**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** పాడి రైతులు, పశువుల కాపర్లు పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.గురువారం పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామ మండల పశు సంక్షేమ విశేషాల గురించి అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు ప్రభుత్వం తరపున పశు సంక్షేమం, పాడి రైతులకు అమలు చేస్తున్న కృత్రిమ గర్భధారణ సేవలు, గొర్రెల కాపరులకు అందుతున్న టీకాలు, నట్టల నివారణ చర్యల గురించి వివరించారు. మెగా క్యాంప్ నందు పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయడం, చూడి పరీక్షలు గర్భాశయ సమస్యలు, వాటి నివారణ, పశువుల ఆరోగ్య సమస్యలు, నివారణ, నట్టల నివారణ చేపట్టడం జరుగుతుందని అవసరమైన పశువుల కాపరులు, పాడి రైతులు వినియోగించు కోవాలని ఎమ్మెల్యే తెలిపారు. గురువారం నిట్టూరు గ్రామంలో 29 దూడలకు నట్టల మందు, 38 పాడి పశువులకు చూడి పరీక్షలు గర్భాశయ సమస్యలు, అన్ని పశువులకు గాలి కుంటు టీకాలు వేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్, అసిస్టెంట్ సంచాలకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వేణుగోపాల రావు, తెలంగాణ పశువు గణన అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సత్య ప్రసాద్ రెడ్డి, వెటర్నరీ సర్జన్ లు డాక్టర్ అఖిల్ రాజు ,డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ సురేష్ ,డాక్టర్ రవి, వెటర్నరీ అసిస్టెంట్లు, పెద్దపల్లి మండల గోపాల మిత్రులు చంద్రయ్య, శ్రీనివాస్ రవీందర్, మనోహర్, లక్ష్మణ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి

**- తెలంగాణ బీసీ జేఏసీ నేతల పిలుపు**



**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** బీసీ రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన తాత్కాలిక ఉత్తర్వులను నిరసిస్తూ ఈనెల 18న తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బంద్?ను విజయవంతం చేయాలని తెలంగాణ బీసీజేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. గురువారం ప్రెస్ క్లబులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జాతీయ బీసీ విద్యార్థిసంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి పల్లె హరికృష్ణయాదవ్, జాతీయ బిసివిద్యార్థి సంఘం జిల్లాఅధ్యక్షులు మల్యాల సంజీవ్ గౌడ్ మాట్లాడుతూ, ఆర్టీసీ యాజమాన్యం బస్సులు నడపవద్దని, విద్యాసంస్థలు మూసివేయాలని, వ్యాపార సముదాయాలు స్వచ్చందంగా బంద్ పాటించాలని కోరారు. బహుజనుల ఆగ్రహ సెగ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలిసేలా చారిత్రక ఘట్టంలో ప్రతీ బిసి పాలుపంచుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని రాజకీయ పార్టీలు బందులో పాల్గొనేలా ఒప్పిస్తామన్నారు. బిసి రిజర్వేషన్లకు మద్దతు ఇవ్వని పార్టీలకు బీసీల ఓట్లు అడిగే హక్కు లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీనాయకులు రాజం మహంత కృష్ణయాదవ్, అలువాల రాజేందర్, సన్నిహిత్ యాదవ్, రాకేష్ తదితర్లు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన ప్రణవ్..



**వీణవంక అక్టోబర్ 16 (ది క్రైమ్ న్యూస్):** వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి-సృజన దంపతుల కుమార్తె అద్వీత నిర్వాన నూతన పుష్ప వస్త్రాలంకరణ కార్యక్రమానికి హాజరై చిన్నారిని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట రూరల్ సీఐ లక్ష్మీనారాయణ, ఇల్లందకుంట ఎస్ఐ క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలలో ప్రతిభను చాటిన ట్రినిటీ విద్యార్థులు




**పెద్దపల్లి ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** సబ్ -జూనియర్స్ సాఫ్ట్ బేస్ బాల్ క్రీడలో ట్రినిటీ ఉన్నత పాఠశాలకు చెందిన జి. రుక్షిత్, అజ్జన్న , కే వర్షిత్ 10 తరగతి విద్యార్థులు, రాజేశ్వరి 9 తరగతి స్టాఫ్ బేస్బాల్ క్రీడలో ప్రతిభ సాధించారు.ఈ నెల 18,19వ తేదీలలో కోరుట్ల లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పెద్దపల్లి జిల్లా తరుపున పాల్గొంటారని ఈ సందర్భంగా తెలిపారు. అత్యుత్తమ ప్రతిభ చాటిన విద్యార్థులను ట్రినిటి విద్యాసంస్థల వ్యవస్థాపకులు దాసరి మనోహర్ రెడ్డి , పాఠశాల కరస్పాండెంట్ దాసరి ప్రశాంత్ రెడ్డి , పెద్దపెల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ మమత రెడ్డి, పి ఈ టీ రాటే రాకేష్, షఫీ,కిషోర్ సింగ్ లు, సంతోషాన్ని వ్యక్తం చేస్తూ అభినందించారు.

# కూచిపూడి పోటీలలో లిటిల్ ఫ్లవర్ విద్యార్థిని ప్రతిభ



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** జాతీయస్థాయి కూచిపూడి పోటీలలో లిటిల్ ఫ్లవర్ పాఠశాలలో 7వ తరగతి చదువుతున్న బానోత్ నివేదిత ప్రథమ స్థానం సాధించిందని పాఠశాల కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి అన్నారు. గురువారం పాఠశాలలో ప్రిన్సిపల్ నాగేశ్వరరావుతో కలిసి విద్యార్థినికి శాలువులతో సత్కరించి అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాన్సన్ పబ్లికేషన్ ఆధ్వర్యంలో ఈనెల 12న రవీంద్ర భారతిలో నిర్వహించిన పోటీలలో తమ పాఠశాల విద్యార్థిని నివేదిత బహుమతి సాధించిందన్నారు. ఈ బహుమతిని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు చేతుల మీదుగా అందుకోవడం ఆనందంగా ఉందన్నారు.నివేదితను ప్రోత్సహించి జాతీయ,రాష్ట్ర స్థాయిలో జరిగే పోటీలకు పంపిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# సేవా కార్యక్రమాలు చేయడం అభినందనీయం

◆ పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ప్రత్యేక శిబిరంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేసిన సేవలు అభినందనీయమని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. తొర్రూరు మున్సిపాలిటీ పరిధిలోని దుబ్బ తండాలో మహబూబాబాద్ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ మునుకుంట్ల యాదలక్ష్మీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 6వ రోజు ప్రత్యేక శిబిరాన్ని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ జిల్లా కన్వీనర్ మర్సకట్ల అనిల్ కుమార్ తో కలిసి ఆమె మాట్లాడుతూ దుబ్బ తండాలో ఏడు రోజుల ప్రత్యేక శిబిరంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు చేపట్టిన సేవా కార్యక్రమాలు అభినందనీయమని, విద్యార్థి దశ నుంచే సేవా దృక్పథాన్ని కలిగి ఉండడం వల్ల నిస్వార్థ సేవకులుగా మారతారని అన్నారు. అవసరంలో ఉన్నవారికి సేవ చేయడంలో ఉన్న తృప్తి మరే రంగంలో దొరకదని, సమాజం మనకేమిచ్చిందని కాకుండా సమాజానికి మనం ఎంత సేవ చేసాం అనేది గొప్ప విషయమని అన్నారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సేవారంగంలో రాణించాలని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులు నాయకత్వ లక్షణాలను పెంపొందించుకొని, సమగ్ర మూర్తిమత్వ వికాసం చెందుతారని తెలిపారు. అనంతరం వాలంటీర్ల చేత సామాజిక రుగ్మతులపై నాటికలు, పాటలు, నృత్యాల ద్వారా ప్రజలలో అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఝాన్సీ, త్రిష, నవ్య, సాగరిక, స్రవంతి, స్పందన, దివ్య, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

# ఆరు గ్యారంటీల తరహాలోనే 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు

◆ 18వ తేది బీసీ సంఘాల రాష్ట్ర బంద్ కు బి.ఆర్.ఎస్ పార్టీ పూర్తి మద్దతూ ◆ రామగుండం మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్



**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఆరు గ్యారంటీల తరహాలోనే 42 శాతం రిజర్వేషన్లపై కాంగ్రెస్ డ్రామాలు ఆడుతూ తెలంగాణ బీసి బిడ్డలను కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందని రామగుండం మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. గురువారం హైదరాబాదు తెలంగాణ భవన్ లో ఆయన మాట్లాడుతూ నాడు అధికారం కోసం బీసీ వాదాన్ని ఎత్తుకున్న కాంగ్రెస్, నేడు నమ్మించి మోసం చేసిందని అన్నారు. బీసీ రిజర్వేషన్లపై 22 నెలలుగా మసిబూసిమారేడు కాయ చేసి నిండా ముంచిందన్నారు. మాయ మాటలు చెప్పి గత ఎన్నికల్లో బీసీలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ లబ్ది పొందాలని చేసిన కుట్రలు పటాపంచలయ్యాయన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం, 42శాతం రిజర్వేషన్ కల్పించేందుకు చట్ట బద్దత కోసం కేంద్రాన్ని పట్టుబట్టాల్సిన రేవంత్‌రెడ్డి తెలివిగా దాన్ని పక్క దోవ పట్టించారని బీసీల పట్ల తమకు నిజంగానే ప్రేమ ఉన్నట్లు చాటుకునేందుకు తూతూ మంత్రంగా జీవో ఇచ్చి కొత్త నాటకానికి తెరతీశారని స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకుండా కాలయాపన చేశారన్నారు. రిజర్వేషన్లు 50 శాతం దాటకుండా సుప్రీంకోర్టు పరిమితి ఉందని, కేంద్రం వద్ద బిల్లు క్లియర్ కాదని తెలసి 42 శాతం బీసీ బిల్లు పేరుతో రెవంత్ ప్రభుత్వం డ్రామాలాడిందని, రాజ్యాంగ సవరణ లేకుండా అసెంబ్లీ తీర్మానబంతో కోటారాదని విపక్షాలు విద్యావంతులు చేప్పిమ వినకుండా ఎన్నికల నోటిఫికేషన్ దాకా తెచ్చి చివరకు కోర్టు ముందు చేతులెత్తేసిందన్నారు. బీసీ సంఘాలు 18 వ తేదిన తలపేట్టినా తెలంగాణ రాష్ట్ర బంద్ కు బీ.ఆర్.ఎస్ పార్టీ మద్దతు ప్రకటించినట్లు ఆయన తెలిపారు. పెద్దపల్లి జిల్లా పార్టీ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బంద్ పాల్గోనాలని కోరారు. ఈ కార్యక్రమం లో బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు బోడ్డు రవీందర్ బోడ్డుపల్లి శ్రీనివాస్ మేతుకు దేవరాజ్ మేడి సదానందం తదితరులు పాల్గొన్నారు.

# సాన భీమవ్వ జ్ఞాపకార్థం విద్యార్థులకు యూనిఫామ్‌ల అందజేత





**ఎండపల్లి, అక్టోబర్ 16(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం గుల్లకోట గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో గురువారం రోజున పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు కీర్తిశేషులు సాన భీమవ్వ జ్ఞాపకార్థ తల్లి పేరుమీద కుమారులు సానజయాకర్, అంజయ్య, మారుతి ఆధ్వర్యంలో రూ.50వేల రూపాయల విలువ చేసే రంగురంగుల టీ షర్ట్ యూనిఫామ్ లను విద్యార్థులకు అందజేశారు. ముఖ్య అతిథిగా జగిత్యాల జిల్లా విద్యాధికారి ఖిలావత్ రాము, మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ పాల్గొన్నారు. అనంతరం దాత సాన జయాకర్ మాట్లాడుతూ... పుట్టిన గ్రామంలో ఇదే పాఠశాలలో మేము చదువుకొని ప్రయోజకులమై ఉన్నత స్థానంలో ఉన్న మేము మా వంతుగా పాఠశాల విద్యార్థులకు తోచిన సహాయం చేశామని తెలిపారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా విద్యాధికారి కిలావత్ రాము మాట్లాడుతూ... సమిష్టి కృషి ద్వారానే పాఠశాలను ఆదర్శ వంతంగా తీర్చిదిద్దవచ్చని ప్రభుత్వ విద్య లక్ష్యా సాధనకు కల్పించిన సౌకర్యాలను ఉపయోగించుకుంటే ఇంకా సమస్యలు ఉంటే దాతల ద్వారా కూడా మరిన్ని సౌకర్యాలు సమస్యలను పరిష్కరించుకోవచ్చని తెలిపారు. ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందూరి రాజిరెడ్డి ఉపాధ్యాయుల అందరినీ జట్టుగా మలుచుకొని కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా అభివృద్ధి చేయడం మూడు రకాల రంగురంగుల యూనిఫామ్ దాతల సహకారంతో లక్షల విరాళాలు పాఠశాలకు తీసుకువచ్చి అభివృద్ధి చేయడం అభినందనీయమని జిల్లా విద్యాధికారి కిలావత్ రాము ప్రధానోపాధ్యాయులను అభినందించారు. 2,3 వ తరగతి విద్యార్థులు కూడా బట్టీ పట్టకుండా పేపర్ తో రాసుకొని రాకుండా చక్కగా సభలో ఉపన్యాసిస్తుంటే ఎంతో గొప్పగా ఉందని విద్యార్థుల ఆత్మవిశ్వాసం వారిని ఈ విధంగా తీర్చిదిద్దుతున్న ఈ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల కృషి ప్రశంసనీయమని కే రాము అన్నారు. జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకే కృష్ణారెడ్డిని శాలువాతో సన్మానించారు. విద్యార్థులకు యూనిఫామ్ లను అందజేసిన దాతలు సానజయాకర్, అంజయ్య, మారుతిలను సన్మానించారు. ఎండపల్లి మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ మాట్లాడుతూ పాఠశాలలో విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నారంటే అది ప్రధాన ఉపాధ్యాయుల గొప్పతనం అని సముద్రాల హరికృష్ణ వివరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా విద్యాధికారి ఖిలావత్ రాము, ఎండపల్లి మండల విద్యాధికారి సముద్రాల హరికృష్ణ, శ్రీనివాస్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఇనుహూర్తి మునీందర్, దాతలు సానజయాకర్, అంజయ్య, మారుతి, మాజీ గౌడ సంఘం అధ్యక్షులు భూసారపు రమేష్, పొన్నం తిరుపతి, పాఠశాల ఉపాధ్యాయులు రమాదేవి, మాలతి, ప్రశాంత్, నరేష్ కుమార్, కృష్ణారెడ్డి, శ్రీలత, శిరీష, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు తెలిపారు.

# విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

- జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.





**ముత్తారం.అక్టోబర్.16.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని దర్యాప్తు ఆదర్శ పాఠశాల,జూనియర్ కళాశాలను గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో చదివే విద్యార్థులకు ప్రభుత్వ నిబంధనల ప్రకారం అన్ని సౌకర్యాలు కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. డైనింగ్ హాల్ పెయింటింగ్ పనులు త్వరగా పూర్తిచేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకొని రావాలని కలెక్టర్ ఆదేశించారు. అనంతరం ముత్తారం మండలంలో ఆరోగ్య మహిళా వికాస్ కింద ఏర్పాటు చేసిన ఉచిత ఆరోగ్య మహిళ వైద్య శిబిరాన్ని కలెక్టర్ పరిశీలించారు. వైద్య శిబిరంలో మహిళలకు క్యాన్సర్ లక్షణాలు ఉన్నాయో పరిశీలించి అవసరమైన నిర్ధారణ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట ఎంపిడిఓ సురేష్,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

# పంటలను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారిని అనూష



**ముత్తారం.అక్టోబర్.16.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండలంలోని ఖమ్మంపల్లి, సీతంపల్లి గ్రామాలలోని పంట పొలాలను మండల వ్యవసాయాధికారి అనూష గురువారం పరిశీలించారు. వరిలో బ్యాక్టీరియా, ఆకు ఎండు తెగులును పరిశీలించి ప్లాంటమైసిన్ లేదా స్ట్రెప్టోమిసిన్ ను పిచికారి చేయాలని, పంట తెగులు ఆశించిన పొలంలో నీటిని తాత్కాలికంగా నిలిపివేయాలని రైతులకు సూచించారు. ఈ పరిశీలనలో వారి వెంట ఏఈఓలు, రైట్కతులు పాల్గొన్నారు.

# ధాన్యం రైతులను ఇబ్బంది పెట్టవద్దు

## ఐకెపి కేంద్ర సిబ్బందికి కడియం హెచ్చరిక

**జనగామ, అక్టోబర్16:** రైతులు కష్టపడి పండించిన ధాన్యాన్ని అమ్ముకోవడానికి కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చే రైతులను.. కేంద్ర నిర్వాహకులు ఇబ్బంది పెడితే సహించేది లేదని ఎమ్మెల్యే కడియం శ్రీహరి హెచ్చరించారు. ధాన్యం కొనుగోలులో వారికి సహాయంగా ఉండి తగిన విధంగా చేయూత ఇవ్వాలన్నారు. నమిలిగొండలో గురువారం ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కడియం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్య ఉన్నా రైతులు తన దృష్టికి తీసుకురావాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం- రైతు ప్రభుత్వమని దేశంలో ఎక్కడా లేనివిధంగా రైతుల కోసం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుందన్నారు. ఈ ఏడాది నుంచి ధాన్యం డబ్బులతో పాటు బోనస్ కూడా అందించడానికి ప్రభుత్వం అద్భుతమైన నిర్ణయం తీసుకుందని కొనియాడారు. ధాన్యం కొనుగోలు ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. రైతులకు మద్దతు ధరలు ఇవ్వడం, పూర్తిధాన్యంకొనడంప్రభుత్వ బాధ్యతని అన్నారు.

# విద్యార్థుల సక్సెస్‌కు కేరాఫ్ నారాయణ విద్యాసంస్థలు

- ముఖ్య అతిథులుగా ఏజీఎం చైతన్య రావు, చామ్స్ ఆర్ అండ్ డి హెడ్ స్వాతి లక్ష్మి, సాఫ్ట్ స్కిల్స్ లీడ్ గీత కుమారి





**గోదావరిఖని ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** గోదావరిఖని మార్కండేయ కాలనీలోని నారాయణ పాఠశాలలో నారాయణ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ మాస్టర్ ఓరెంటర్ కాంటెస్ట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కరీంనగర్ జోనల్లో ఉన్న గోదావరిఖని, మంచిర్యాల, కరీంనగర్, సిద్దిపేట, సిరిసిల్ల, జగిత్యాల నారాయణ పాఠశాలల నుండి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా నారాయణ పాఠశాలల ఏజీఎం చైతన్య రావు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కిడ్స్, చామ్స్ పిల్లలు పాల్గొని వారి యొక్క ప్రతిభను కనబరిచారు. కమ్యూనికేషన్ నైపుణ్యం పై విద్యార్థులు పోటాపోటీగా ఆటపాటలతో, నృత్యాలతో, ఆనందోత్సవాల మధ్య కార్యక్రమం కొనసాగిందని అన్నారు. గెలుపొందిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జోన్ ఏజీఎం చైతన్య రావుతో పాటుగా ఆర్ ఐ సత్యం రావు, ఆరు బ్రాంచీల ప్రిన్సిపాల్ లు రజని, భాస్కర్ రెడ్డి, స్రవంతి, రమ్య, క్రాంతి పాల్, శాంతి కిరణ్, వైస్ ప్రిన్సిపాల్ లు, సాఫ్ట్ స్కిల్స్ ట్రైనర్ లు, విద్యార్థులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గ్రామాలల్లో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు తప్పనిసరి

- మండల పశువైద్యాధికారి డా.మనోజ్ కుమార్..



**ఎండపల్లి, అక్టోబర్16(ది క్రైమ్ న్యూస్):** జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలం కొత్తపేట గ్రామంలో మండల పశువైద్యాధికారి డా.మనోజ్ కుమార్ ఆధ్వర్యంలో ఉచిత గాలికుంటు నివారణ టీకాలు గురువారం వేశారు. గ్రామంలోని సుమారు 510పశువులకు (బర్రెలు, గేదలు - 381 ఎడ్లు, ఆవులు - 129 )గాను గాలికుంటు టీకాలు వేసినట్లు తెలిపారు. అనంతరం డా. మనోజ్ మాట్లాడుతూ...గ్రామాలలో తప్పనిసరిగా ఉచిత గాలికుంటు నివారణ టీకాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పశువులకు రానున్న సీజనల్ వ్యాధుల పట్ల ఈ నివారణ టీకాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. లంపి స్కిన్ డిసిస్ వంటి సమస్యలు రాకుండ ఉండటానికి ముందస్తుగా టీకాలు వెయ్యడం వల్ల పశువులు వ్యాధి బారిన పడకుండ అధిలోనే అంతం చేయవచ్చునని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కొమ్ము రాంబాబు, నాయకులు జి రెడ్డి మహేందర్ రెడ్డి, పశు వైద్య సిబ్బంది ఎల్ ఎస్ ఏ రాజేందర్, నవీన్, లక్ష్మి, కుమార్, తిరుపతి, రమణ, జిలాని తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన జిల్లా వైద్యాధికారి వాణిశ్రీ



**ముత్తారం.అక్టోబర్.16.(ది క్రైమ్ న్యూస్):** ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి వాణిశ్రీ గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికి హెపటైటిస్ బి వ్యాక్సిన్ ను ఇచ్చారు. హైపటైటిన్ వైరస్ నుండి ఇబ్బంది కలగకుండా ఉండడానికి మరియు హాస్పిటల్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం రికార్డులను పరిశీలించారు. ఈ సందర్శనలో జిల్లా ప్రోగ్రామింగ్ ఆఫీసర్ సుధాకర్,జిల్లా ఇమినేషన్ ఆఫీసర్ కిరణ్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రస్మా మండల నూతన కమిటీ ఎన్నిక



**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** ట్రస్మ తొర్రూరు మండల నూతన కమిటీని గురువారం జిల్లా ట్రస్మ అధ్యక్షులు జయప్రకాష్ అధ్యక్షతన రాష్ట్ర ఉపాధ్యక్షులు లిటిల్ ఫ్లవర్ స్కూల్ కరస్పాండెంట్ అనుమాండ్ల దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని స్థానిక వికాస్ పాఠశాలలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తొర్రూరు మండల నూతన అధ్యక్షులుగా రత్న స్కూల్ వేముల రమేష్,కార్యదర్శిగా పారమౌంటు స్కూల్ కరస్పాండెంట్ రుద్రోజు రవిశంకర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో వికాస్ హై స్కూల్ కరస్పాండెంట్ తాళ్లపల్లి రమేష్, అభ్యాస్ హైస్కూల్ కరస్పాండెంట్ కె. నరేష్ రెడ్డి, నలంద స్కూల్ ప్రిన్సిపాల్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీల బందుకు పూర్తి మద్దతు ప్రకటిస్తున్నాం

**బహుజనసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరంశంకర్ లాల్**



రామగిరి, అక్టోబర్ 16(ది క్రైమ్ న్యూస్):- బీసీ సామాజిక వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈనెల 18వ తేదీన బీసీ సంఘాలు సంయుక్తంగా తలపెట్టిన తెలంగాణ రాష్ట్ర బందు పిలుపుకు బహుజనసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరంశంకర్ లాల్ పూర్తి మద్దతును తెలియజేస్తున్నామని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు వాస్తవానికి కూడా తక్కువే, ఎవరైతే ఎంత శాతం ఉంటారో అంత శాతం అన్ని రంగాలలో సమానమైన వాటా శాతాన్ని ఇవ్వడం న్యాయపరమైన విషయం దేశంలో రాష్ట్రంలో బీసీ సామాజిక వర్గాలు సగానికంటే ఎక్కువగా ఉన్న మాట సత్యం మరి సగానికంటే ఎక్కువగా ఉన్నటువంటి వాళ్లకు అన్ని రంగాలలో సగం వాటాను కల్పించడం న్యాయమైనది.ధర్మమైన విషయం. బీసీ వర్గాలు కోరుకుంటున్నటువంటి 42 శాతం రిజర్వేషన్లు కల్పించడం న్యాయపరమైనదే బీసీలకు రిజర్వేషన్లు ఇవ్వడము అంటే సామాజిక న్యాయం చేయడము అని అర్థం. మహాత్మా జ్యోతిరావు ఫూలే అణగారిన వర్గాల కోసం త్యాగం చేయడం జరిగింది. ఫూలే ని గురువుగా స్వీకరించినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఈ దేశంలో అన్ని రంగాలలో వెనక్కి నెట్టివేయబడ్డ వారందరికీ రిజర్వేషన్లు అవసరమని సూచించడం జరిగింది. కాబట్టి అందరూ బతకాలి అందులో మనం ఉండాలి ఇది సామాజిక న్యాయం. కాబట్టి సామాజిక న్యాయం జరగాలంటే బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు దక్కాల్సిందే అందుకని ఈనెల 18 వ తారీఖున తలపెట్టినటువంటి తెలంగాణ రాష్ట్ర బంద్‌కు మా పూర్తి మద్దతును తెలియపరుస్తున్నామని 18 వ తారీఖు నాడు జరిగే బందులో ప్రత్యక్షంగా పాల్గొంటామని బహుజనసేన రాష్ట్ర ఉపాధ్యక్షులు తగరం శంకర్ లాల్ అన్నారు.

## బాదిత కుటుంబాలను పరామర్శించిన హ్యూమన్ రైట్స్ సభ్యులు





**తొర్రూరు, (ది క్రైమ్ న్యూస్):** తొర్రూరు డివిజన్ అక్టోబర్ 16 గురువారం పరిధిలోని స్థానిక మున్సిపల్ కేంద్రం మహబూబాబాద్ జిల్లా అంబేద్కర్ నగర్ ఆరో వార్డు కు చెందిన మాజీ మున్సిపల్ కార్మికుడు మంగళపల్లి వీరయ్య 09 తారీకు మరణించాడు. సీనియర్ నాయకులు చెప్పులు కుట్టే కిష్టయ్య ఇద్దరు అనారోగ్యంతో మరణించడం జరిగింది. బాధిత కుటుంబాలను పరామర్శించి వారికి దశదినకర్మకు 50 కేజీల బియ్యం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యులు గంధం లాలయ్య. జిల్లా కమిటీ సభ్యులు గాదె కృష్ణ. వీరస్వామి. యాకయ్య. యాకెందరు. రాజశేఖర్. రాజు. కృష్ణ .రవి. యాకయ్య .బాలాజీ. ప్రవీణు. నరేష్. యాదగిరి. కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ సురేష్,..


**పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డా స్రవంతి..**



**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా లోనిరాయికల్ చెందిన బైరి లక్ష్మణ్ అనే వ్యక్తి ఆగస్టు 23వ తేదీన సిగ్మా హాస్పిటల్ లో హృదయ సంబంధ వ్యాధితో చికిత్స తీసుకుంటూ మృతి చెందాడు. దీనికి సంబంధించి జిల్లా ఉప వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ ను ఎంక్వైరీ ఆఫీసర్ గా నియమించగా ,గురువారం స్థానిక మోతే వాడ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విచారణ చేపట్టారు. ఈ విచారణ సందర్భంగా ఆరోగ్య శ్రీ తరపున డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్, సిగ్మా హాస్పిటల్ యాజమాన్యం, సిబ్బంది హాజరయ్యారు.కార్డియాలజీ నిపుణులు అనివార్య కారణాలవల్ల విచారణకు హాజరు కాలేదని తెలిపారు. వారిని విచారించి నివేదికను జిల్లా వైద్యాధికారికి సమర్పిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య శ్రీ కో ఆర్డినేటర్ సురేష్, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ స్రవంతి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర వ్యాప్త బీసీ బంద్‌ను విజయవంతం చేయాలి..

**బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి మసిపట్ల లక్ష్మీ నారాయణ..**



**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** ఈ నేల 18న జరగబోయే బి.సి బంద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ పత్రిక ప్రకటనలో తెలిపారు బిసి కుల సంఘాలను ఉద్దేశించి తెలుపుతూ బీ.సీ కులాల విద్యావంతులు ప్రతి మండల కేంద్రంలో బంద్ జరిగే విధంగాచూడాలని కోరారు మన,బీసీల, హక్కులు, సాధించు కోవడానికి ముందుకు రండి అంటూ బిసి బందుకు ప్రజలందరూ సహకరించాలని అన్ని బీసీకుల సంఘాల జనం కదలిరండి అన నినాదంతో, బీ.సి,కులాల విద్యావంతులారా కలిసి పోరాడుదాం అంటూ విద్యా, ఉద్యోగాల్లో, ప్రమోషన్లలో, స్థానికసంస్థల్లో, చట్టసభల్లో రిజర్వేషన్లు సాధించు కుందామని, మనం చేపట్ట పోయే బంద్ ప్రభుత్వం దిగివచ్చి మనకు న్యాయం జరిగేంతవరకు పోరాటం ఆగేది లేదని తెలిపారు..

# బిఅరెస్ పదేళ్లలో పాలనలో చేసిన బాకీలకు ప్రజలే సరైన గుణపాఠం చెప్పారు

**◆ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్**



**ధర్మపురి, అక్టోబర్ 16, (ది క్రైమ్ న్యూస్):** మీ పదేళ్లలో చేసిన బాకీలకు ప్రజలు సరైన గుణపాఠం చెప్పారని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ధర్మపురి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి అడ్లూరి మాట్లాడుతూ పదేళ్లపాటు పాలించిన బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన ఒక్క హామీని సైతం పూర్తిగా అమలు చేయలేక పోయిందని ఇప్పుడు బాకీ కార్డు పేరుతో ప్రజల మధ్యకు రావడం సిగ్గుచేటని మంత్రి విమర్శించారు. ఇప్పటికైనా బిఅరెస్ ప్రభుత్వం బహిరంగ చర్చకు రావాలని చర్చకు మేము సిద్ధమే అని పేర్కొన్నారు. పదేళ్ల పాలనలో మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలలో ఎన్ని నెరవేర్చారో మాజీ సీఎం కేసీఆర్, మాజీ మంత్రులు బహిరంగ చర్చకు రావాలని తేదీ, సమయం వారే చెప్పండని మేము సిద్ధమే అని అడ్లూరి బిఅరెస్ పార్టీ కి సవాల్ విసిరారు. ప్రజల బాకీలు తీర్చకుండా బాకీ కార్డు ప్రజల కష్టంతో నిండిన రాష్ట్రాన్ని అప్పుల బాట పట్టించి ఇప్పుడు ప్రజలే మోసపోయినట్లు నటించడం హాస్యాస్పదం అని మంత్రి అడ్లూరి పేర్కొన్నారు. ఈసారి ప్రజలే తీర్పు చెప్పి నిజమైన బాకీ తీర్చేస్తారు అని మంత్రి అన్నారు. బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధికి కాదని ప్రచారానికి ప్రభుత్వ ఖజాన నుండి కోట్ల రూపాయలు ఖర్చు చేశారని అడ్లూరి వివరించారు. ప్రజల పన్నులతో కేటీఆర్ టిఆర్ఎస్ పార్టీని నడిపారని ఇప్పుడు రుణాల మడుగులోకి నెట్టిన రాష్ట్రాన్ని తిరిగి గాడిలో పెట్టే బాధ్యత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకుందని మంత్రి అడ్లూరి అన్నారు. కాంగ్రెస్ మాట ఇస్తే తప్పక నెరవేర్చుతుందని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇరవై నెలల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తోందని ప్రజల విశ్వాసమే మా బలం అని పేర్కొన్నారు. ప్రజల మద్దతుతో రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తున్నాం అని మంత్రి తెలిపారు. ధర్మపురి అభివృద్ధికి కొత్త ఊపు ధర్మపురి అభివృద్ధి పనులకు వేగం వచ్చిందని డిగ్రీ కళాశాల జీఓ త్వరలో వస్తుందని గోదావరిలో మురుగునీరు కలవకుండా రూ.17 కోట్లతో సీవరేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ ఏర్పాటు జరుగుతోందని మంత్రి అడ్లూరి ఈ సందర్భంగా వివరించారు. రోళ్లవాగు ప్రాజెక్టు పనులు ఇరిగేషన్, ఫారెస్ట్ శాఖల మధ్య సమన్వయ లోపంతో నిలిచిపోయాయని త్వరలో ఇరిగేషన్ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి నేతృత్వంలో సమీక్ష నిర్వహించనున్నాం అని పేర్కొన్నారు. ధర్మపురికి బస్‌డిపో, పాలిటెక్నిక్ కళాశాలలు త్వరలో ఏర్పాటు కానున్నాయని నేరెళ్ల వద్ద రూ.200 కోట్ల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ కళాశాల నిర్మాణానికి డిప్యూటీ సీఎం చేతులమీదుగా భూమిపూజ జరగనుందని ఆయన తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ బిల్లులకు జీవం పోశాం అని గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో పెండింగ్‌లో ఉన్న బెస్ట్ అవైలబుల్ స్కూల్ స్కీమ్ బిల్లులను పరిష్కరించేందుకుఎస్సీ, ఎస్టీ శాఖలకు అత్యవసర నిధుల కింద రూ.60 కోట్లు కేటాయించిన సీఎం రేవంత్ రెడ్డి కి మంత్రి అడ్లూరి కృతజ్ఞతలు తెలిపారు. గత ప్రభుత్వంలో లిఫ్టులకు నిధులు ఇవ్వక కాంట్రాక్టర్లకు ఇబ్బందులు కలిగించారని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.82 లక్షల బిల్లులు మంజూరు చేసింద అని పేర్కొన్నారు. నియోజకవర్గంలో సాగునీటి కోసం ఆక్సాయి పల్లె రిజర్వాయర్ మరియు స్తంభంపల్లి చెరువు పనులు పూర్తి చేస్తామన్నరు. 2027 గోదావరి పుష్కరాలు తెలంగాణ చరిత్రలో విశిష్టంగా నిలవనున్నాయని ఇప్పటికే సీఎం రేవంత్ రెడ్డి అధికారులతో సమీక్ష నిర్వహించారని పుష్కరాల అభివృద్ధి పనులపై అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా ప్రతినిధుల సూచనలు స్వాగతిస్తామని మంత్రి తెలిపారు. 2028 ఎన్నికల్లో ప్రతి ఓటు తీర్పుగా మారుతుందని కేసీఆర్ పాలనలో వాగ్దానాలు ఆవిరైపోయాయని పేర్కొన్నారు. పది ఏళ్ల మోసానికి సమాధానం రాబోయే ఎన్నికల్లో ఓట్లతోనే ప్రజలు సమాధానం ఇస్తారని మంత్రి అడ్లూరి వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు కార్పొరేట్ వైద్యం అందించాలి

**◆ టీయూడబ్ల్యూజే(ఐజేయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్ ....**



**కుత్బుల్లాపూర్ :( ది క్రైమ్ న్యూస్) అక్టోబర్ 16:** వర్కింగ్ జర్నలిస్టు లకు ఆరోగ్య భద్రత కోసం కార్పొరేట్ వైద్యం అందించేలా ప్రభుత్వం తక్షణమే చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయు) మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు గౌడ్ డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం యూనియన్ సర్వ సభ్య సమావేశం, నూతన కమిటీ ఎన్నికలు గురువారం సూరారం లోని వీఐపీ ఫంక్షన్ హాల్లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బాలరాజు మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించని పక్షంలో ఆందోళన చేస్తామని హెచ్చరించారు. జర్నలిస్టులు ఐక్య మత్యంతో ఉండి సమస్యలను పరిష్కరించు కుందామన్నారు. జర్నలిస్టుల పక్షపతిగా పని చేస్తున్న సంఘం మనదేనాని తెలిపారు. ఈ సంఘం సభ్యులు గా ఉనందుకు గర్వపడాలని తెలిపారు. జర్నలిస్టుల కు తను ఎప్పుడు అండగా ఉంటా అన్నారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి సాయిబాబా, కోశాధికారి శేషారెడ్డి, కుత్బుల్లాపూర్ ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు శేఖర్, వెంకట్, సిరిగిరి శ్రీనివాస్, నాగేంద్ర చారి, సీనియర్ జర్నలిస్టులు రామారావు, అనిల్, గౌస్, లాలయ్య, నరేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు. **నూతన కమిటీ ఎన్నిక:** అధ్యక్షులుగా గోలిపల్లి దయాకర్ రెడ్డి, కార్య నిర్వాహక అధ్యక్షులు సాయిబాబా, ఉపాధ్యక్షులు సీతారామ రావు, కలికి మూర్తి, శ్రీధర్, సురేష్, ప్రధాన కార్యదర్శిగా రెడ్డె బోయిన మల్లేష్ యాదవ్, కార్య నిర్వాహక కార్యదర్శులుగా బేరోజు రణ దేవ్, శేషారెడ్డి, సంయుక్త కార్యదర్శులుగా శ్రీనివాస్, ప్రవీణ్, ఎల్లం పల్లి నర్సింహులు, అన్వర్, కోశాధికారిగా శివ శర్మ, సలహాదారులు గా శేఖర్ గుంటూరు, గౌస్ మొయినుద్దీన్, నాగేంద్ర చారీ., కె. వెంకట్, లాలయ్య, సిరిగిరి శ్రీనివాస్, కుంట అనిల్, కార్యవర్గ సభ్యులుగా లక్ష్మణ్, సంతోష్,. ఎండి లియాకత్ అలీ, గ్రంధాలు, నవీన్ రాజు, సంతోష్, లని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు....

# 18న తెలంగాణ రాష్ట్ర బంద్ విజయవంతం చేయండి..!

**◆ పెద్దపల్లి జిల్లా జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు నల్లవెల్లి శంకర్**



**రామగిరి, అక్టోబర్ 16(ది క్రైమ్ న్యూస్):-** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు దక్కాల్సిన 42% రిజర్వేషన్ సౌకర్యాన్ని కలగకుండా అడ్డుకుంటున్న కుట్రలను నిరసిస్తూ ఈనెల 18న జేఏసీ రాష్ట్ర బంద్ కార్యక్రమానికి పిలుపునివ్వడం జరిగిందని ఈ బందు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో బహుజనులు అందరూ భాగస్వాములు కావాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నల్లవెల్లి శంకర్ కోరారు. కమాన్ పూర్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీవో నెంబర్ 9 ను వ్యతిరేకిస్తూ కొందరు హైకోర్టుకు వెళ్లడంతో స్టే ఇవ్వడం జరిగిందన్నారు. అగ్రవర్ణాల్లోని పేదలకు 10 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పిస్తే బీసీలు స్వాగతించిన విషయాన్ని విస్మరించడం బాధాకరమన్నారు.బీసీలకు 42% రిజర్వేషన్ కల్పిస్తే కుట్రలు కుతంత్రాలు పన్నుతూ అడ్డుకునే చర్యలకు పాల్పడడం దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు.తెలంగాణ రాష్ట్రంలో బీసీల జనాభా ఎంతో రిజర్వేషన్ల వాటా కూడా అంతే స్థాయిలో ఉండాలని డిమాండ్ చేశారు.రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీ సామాజిక వర్గానికి రాజకీయాల్లో సముచిత ప్రాధాన్యత దక్కడం లేదని దీంతో రాజకీయంగా బీసీలు వెనుకబడి ఉన్నారన్నారు. బీసీలకు స్థానిక సంస్థల్లోనే కాకుండా చట్టసభల్లో కూడా జనాభా దామాషా పద్ధతిలో రిజర్వేషన్ కల్పించే విధంగా చట్టం చేయాల్సిన అవసరం ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. ఆ దిశగా కూడా బీసీల పోరాటం కొనసాగు తుందన్నారు. బీసీల రిజర్వేషన్ ల సాధన కోసం జేఏసీ ఇచ్చిన కార్యక్రమాలను, చేపడుతూ ఉద్యమాన్ని కొనసాగిస్తామన్నారు. పదవుల్లో ఉన్న బీసీ నాయకులు తమ పదవులకు రాజీనామాలు చేసి ఉద్యమాన్ని ఉధృతం చేసే పరిస్థితులు కూడా వచ్చే అవకాశాలు లేకపోలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ సౌకర్యం కల్పించనొడల తెలంగాణ సాధన ఉద్యమం మాదిరిగా బీసీల ఉద్యమం కొనాసాగించే పరిస్థితి ఉంటుందని హెచ్చరించారు. ఈ విలేకరుల సమావేశంలో .. బీసీ సంక్షేమ సంఘం మంథని నియోజకవర్గ అధ్యక్షులు తోట రాజ్ కుమార్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ తాటికొండ శంకర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మచ్చగిరి రాము, బీజేపీ మండల అధ్యక్షులు కొయ్యడ సతీష్ యాదవ్, పీ. ఏ. సీ. ఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, బీఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు బొమ్మగాని అనిల్ గౌడ్, మోకుదెబ్బ ఉమ్మడి జిల్లా కన్వీనర్ వెంగలి రాజయ్య, జూలపల్లి మాజీ ఉప సర్పంచ్ పోలుదాసరి సాయికుమార్, నాయకులు మానక ఓదెలు, సందీప్, శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏనుగు సత్యనారాయణ..



**జగిత్యాల, ప్రతినిధి (ది క్రైమ్ న్యూస్):** జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు టీజీవో కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ సెక్రటరీ జనరల్ ఏనుగు సత్యనారాయణ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు సంవత్సరాలుగా కాలయాపన చేస్తున్న రిపోర్టు వెంటనే అధికారుల మంత్రుల సబ్ కమిటీ నుండి పిఆర్సి రిపోర్ట్ తెప్పించుకొని ఫిట్మెంట్ 51 శాతం తగ్గకుండా ప్రకటించాలని, బాకీ పడిన ఐదు డిఏలకు కాను వెంటనే రెండు డిఏలకు గాను దీపావళికి ఒక డి ఏ ను ప్రకటించి మిగతావి మూడు పిఆర్సి లో కలపాలని. దీనివల్ల ఉద్యోగులు ఆర్థికంగా చాలా నష్టపోతున్నారు. సబ్ కమిటీ ప్రకటించిన విధముగా పెండింగ్ బిల్లులకు గాను ప్రతి మాసం 700 కోట్లు విడుదల చేస్తూ అట్టి విడుదల చేసిన డబ్బు ఏ ఏ శాఖలకు జమ చేసినారు వివరములు తెలిపాలని. సామాన్య ప్రజలకు 10 లక్షల ఇన్సూరెన్స్ కల్పించి ఉద్యోగులకు మాత్రం రెండు లక్షలు మాత్రమే మంజూరి ఇవ్వడం బాధాకరమని కమిటీ ప్రతిపాదించిన నగదు రహిత వైద్య పథకం వెంటనే ప్రవేశపెట్టాలని ఉద్యోగులు ఇట్టి పథకానికి తమ వంతు కాంట్రిబ్యూషన్ ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారని ప్రభుత్వం కూడా దానికి సమానంగా జమ చేసి ఉద్యోగులందరికీ కూడా ఉచిత వైద్యం అందేలా చేయాలని ఇది ఈ మాసంలోనే ప్రకటించాలని కోరారు. 30 నుండి 35 సంవత్సరాల ప్రభుత్వం ఉద్యోగం చేసిన ఉద్యోగులకు రిటైర్ అయిన తర్వాత పెన్షన్ లేకపోవడం చాలా బాధాకరమని ప్రస్తుత ప్రభుత్వం మేనిఫెస్టోలో చెప్పిన విధంగా సిపిఎస్ రద్దు పరిచి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని అన్నారు. ప్రస్తుతం దాదాపు 35 సంవత్సరాలు ప్రభుత్వానికి సేవలు అందించి పదవీ విరమణ పొందిన ఉద్యోగులందరికీ వారు దాచుకున్న డబ్బు జిపిఎఫ్. . ఆర్జిత సెలవులు. మరియు ఉద్యోగ విరమణ తదుపరి చెల్లించవలసినటువంటి గ్రాట్యూటీ కమిటేషన్ వెంటనే చెల్లించాలని కోరారు. అనంతరం ఆడహక్ మండల పంచాయతీ అధికారుల సమస్యలను పరిష్కరించుట గాను రాష్ట్ర అధ్యక్షులు ఏలూరి శ్రీనివాసరావు మరియు ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ ఏనుగుల సత్యనారాయణ ని మండల పంచాయతీ అధికారులు సన్మానించారు. ఈ సమావేశంలో గెజిటెడ్ అధికారుల సంఘం జిల్లా అధ్యక్షుడు కందుకూరి రవిబాబు, కార్యదర్శి మామిడి రమేష్, జగిత్యాల జేఏసీ చైర్మన్ నాగేందర్ రెడ్డి. టీఎన్జీవో కార్యదర్శి అమరేందర్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు బద్దం రాజేందర్ రెడ్డి, అశోక్ రాజు, ఉమేశ్వరి. విజేందర్. సురేష్ రెడ్డి. ప్రవీణ్. సుజాత లక్ష్మి. రమ్య. అక్షయ్ పాల్గొన్నారు...

# జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు ఫెడరేషన్లకు ప్రభుత్వ సహకారం

## ◆ మంత్రి వాకిటి శ్రీహరి





**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్): అక్టోబర్ 16**: తెలంగాణ రాష్ట్రంలో జాతీయ, అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీలను నిర్వహించేందుకు ముందుకు వచ్చే క్రీడా ఫెడరేషన్లకు రాష్ట్ర ప్రభుత్వం సంపూర్ణ సహకారం అందజేస్తుందని రాష్ట్ర క్రీడలు మరియు యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. 2026 ఉమెన్స్ హాకీ వరల్డ్ కప్ క్వాలిఫయర్ టోర్నమెంట్‌ను హైదరాబాద్‌లో నిర్వహించే అవకాశాలపై మరియు సౌకర్యాలపై పరిశీలన కోసం వచ్చిన హాకీ ఇండియా ప్రతినిధులు ఈరోజు మంత్రిని ఆయన నివాసంలో కలిశారు. ఈ సందర్భంగా మంత్రి వారిని సన్మానించి, తెలంగాణలో క్రీడలకు ప్రభుత్వం ఇచ్చే ప్రాధాన్యతను వివరించారు. హైదరాబాద్‌లో అంతర్జాతీయ పోటీల నిర్వహణకు తగిన సదుపాయాలు, మౌలిక వసతులు ఉన్నాయని మంత్రి పేర్కొన్నారు. "రాష్ట్ర ప్రభుత్వం క్రీడా అభివృద్ధి పట్ల కట్టుబడి ఉంది. జాతీయ, అంతర్జాతీయ స్థాయి పోటీలు జరిగేలా అన్ని విధాల సహకారం అందిస్తాం," అని ఆయన తెలిపారు. తదుపరి, హాకీ ఇండియా ప్రతినిధులు గచ్చిబౌలి మరియు బేగంపేట హాకీ స్టేడియాలను పరిశీలించారు.

గచ్చిబౌలి స్టేడియంలోని సదుపాయాలు పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వేదికను ఉమెన్స్ వరల్డ్ కప్ క్వాలిఫయర్ పోటీలకు అనుకూలంగా గుర్తించారు. అయితే, కొంత పునర్నిర్మాణం మరియు రిపేర్ పనులు అవసరమని సూచించారు. ఫిబ్రవరి 28 నుండి మార్చి 15 మధ్య కాలంలో ఈ పోటీలు జరిగే అవకాశముంది. ఇందుకోసం చేపట్టాల్సిన పనులపై హాకీ ఫెడరేషన్ ప్రతినిధులు, స్పోర్ట్స్ అథారిటీ అధికారులు సమావేశమై చర్చించారు. వీటిపై నివేదిక సిద్ధం చేసి, ప్రభుత్వ అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ వైస్ చైర్మన్ మేనేజింగ్ డైరెక్టర్ డా. ఏ. సోనీ బాలాదేవి, హాకీ ఇండియా సెక్రటరీ జనరల్ బోలా నాథ్ సింగ్, కోశాధికారి శేఖర్ జై మనోహరన్, డైరెక్టర్ జనరల్ వి.ఎస్.ఎం. ఆర్.కె. శ్రీవాత్సవ, డైరెక్టర్ బి.ఎన్. భూషణ్ విక్రమ్ పాల్, తెలంగాణ హాకీ అసోసియేషన్ కార్యదర్శి బీమ్ సింగ్, కోశాధికారి కళ్యాణి, స్పోర్ట్స్ అథారిటీ డిప్యూటీ డైరెక్టర్లు, ఇంజనీరింగ్ విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# భారత యువ కబడ్డీ జట్టుకు కోచ్‌గా లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి



**హైదరాబాద్ (ది క్రైమ్ న్యూస్):అక్టోబర్ 16** ఈ నెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు బెహ్రెయిన్ లో జరిగే 3వ యూత్ ఆసియన్ గేమ్స్ లో పాల్గొనే భారత కబడ్డీ జట్టు అబ్బాయిల టీంకు తెలంగాణ వాసి లింగంపల్లి శ్రీనివాస్ రెడ్డి కోచ్ గా ఎంపిక అవ్వడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి గారు భారత కబడ్డీ జట్టుకు కోచ్ గా ఎంపిక కావడం పట్ల తెలంగాణ కబడ్డీ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కాసాని వీరేష్ ముదిరాజ్ గారు ప్రధాన కార్యదర్శి . మహేందర్ రెడ్డి గారు సంతోషం వ్యక్తం చేస్తూ, శ్రీనివాస్ రెడ్డి గారు భారత కబడ్డీ జట్టు కోచ్ గా ఎంపికవడం నిజంగా తెలంగాణ కు గర్వకారణం అని, వారి నేతృత్వంలో భారత కబడ్డీ జట్టు బంగారు పథకం తో తిరిగి రావాలని కోరుకుంటూనామని తెలియచేయడం జరిగింది. **శ్రీనివాస్ రెడ్డి నేపథ్యం** సంగారెడ్డి జిల్లా ఉత్తర్పల్లి గ్రామం లో జన్మించి, స్పోర్ట్స్ కొట లో యూనియన్ బ్యాంకు ఆఫ్ ఇండియా లో ఉద్యోగం చేస్తూ, 2005 లో భారత కబడ్డీ జట్టు తరపున పాల్గొని, ఆసియన్ కబడ్డీ పోటీలలో బంగారు పథకం సాధించడం జరిగింది, గతంలో లో దుబాయి మాస్టర్ లో భారత కబడ్డీ జట్టు కు కోచ్ గా వ్యవహరించి భారత కబడ్డీ జట్టుకు బంగారు పథకాన్ని అందించడం జరిగింది, అలాగే భారత కబడ్డీ జూనియర్ జట్టుకు ఆసియన్ ఛాంపియన్షిప్ లో, భారత సీనియర్ మహిళల కబడ్డీ జట్టుకు ఆసియన్ గేమ్స్ 2018 లో కోచ్ గా సేవాలాంధించి. అలాగే భారత కబడ్డీ జట్టుకు కాకుండ ఆస్ట్రేలియా, కొరియ, బాంగ్లాదేశ్ జట్లకు, ప్రో కబడ్డీ లో హర్యానా స్టీల్స్, జైపూర్ పింక్ పాంథర్స్, తెలుగు టైటాన్ కబడ్డీ జట్లకు కూడ కోచ్ గా వ్యవహరించడం జరిగింది..

# ఎయిర్ ఇండియా విమాన ప్రమాదం

## - న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు - సుప్రీంను కోరిన పైలట్ సుమిత్ సభర్వాల్ తండ్రి

**న్యూఢిల్లీ, అక్టోబర్16:** ఈ ఏడాది జూన్‌లో అహ్మదాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర విమాన ప్రమాదం ఘటనలో 260 మంది మృతి చెందారు. ప్రధాన పైలట్ కెప్టెన్ సుమిత్ సభర్వాల్, కో-పైలట్ క్లైవ్ కుందర్ కూడా మరణించిన వారిలో ఉన్నారు. తాజాగా ఈ కేసులో న్యాయస్థానం పర్యవేక్షణలో దర్యాప్తు కోరుతూ.. సుమిత్ సభర్వాల్ తండ్రి పుష్కరాజ్ సభర్వాల్ సుప్రీం కోర్టును ఆశ్రయించారు. భారత పైలట్ల సమాఖ్య సైతం ఈమేరకు పిటిషన్ దాఖలు చేసింది. పైలట్‌గా సభర్వాల్‌కు విస్తృత అనుభవం ఉందని, 30 ఏళ్ల కెరీర్‌లో ఒక్క మచ్చ కూడా లేదని ప్రస్తావించారు. ఈ నేపథ్యంలో సుప్రీం కోర్టు విశ్రాంత జడ్జి నేతృత్వంలో.. స్వతంత్ర నిపుణుల కమిటీతో న్యాయ పర్యవేక్షణలో దర్యాప్తు చేయించాలని డిమాండ్ చేశారు. జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ అయిన వెంటనే కూలిపోయింది. ఈ ప్రమాదంపై ఏఏఐబీ జులైలో తన ప్రాథమిక నివేదికను విడుదల చేసింది. రెండు ఇంజిన్లకు ఇంధన సరఫరా నిలిచి పోవడంవల్లే విమానం కూలిపోయిందని పేర్కొంది. ఇంధన సరఫరాను ఎందుకు ఆపావని ఒక పైలట్ ప్రశ్నించగా.. తాను ఆపలేదని మరో పైలట్ సమాధానమివ్వడం కాక్‌పిట్ వాయిస్ రికార్డర్‌లో నమోదైందని తెలిపింది. ఇదికాస్త పైలట్ల లోపం ఉందనే ఊహాగానాలకు దారితీసింది. ఈ నివేదికను పైలట్ సంఘాలు తీవ్రంగా విమర్శించాయి. పైలట్లపై నిందలు దురదృష్ట కరమని సుప్రీం కోర్టు సైతం వ్యాఖ్యానించింది. ఇప్పుడు దర్యాప్తుపై పైలట్ తండ్రి సుప్రీం గడప తొక్కారు. ఎయిరిండియా విమాన ప్రమాదంపై ప్రాథమిక దర్యాప్తు లోపభూయిష్టంగా ఉందని పిటిషనర్లు విమర్శించారు. దర్యాప్తు బృందం ప్రధానంగా పైలట్లపైనే దృష్టి సారించిందని ఆరోపించారు. ఈ విషాదానికి దారితీసిన సాంకేతిక, విధానపరమైన అంశాలను పరిశీలించడంలో విఫలమైందన్నారు. నివేదికలోని ఎంపిక చేసిన భాగాలను బహిర్గతం చేయడం ద్వారా వాస్తవాలను తప్పుదోవ పట్టించడం.. ముఖ్యంగా పైలట్లను లక్ష్యంగా చేసుకోవడం వంటివి అసలైన కారణాలను గుర్తించడాన్ని కష్టతరం చేస్తాయని పిటిషనర్లు పేర్కొన్నారు. 'విమాన ప్రమాదాల దర్యాప్తు బ్యూరో' నియంత్రణలోని దర్యాప్తు బృందం కూర్పునూ ప్రశ్నించారు. ఇందులో డీజీసీఏ, విమానయాన అధికారులే ఉన్నారని చెప్పారు. ఏ వ్యక్తి కూడా తన సొంత కేసులో న్యాయమూర్తిగా ఉండకూడదనే సహజ న్యాయ సూత్రాన్ని ఇది ఉల్లంఘిస్తోందన్నారు.

# మావోయిస్టులకు వరుస ఎదురుదెబ్బలు

## - ఛత్తీస్‌ఘడ్‌లో లొంగిన 170మంది మావోలు

## - ఎక్స్ వేదికగా వెల్లడించిన హోంమంత్రి అమిత్ షా

**న్యూఢిల్లీ, అక్టోబర్16:** మావోయిస్టులకు వరుసగా భారీ ఎదురుదెబ్బలు తగులుతున్నాయి. మావోయిస్టు పార్టీకి దశాబ్దాలపాటు అత్యంత కీలక నేతగా వ్యవహరించిన మల్లోజుల వేణుగోపాల్‌రావు మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడణవీస్ ముందు లొంగిపోయిన మరుసటి రోజే మరో 170 మంది మావోయిస్టులు ఛత్తీస్‌గఢ్‌లో లొంగిపోయారు. ఈ విషయాన్ని కేంద్ర హోంమంత్రి అమిత్ షా వెల్లడించారు. 2026 మార్చి 31 నాటికి నక్సలిజాన్ని సమూలంగా నిర్మూలించేందుకు తాము కట్టుబడి ఉన్నామని పునరుద్ఘాటించారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. నిన్న ఛత్తీస్‌గఢ్‌లో 27మంది; మహారాష్ట్రలో 61 మంది జనజీవన స్రవంతిలోకి వచ్చారన్నారు. దీంతో రెండు రోజుల వ్యవధిలో 258 మంది లొంగిపోయారన్న అమిత్ షా.. నక్సలిజంపై పోరులో ఇదో పెద్ద విజయమన్నారు. భారత రాజ్యాంగంపై తమ విశ్వాసాన్ని ప్రకటిస్తూ హింసను త్యజించాలనే వీరి నిర్ణయాన్ని అభినందిస్తున్నట్లు అమిత్ షా తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం వామపక్ష తీవ్రవాదాన్ని అంతం చేసేందుకు చేస్తున్న ప్రయత్నాల ఫలితాలను ఇది ప్రతిబింబిస్తుందన్నారు. తమ విధానం స్పష్టంగా ఉందన్న అమిత్ షా.. లొంగిపోయేవారిని స్వాగతిస్తామని.. ఇంకా తుపాకీతో ఉద్యమం కొనసాగించాలను కొనేవారు భద్రతా దళాల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు. నక్సలిజం మార్గంలో ఇంకా కొనసాగుతున్న వారు ఆయుధాలను విడిచిపెట్టి జనజీవన స్రవంతిలో చేరాలని మరోసారి విజ్ఞప్తి చేశారు. ఒకప్పుడు వామపక్ష తీవ్రవాద స్థావరాలుగా ఉన్న ఛత్తీస్‌గఢ్‌లోని అబూజ్‌మడ్, ఉత్తర బస్తర్‌లు విముక్తిపొందిన ప్రాంతాలుగా ప్రకటించడం సంతోషదాయకమని తెలిపారు. ఇప్పుడు దక్షిణ బస్తర్‌లో నక్సలిజం జాడ ఉందని.. దీన్ని భద్రతా దళాలు త్వరలో తుడిచిపెడతాయని పేర్కొన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో భాజపా సర్కార్ ఏర్పాటైన తర్వాత జనవరి 2024 నుంచి 2,100 మంది మావోయిస్టులు లొంగిపోగా, 1785మందిని అరెస్టు చేశారని తెలిపారు. 477 మందిని భద్రతాదళాలు నిర్మూలించాయని తెలిపారు. లొంగిపోయిన వారిలో సతీష్ అలియాస్ టి. వాసుదేవరావు సహా 10 మంది సీనియర్ మావోయిస్టులు ఉన్నట్లు సమాచారం. లొంగిపోయిన వారి జాబితాలో రాణిత, భాస్కర్, నీలా అలియాస్ నందే, దీపక్ పాలో సహా పలువురు ఉన్నారు. వీరిలో వాసుదేవరావు తలపై రూ.కోటి రివార్డు ఉండగా.. మరికొందరిపై లక్షల్లో రివార్డులు ఉన్నట్లు తెలుస్తోంది.

# నిమిషప్రియ కేసులో స్టే కొనసాగుతోంది

## మరణశిక్ష అమలుపై సుప్రీంకు కేంద్రం వివరణ

**న్యూఢిల్లీ, అక్టోబర్16:** యెమెన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటున్న భారత నర్సు నిమిష ప్రియకు శిక్ష అమలుపై స్టే కొనసాగుతోందని గురువారం సుప్రీంకోర్టుకు కేందప్రభుత్వం వెల్లడించింది. తీవ్రమైన పరిణామాలు ఏమీ జరగలేదని తెలిపింది. ఈ భారతీయ నర్సును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం దౌత్యమార్గాలను ఉపయోగించేలా ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. తాజాగా ఆ మరణశిక్ష గురించి ప్రశ్నించింది. ఆమెకు చట్టపరమైన సహకారం అందిస్తోన్న 'సేవ్ నిమిషప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్' తరఫు న్యాయవాది స్పందిస్తూ.. శిక్ష అమలుపై స్టే కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ వెంకటరమణి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఈ కేసులోకి కొత్త మధ్యవర్తి వచ్చారు. ఇప్పటివరకు మంచి విషయం ఏంటంటే.. తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకోకపోవడమేనని వెల్లడించారు. ఈ వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం కేసును జనవరికి వాయిదా వేసింది. అయితే ఏవైనా అత్యవసర పరిస్థితులు ఉంటే.. ముందస్తు లిస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. నిమిష ప్రియ నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరారు. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి తలాల్ అదిబ్ మెహది భాగస్వామ్యంతో అల్‌అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు.దీంతో 2017లో మెహదికి మత్తుమందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని భావించింది. కానీ, ఆ డోస్ ఎక్కువకావడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లో పారేసింది. చివరికి అక్కడినుంచి సౌదీకి వెళ్లిపోతుండగా.. సరిహద్దుల్లో ఆమెను అరెస్టు చేసి, మరణశిక్ష విధించారు. భారత ప్రభుత్వం, మత పెద్దల ప్రయత్నాలతో ప్రస్తుతానికి ఆ శిక్ష అమలు వాయిదాపడింది.

# అన్నదమ్ముల వివాదం తమ్ముడి దాడితో వదిన మృతి

**వరంగల్, అక్టోబర్16:** జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. అన్నపై తమ్ముడు దాడి చేయగా.. అడ్డొచ్చిన వదిన తీవ్రగాయాలతో మృతిచెందారు. నల్లబెల్లి మండలం కొండాపురంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అన్న మేరుగుర్తి రమేశ్‌పై తమ్ముడు సురేశ్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో వదిన స్వరూప (30) అడ్డు వచ్చింది. దీంతో ఆమెకు తీవ్రగాయాలయ్యాయి. అంబులెన్స్‌లో నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో స్వరూప మృతిచెందారు. గాయాలతో ఆస్పత్రిలో రమేశ్ చికిత్స పొందుతున్నాడు. అన్నదమ్ముల మధ్య డబ్బు వివాదమే ఈ ఘటనకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు.

# రోగులకు భరోసా కల్పించండి: ఎమ్మెల్యే

**చేవెళ్ల, అక్టోబర్16:** రోగులతో ఆప్యాయంగా మాట్లాడి వైద్యం చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వైద్యులకు సూచించారు. చికిత్సకు వచ్చిన వారికి భరోసా కల్పించాలని అన్నారు. వారికి మనోధైర్యం ముఖ్యమని అన్నారు. గురువారం ఆయన తాండూరు జిల్లా ఆసుపత్రి, నర్సింగ్ విద్యార్థుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులన్నీ తిరిగి రోగులతో మాట్లాడారు. వైద్యులు సమయపాలన పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఎదుర్కొంటున్న నీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదని వైద్య సిబ్బంది ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యల పరిష్కారానికి పక్షం రోజుల్లోగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ పర్యవేక్షణలో వినయ్ కుమార్, ఆర్ఎంవో ఆనంద్ గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# మిర్చియార్డులో కలెక్టర్ పరిశీలన మిర్చి కొనుగోళ్లపై ఆరా



**గుంటూరు, అక్టోబర్16:** రైతుల శ్రేయస్సుకు సహకరించి కార్యకలాపాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా సూచించారు. గుంటూరు మిర్చి యార్డులో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా , జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవతో కలసి గురువారం పర్యటించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలు పరిశీలించారు. రైతు నుండి ఎగుమతిదారు వరకు జరిగే పక్రియను వారు స్వయంగా తనిఖీ చేశారు.బిడ్డింగ్ రూమ్ ను పరిశీలించారు. మిర్చి యార్డులో కార్యకలాపాలను మార్కెటింగ్ శాఖ సహాయ సంచాలకులు సత్యనారాయణ చౌదరి, యార్డు ఇన్ ఛార్జ్ సుబ్రహ్మణ్యం, వ్యాపారులు వివరించారు. మిర్చి యార్డులో రైతులు స్వయంగా విక్రయించడం జరుగుతుందని వారు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి కార్యకలాపాలు ప్రారంభం అవుతాయని అన్నారు. 415 మంది ట్రేడర్లు ఉన్నారని తెలిపారు. మార్కెట్ ధరకు అనుగుణంగా ఎగుమతి ధరలు ఉంటాయని వివరించారు. పంట కాలంలో రెండు లక్షల బస్తాల వరకు సరుకు వస్తుందని, మిగిలిన కాలంలో యాభై వేల బస్తాల వరకు వస్తాయని చెప్పారు. చైనా, థాయిలాండ్, కొలంబో, ఇండోనేషియా, మలేషియా తదితర దేశాలకు ఎక్కువగా ఎగుమతులు జరుగుతాయన్నారు. తేజ రకం ఎగుమతుల్లో ప్రధానమైనది పేర్కొన్నారు. 334, 341 రకం స్థానిక వినియోగానికి ఉపయోగిస్తారని తెలిపారు. గత ఏడాది దిగుబడులు ఎక్కువగా ఉండటం, నాణ్యత కొంత మేర తక్కువగా ఉండటం వలన ధరలు తక్కువగా ఉన్నాయని వివరించారు. ఈ కార్యక్రమంలో యార్డు ప్రత్యేక శ్రేణి కార్యదర్శి ఎ. చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

# సురేఖ ఓఎస్టీ గురించి తెలియదు

### తన కుమార్తె ఏం మాట్లాడిందో కూడా తెలియదు

### కాంగ్రెస్ నేత కొండా మురళి

**హనుమకొండ, అక్టోబర్16:** మంత్రి కొండా సురేఖ మాజీ ఓఎస్డీ సుమంత్ విషయం తనకేమీ తెలియదని ఆమె భర్త, కాంగ్రెస్ నేత కొండా మురళి అన్నారు. తన కుమార్తె సుస్మిత హైదరాబాద్‌లో ఏం మాట్లాడిందో తెలియదన్నారు. స్మార్ట్ ఫోన్ చూడటం తనకు రాదని చెప్పారు. సిమెంట్ కంపెనీ యాజమాన్యాలను సుమంత్ బెదిరించినట్లు వచ్చిన ఆరోపణల నేపథ్యంలో ఆయన్ను ఓఎస్డీ బాధ్యతల నుంచి ప్రభుత్వం తొలగించిన విషయం తెలిసిందే. ఇదే క్రమంలో బుధవారం రాత్రి హైదరాబాద్‌లో మంత్రి కొండా సురేఖ ఇంటి వద్దకు సుమంత్ కోసం పోలీసులు రావడం.. మంత్రి కుమార్తె సుస్మిత అడ్డుకోవడం తదితర పరిణామాల నేపథ్యంలో హనుమకొండలో కొండా మురళి మీడియాతో మాట్లాడారు. నా కుమార్తె, అల్లుడు లండన్‌లో ఉన్నారు.. అక్కడ వ్యాపారం చేస్తున్నారు. నా బిడ్డకు పదవి ఏమీ లేదు.. ఆమె ఏ పార్టీలోనూ లేదు. మంత్రి ఛాంబర్‌కు ఇప్పటివరకు నేను వెళ్లలేదు. భద్రతా కారణాల వల్ల వేర్వేరు కార్లలో నేను, సురేఖ వెళ్తాం. సీఎం రేవంత్‌రెడ్డి నాకు ఎమ్మెల్సీ ఇస్తామన్నారు.. ఇస్తారు. ఆయన సీఎం కావాలని కోరుకున్న వారిలో నేనూ ఒకడిని. సీఎం, మంత్రి పొంగులేటి మా ఇంటికి వచ్చారు.. నన్నెందుకు టార్గెట్ చేస్తారని కొండా మురళి వ్యాఖ్యానించారు.

# జిఎస్టీ సేవింగ్స్‌పై అవగాహనా ర్యాలీ

**పల్నాడు, అక్టోబర్16:** 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్స్'లో భాగంగా వాణిజ్య పన్నుల శాఖ, పల్నాడు జిల్లా రవాణా శాఖ సంయుక్త ఆధ్వర్యంలో వాహనాలతో అవగాహన ర్యాలీ నిర్వహించారు. పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ సూరజ్ గనోరే జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. నరసరావుపేట పట్టణ పురవీధుల్లో భారీ ఎత్తున ద్విచక్ర వాహనాలు, త్రిచక్ర వాహనాలు, ట్రాక్టర్లు, కార్లు, సరకు రవాణా వాహనాలతో ర్యాలీ చేస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య పన్నుల శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామారావు, నరసరావుపేట మండల నోడల్ అధికారి పున్నరెడ్డి, పల్నాడు జిల్లా రవాణా అధికారి సంజీవ్ కుమార్ పాల్గొన్నారు.

# స్కూలుకు కోటి విరాళం ఇచ్చిన మాజీ ఎమ్మెల్యే బిగాల

**నిజామాబాద్, అక్టోబర్16:** నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే బిగాల గణెశిష్ గుప్తా మాక్లూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు రూ. కోటి విరాళం అందజేశారు. ఈ మేరకు గురువారం ఆయన తన సోదరుడు బిగాల మహేశ్‌తో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయానికి వచ్చి కలెక్టర్ టి. వినయ్ కృష్ణారెడ్డికి కోటి రూపాయల విలువ గల చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖ అధికారి అశోక్ పాల్గొన్నారు.

# ఎపిలో పర్యటించడం అదృష్టంగా భావిస్తున్న

### మల్లికార్జునుడి ఆశీర్వాదం పోదడం అనందంగా ఉంది

### ఎక్స్‌లో పోస్ట్ చేసిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, అక్టోబర్16:** ఏపీలో పర్యటించడం ఎంతో ఆనందంగా ఉందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. శ్రీశైలం మల్లికార్జునస్వామి ఆశీర్వాదం పొందడం అదృష్టంగా భావిస్తున్నట్లు వెల్లడించారు. పరిశ్రమలను బలోపేతం చేసి.. పౌరులను శక్తిమంతం చేసేలా అనేక ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్టు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా కనెక్టివిటీని పెంచే కార్యక్రమంలో పాల్గొనడం గర్వకారణమన్నారు. ఏపీ స్వాభిమాన సంస్కృతి భూమి.. విజ్ఞానశాస్త్రం.. ఆవిష్కరణల కేంద్రం కూడా. స్వచ్ఛశక్తి నుంచి సంపూర్ణ శక్తి ఉత్పత్తి వరకు భారత్ కొత్త రికార్డులు సృష్టిస్తోంది. దేశవ్యాప్తంగా మల్టీమోడల్ మౌలిక వసతులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయి. గ్రామాల నుంచి నగరాలు, నగరాల నుంచి పోర్టుల వరకు కనెక్టివిటీపై దృష్టి పెట్టాం. భారత్, ఆంధ్రప్రదేశ్ వేగం, సామర్థ్యాన్ని ప్రపంచం చూస్తోందని మోదీ పేర్కొన్నారు.

# స్పోర్ట్స్

# గణనీయంగా తగ్గిన ఐపీఎల్ బ్రాండ్ విలువ

## గత ఏడాది కంటే 8 శాతం మేర పతనం



ఇండియన్ ప్రీమియర్ లీగ్ ప్రపంచంలోనే అతిపెద్ద, అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్ అన్న విషయం తెలిసిందే. బీసీసీఐ ప్రపంచంలోనే అత్యంత ధనిక క్రికెట్ బోర్డుగా ఎదగడానికి ఈ లీగ్ ప్రధాన కారణం. 2008లో ప్రారంభమైనప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఐపీఎల్ కొత్త శిఖరాలను అధిరోహిస్తూ వస్తోంది. అయితే, ప్రతి సంవత్సరం కొత్త శిఖరాలను తాకుతున్న ఈ టీ20 లీగ్ ఖ్యాతికి తాజాగా వచ్చిన ఒక నివేదికతో పెద్ద దెబ్బ తగిలినట్లు తెలుస్తోంది. గత ఏడాది కంటే ఐపీఎల్ బ్రాండ్ విలువ గణనీయంగా తగ్గింది.ప్రపంచంలోనే అత్యంత ఖరీదైన క్రికెట్ లీగ్గా ఉన్న ఇండియన్ ప్రీమియర్ లీగ్ బ్రాండ్ విలువలో ఈ ఏడాది భారీగా క్షీణత నమోదైంది. గత సంవత్సరం కంటే ఈసారి ఏకంగా 8 శాతం మేర బ్రాండ్ విలువ తగ్గింది. గత సంవత్సరం ఐపీఎల్ బ్రాండ్ విలువ రూ.82,700 కోట్లుగా ఉండగా, తాజాగా విడుదలైన నివేదిక ప్రకారం అది రూ.76,100 కోట్లకు పడిపోయింది. వార్షిక మూల్యాంకన నివేదికను విడుదల చేసే డీడీ అండ్ అడ్వైజరీ ప్రకారం.. ఐపీఎల్ విలువ తగ్గడం ఇది వరుసగా రెండో సంవత్సరం. 2023లో దీని విలువ రూ. 92,500 కోట్లుగా ఉండేది. ఐపీఎల్కు ఇంత పెద్ద ఎదురుదెబ్బ తగలడానికి రెండు ముఖ్య కారణాలు ఉన్నాయని బియాండ్ 22 యార్డ్స్ నివేదిక వెల్లడించింది.2024లో ప్రముఖ బ్రాడ్కాస్టింగ్ సంస్థలు డిస్నీ స్టార్, వయాకామ్ 18 విలీనం కావడంతో మీడియా హక్కుల కోసం పోటీ తగ్గింది. దీంతో ఐపీఎల్ బ్రాడ్కాస్టింగ్ విలువపై ప్రభావం పడింది.భారత ప్రభుత్వం ఈ ఏడాది రియల్ మనీ గేమింగ్ యాప్లపై నిషేధం విధించింది. ఐపీఎల్కు స్పాన్సర్లుగా ఉన్న అనేక కంపెనీలు ఈ రంగానికి చెందినవే కావడంతో లీగ్ ఆదాయ వనరులకు గండి పడింది.ఈ రెండు ప్రధాన కారణాల వల్ల ఐపీఎల్ ఎకోసిస్టమ్ విలువ భారీగా పడిపోయింది. 2023లో రూ. 92,500 కోట్లుగా ఉన్న లీగ్ విలువ, ప్రస్తుతం రూ. 76,100 కోట్లకు చేరుకోవడంతో.. ఐపీఎల్ వ్యవస్థ దాదాపు రూ. 16,400 కోట్ల నష్టాన్ని చవిచూసినట్లు నివేదికలో పేర్కొన్నారు. భారత్లో క్రికెట్ అభిమానులకు ఐపీఎల్ ఒక పండుగలాంటిది. రెండు నెలల పాటు జరిగే ఈ టోర్నమెంట్లో దేశం కోసం ఆడే ఆటగాళ్లు ఒకరితో ఒకరు తలపడటం ప్రత్యేకమైన ఉత్సాహాన్ని ఇస్తుంది. ఈ లీగ్ విలువ పతనం భారత క్రికెట్కు కాస్త ఆందోళన కలిగించే అంశమే.

## అభిషేక్ శర్మ, స్మృతి మంధానకు
# అరుదైన అవార్డ్!

టీమిండియా విధ్వంసకర ఓపెనర్ అభిషేక్ శర్మ, భారత మహిళల జట్టు వైస్ కెప్టెన్ స్మృతి మంధానకు అరుదైన ఐసీసీ అవార్డ్ దక్కింది. సెప్టెంబర్ నెలలో అత్యుత్తమ ప్రదర్శన కనబర్చిన ఈ ఇద్దరి ఆటగాళ్లకు ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్ వరించింది. దుబాయ్ వేదికగా జరిగిన ఆసియా కప్ 2025 టోర్నీలో అభిషేక్ శర్మ విధ్వంసకర బ్యాటింగ్తో చెలరేగిన విషయం తెలిసిందే.ఈ టోర్నీలో 7 మ్యాచ్లు ఆడిన అభిషేక్ శర్మ 200 స్ట్రైక్రేట్, 44.58 సగటుతో 314 పరుగులు చేసి ప్లేయర్ ఆఫ్ ది టోర్నీ అవార్డ్ అందుకున్నాడు. అతని విధ్వంసంతో ఈ టోర్నీలో టీమిండియా ఏకపక్ష విజయాలు నమోదు చేసి విజేతగా నిలిచిన సంగతి తెలిసిందే. ఐసీసీ టీ20 ర్యాంకింగ్స్లో టాప్ రేటింగ్ పాయింట్స్ సొంతం చేసుకున్న అభిషేక్ శర్మ వరల్డ్ నెంబర్ వన్ టీ20 బ్యాటర్గా కూడా కొనసాగుతున్నాడు. ఈ ప్రదర్శనతో అభిషేక్ శర్మ ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్కు నామినేట్ అయ్యాడు. అతనితో పాటు ఈ టోర్నీలో అత్యధిక వికెట్లు తీసిన కుల్దీప్ యాదవ్ కూడా ఈ అవార్డ్ రేసులో నిలిచాడు. ద్వైపాక్షిక సిరీస్ల్లో రాణించిన జింబాబ్వే ప్లేయర్ బ్రియాన్ బెన్నెట్ కూడా పోటీ పడగా.. అభిషేక్ శర్మకే ఈ అవార్డ్ వరించింది. అభిషేక్ శర్మ కెరీర్లో ఇదే తొలి ఐసీసీ ప్లేయర్ ఆఫ్ ది మంత్ అవార్డ్ కావడం గమనార్హం. ఈ అవార్డ్ గెలుచుకోవడంపై అభిషేక్ శర్మ సంతోషం వ్యక్తం చేశాడు. 'ఈ ఐసీసీ అవార్డ్ గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉంది. కీలకమైన మ్యాచ్లు గెలిపించినందుకు ఈ అవార్డు దక్కడం మరింత ఆనందంగా ఉంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల నుంచి కూడా విజయాలను అందుకునే జట్టులో భాగంగా ఉన్నందుకు గర్వంగా ఉంది. టీ20 ఫార్మాట్లో ఇటీవల మేం సాధించిన విజయాలు.. మా టీమ్ కల్చర్, పాజిటివ్ మైండ్ సెట్కు ప్రతిబింబం.'అని అభిషేక్ శర్మ చెప్పుకొచ్చాడు.ఆస్ట్రేలియాతో జరిగిన మూడు వన్డేల సిరీస్లో మంధాన అద్భుత ప్రదర్శన కనబర్చింది. వరుసగా మూడు మ్యాచ్ల్లో 58, 117, 125 పరుగులతో సత్తా చాటింది. మూడు మ్యాచ్ల్లో 77 సగటుతో 308 పరుగులు చేశాడు. ఈ సిరీస్లో మంధాన 50 బంతుల్లోనే సెంచరీ బాది ఆకట్టుకుంది. మంధానతో పాటు సౌతాఫ్రికా బ్యాటర్ టాజ్మిన్ బ్రిట్స్, పాకిస్థాన్ ప్లేయర్ సిద్రా అమిన్ ఈ అవార్డ్ రేసులో నిలవగా మంధాననే వరించింది. ఈ అవార్డు తనకు ప్రోత్సాహకం వంటిదని మంధాన తెలిపింది. ఇలాంటి అవార్డులు తన ఆట మరింత మెరుగయ్యేందుకు ఉపయోగపడుతాయని చెప్పింది. తన లక్ష్యం ఎప్పుడూ అత్యుత్తమ ప్రదర్శన కనబర్చడం, జట్టుకు విజయాలు అందించడమేనని స్పష్టం చేసింది.




# చేతులెత్తేస్తే మన పని అయిపోయినట్లే!

## నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే ఓడిపోతావు

## విరాట్ కోహ్లీ సంచలన ట్వీట్..

భారత సీనియర్ క్రికెటర్ విరాట్ కోహ్లీ అక్టోబర్ 16న ఆస్ట్రేలియాలోని పెర్త్లో అడుగుపెట్టిన కొద్దిసేపటికే తన అకౌంట్లో ఒక సీక్రెట్ మెసేజ్ పోస్ట్ చేశారు. సాధారణంగా వ్యక్తిగత విషయాలను పంచుకోవడానికి ఇష్టపడని కోహ్లీ చేసిన ఈ పోస్ట్ ఆయన వన్డే భవిష్యత్తుపై ఊహాగానాలకు దారి తీసింది. 2027 ప్రపంచకప్లో ఆడతారా లేదా అనే ప్రశ్నలు ఎదురవుతున్న నేపథ్యంలో కోహ్లీ "నువ్వు వదిలేయాలని నిర్ణయించుకున్నప్పుడే, నువ్వు నిజంగా ఓడిపోతావు" అంటూ పోస్ట్ చేశారు.కోహ్లీ చేసిన ఈ ట్వీట్ వెంటనే వైరల్గా మారింది. ఈ మాటల వెనుక ఉన్న అసలు అర్థం ఏమిటని అభిమానులు, నెటిజన్లు చర్చించుకోవడం మొదలుపెట్టారు. ఇది తనపై విమర్శలు చేసేవారికి, రిటైర్మెంట్ గురించి మాట్లాడేవారికి కోహ్లీ ఇచ్చిన సమాధానమని చాలా మంది అభిప్రాయపడుతున్నారు. ఆస్ట్రేలియాతో అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానున్న మూడు వన్డే మ్యాచ్ల సిరీస్తో రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ అంతర్జాతీయ క్రికెట్లోకి తిరిగి వస్తున్నారు. వీరిద్దరి రీఎంట్రీ పై హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ చేసిన వ్యాఖ్యలు మరింత చర్చకు దారి తీశాయి. వెస్టిండీస్తో సిరీస్ ముగిసిన తర్వాత గంభీర్ మాట్లాడుతూ.. "వారు (రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ) క్వాలిటీ ప్లేయర్లు. వారి అనుభవం చాలా విలువైనది. 2027 ప్రపంచకప్కు ఇంకా రెండున్నర సంవత్సరాలు ఉన్నందున, ప్రజెంట్ పరిస్థితుల మీద దృష్టి పెట్టడం ముఖ్యం. కోహ్లీ, రోహిత్ అద్భుతమైన ఆటగాళ్లు, వారి రాక జట్టుకు పెద్ద బూస్ట్ అవుతుంది. ఆస్ట్రేలియా పర్యటన విజయవంతం కావాలని కోరుకుంటున్నా, ముఖ్యంగా ఆస్ట్రేలియాలో జట్టు అద్భుతమైన ప్రదర్శన చేయాలి" అని అన్నారు. గంభీర్ వ్యాఖ్యల తర్వాత ఆస్ట్రేలియా సిరీస్లో రోహిత్, కోహ్లీ పేలవంగా ఆడితే, వారిని వన్డే జట్టు నుంచి తప్పిస్తారేమో అనే ఊహాగానాలు మొదలయ్యాయి. దీనికి ప్రతిగానే కోహ్లీ పోరాటం చేయకుండా తగ్గేది లేదంటూ ఈ పోస్ట్ చేశారని అభిమానులు భావిస్తున్నారు. ఆస్ట్రేలియా పర్యటన సీనియర్ క్రికెటర్ల కెరీర్ను ప్రభావితం చేసిన చరిత్ర ఉంది. గతంలో రోహిత్, కోహ్లీ ఆస్ట్రేలియాలో బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ ఆడటానికి వచ్చినప్పుడు, ఆ పర్యటన తర్వాతే ఇద్దరూ టెస్ట్ ఫార్మాట్ నుంచి రిటైర్మెంట్ ప్రకటించారు.చివరిసారిగా కోహ్లీ భారత జట్టు కోసం ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడాడు. ఆ టోర్నమెంట్లో కఠినమైన పిచ్లపై కూడా కోహ్లీ అద్భుతమైన ఇన్నింగ్స్లు ఆడి జట్టును అన్ని గ్రూప్-స్టేజ్ మ్యాచ్లలో విజయతీరాలకు చేర్చాడు. 2025లో ఆస్ట్రేలియా టూర్ తర్వాత కోహ్లీ అద్భుతమైన ఫామ్ను కనబరుస్తున్నాడు. ఛాంపియన్స్ ట్రోఫీ గెలవడమే కాకుండా, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున తన మొదటి ఐపీఎల్ టైటిల్ను కూడా గెలుచుకోవడం విశేషం.




# లక్నో స్ట్రాటజిక్ అడ్వైజర్గా కేన్

## కోచ్గా కేన్ రెండో ఇన్నింగ్స్..

న్యూజిలాండ్ మాజీ కెప్టెన్ కేన్ విలియమ్సన్ కోచ్గా తన రెండో ఇన్నింగ్స్ ప్రారంభించేందుకు సిద్ధమయ్యాడు. 'దీపం ఉన్నప్పుడే ఇల్లు చక్కదిద్దుకోవాలి'అనే సూత్రాన్ని ఈ న్యూజిలాండ్ బ్యాటర్ పాటిస్తున్నాడు. కెరీర్ చివరి దశలో ఉన్న కేన్ మామ.. అంతర్జాతీయ క్రికెట్కు వీడ్కోలు చెప్పకముందే.. భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నాడు. ఐపీఎల్లో సన్రైజర్స్ హైదరాబాద్ తరఫున ఎన్నో సంచలన ఇన్నింగ్స్లు ఆడి చిరస్మరణీయ విజయాలు అందించిన కేన్ మామ.. గత సీజన్లో అన్సోల్డ్గా నిలిచిన సంగతి తెలిసిందే. దాంతో కామెంటేటర్గా అవతారమెత్తిన కేన్ మామ.. అప్కమింగ్ సీజన్ కోసం కోచ్గా కొత్త రోల్ పోషించేందుకు సిద్ధమయ్యాడు. ఐపీఎల్ 2026 సీజన్లో లక్నో సూపర్ జెయింట్స్(ఎల్ఎస్జీ) జట్టుకు స్ట్రాటజిక్ అడ్వైజర్గా పనిచేయనున్నాడు. ఈ విషయాన్ని లక్నో ఓనర్ సంజీవ్ గోయెంకా సోషల్ మీడియా వేదికగా వెల్లడించాడు.'సూపర్ జెయింట్స్ కుటుంబంలో భాగంగా ఉన్న కేన్ విలియమ్సన్కు లక్నో సూపర్ జెయింట్స్ ఐపీఎల్ టీమ్ స్ట్రాటజిక్ అడ్వైజర్గా స్వాగతం పలకడం సంతోషంగా ఉంది. అతని నాయకత్వం, వ్యూహాత్మక అంతర్దృష్టి, ఆటపై లోతైన అవగాహన, ఆటగాళ్లను ఉత్తేజపరిచే సామర్థ్యం జట్టుకు ఎంతో విలువ తీసుకురానుంది.'అని సంజీవ్ గోయెంకా పేర్కొన్నాడు. గత సీజన్లో లక్నో జట్టు మెంటార్, బౌలింగ్ కోచ్గా బాధ్యతల నిర్వర్తించిన జహీర్ ఖాన్ తప్పుకోవడంతో అతని స్థానాన్ని కేన్ విలియమ్సన్తో భర్తీ చేసినట్లు తెలుస్తోంది. బౌలింగ్ కోచ్గా భరత్ అరుణ్ను ఎంపిక చేసినట్లు ప్రచారం జరుగుతుంది. కానీ బౌలింగ్ కోచ్ నియామకంపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. లక్నో సూజర్ జెయింట్స్ హెడ్ కోచ్గా జస్టిన్ లాంగర్ ఉన్న విషయం తెలిసిందే. కేన్ విలియమ్సన్ మెంటార్గా జట్టుకు సేవలందించనున్నాడు. 34 ఏళ్ల కేన్ విలియమ్సన్ ఐపీఎల్లో 79 మ్యాచ్లు ఆడి 2,128 పరుగులు చేశాడు. 2015 నుంచి 2022 వరకు సన్రైజర్స్ హైదరాబాద్కు ఆడిన కేన్ విలియమ్సన్.. కెప్టెన్గా కూడా సేవలందించాడు. ఐపీఎల్ 2018లో ఒంటి చేత్తో జట్టును ఫైనల్కు తీసుకెళ్లాడు. 17 మ్యాచ్ల్లో 735 పరుగులతో ఆరెంజ్ క్యాప్ అందుకున్నాడు. ఐపీఎల్ 2023 సీజన్లో గుజరాత్ టైటాన్స్కు ఆడిన కేన్ మామ.. ఒకే ఒక్క మ్యాచ్ ఆడి గాయంతో టోర్నీ నుంచి తప్పుకున్నాడు. ఐపీఎల్ 2024 సీజన్లోనూ ఆ జట్టులోనే కొనసాగిన అతను రెండు మ్యాచ్లు మాత్రమే ఆడాడు. ఐపీఎల్ 2025 సీజన్లో అన్సోల్డ్గా నిలవడంతో అతని కెరీర్కు తెరపడింది.

# భారత జూనియర్ హాకీ టీమ్ 2-4 తేడాతో ఓటమి

## రోహిత్, అర్ష్దీప్ పోరాటం వృథా..

జూనియర్ హాకీ టోర్నీ సుల్తాన్ ఆఫ్ జోహార్ కప్ 2025లో భారత్కు మరో పరాజయం ఎదురైంది. బుధవారం ఆస్ట్రేలియాతో జరిగిన మ్యాచ్లో భారత జూనియర్ హాకీ టీమ్ 2-4 తేడాతో ఓటమిపాలైంది. మలేసియా వేదికగా జరుగుతున్న ఈ టోర్నీలో టీమిండియాకు ఇది రెండో పరాజయం.భారత్ తరఫున కెప్టెన్ రోహిత్(22వ నిమిషం), అర్ష్దీప్ సింగ్(60వ నిమిషం) గోల్స్ చేశారు. ఆస్ట్రేలియా తరఫున ఆస్కార్ స్ట్రాల్ (39వ నిమిషం, 42వ నిమిషం), ఆండ్రూ పాట్రిక్ (40వ నిమిషం), కెప్టెన్ డిలన్ డౌనీ (51వ నిమిషం) గోల్స్ సాధించారు.మ్యాచ్ తొలి క్వార్టర్లో ఇరు జట్లు హోరాహోరీగా తలపడటంతో ఒక్క గోల్ కూడా నమోదు కాలేదు. రెండో క్వార్టర్ ప్రారంభమైన కాసేపటికే టీమిండియాకు పెనాల్టీ కార్నర్ లభించింది. ఈ అవకాశాన్ని భారత కెప్టెన్ రోహిత్ గోల్గా మలిచాడు. ఆ వెంటనే 25వ నిమిషంలో అమిర్ అలీ గోల్ కోసం ప్రయత్నం చేయగా.. ఆస్ట్రేలియా గోల్ కీపర్ అడ్డుకున్నాడు. మూడో క్వార్టర్లో ఆసీస్ వరుగా మూడు గోల్స్ నమోదు చేసి పైచేయి సాధించింది.39వ నిమిషంలో అద్భుతమైన మూవ్తో ఆస్కార్ స్ట్రాల్ బంతిని గోల్ పోస్ట్లోకి పంపాడు. 40వ నిమిషంలో ఆండ్రూ పాట్రిక్ గోల్ కొట్టగా.. మరో రెండు నిమిషాల వ్యవధిలోనే మరో గోల్ కొట్టిన ఆస్కార్ ఆసీస్ ఆధిక్యాన్ని మూడింతలు చేశాడు. ఆఖరి క్వార్టర్లో డిలన్ డౌనీ గోల్ కొట్టి విజయాన్ని ఖాయం చేశాడు. మ్యాచ్ చివరి నిమిషంలో అర్ష్దీప్ సింగ్ గోల్ చేసినా ఫలితం లేకపోయింది. భారత్ తమ తదుపరి మ్యాచ్ను శుక్రవారం ఆతిథ్య మలేసియాతో ఆడనుంది.

# పెర్త్లో ఎవరికి బెర్త్?

## ఎవరు బెంచ్కే పరిమితం?
## గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్?
## యశస్వి జైస్వాల్కు నిరాశేనా?
## 19న ఆస్ట్రేలియాతో తొలి వన్డే



భారత్, ఆస్ట్రేలియా మధ్య మూడు వన్డేల సిరీస్లో తొలి మ్యాచ్ అక్టోబర్ 19న పర్త్లో జరగనుంది. దాదాపు 9 నెలల తర్వాత విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ అంతర్జాతీయ క్రికెట్లోకి తిరిగి వస్తున్నారు. వీరు ప్రస్తుతం వన్డే ఫార్మాట్లో మాత్రమే ఆడుతున్నారు. ఈ సిరీస్కు రోహిత్ శర్మ కెప్టెన్గా లేరు. టెస్ట్ తర్వాత వన్డేలకు కూడా శుభ్మన్ గిల్?ను కెప్టెన్గా నియమించారు. గిల్ సారథ్యంలో తొలి వన్డేకు భారత్ ప్లేయింగ్ ఎలెవన్ దాదాపు ఖరారైంది. పెర్త్?లో ఎవరికి అవకాశం దక్కుతుంది, ఎవరు బెంచ్కే పరిమితం కానున్నారు. తొలి వన్డేలో శుభ్మన్ గిల్, రోహిత్ శర్మ ఓపెనింగ్ చేయడం దాదాపు ఖాయంగా కనిపిస్తోంది. దీని కారణంగా యువ బ్యాట్స్మెన్ యశస్వి జైస్వాల్కు తొలి మ్యాచ్లో చోటు దక్కకపోవచ్చు. రోహిత్ తన చివరి వన్డే ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ ఆడి, 76 పరుగుల మ్యాచ్ విన్నింగ్ ఇన్నింగ్స్ ఆడాడు. నంబర్ 3 స్థానంలో స్టార్ బ్యాట్స్మెన్ విరాట్ కోహ్లీ ఆడటం పక్కా. కోహ్లీ తన చివరి అంతర్జాతీయ మ్యాచ్ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్ తర్వాత ఇదే. ఆస్ట్రేలియాలోని బౌన్సీ పిచ్లపై కోహ్లీ బ్యాట్ పరుగులు చేసే అవకాశం ఉంది. కోహ్లీ వన్డే రికార్డు విషయానికి వస్తే, 302 మ్యాచ్లలో 14,181 పరుగులు చేశాడు. మరో 54 పరుగులు చేస్తే, వన్డే ఇంటర్నేషనల్స్లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాళ్ల జాబితాలో కుమార్ సంగక్కరను వెనక్కి నెట్టి రెండో స్థానానికి చేరుకుంటాడు. నాలుగో స్థానంలో శ్రేయస్ అయ్యర్ వచ్చే అవకాశం ఉంది, ఆయన మిడిల్ ఆర్డర్ స్పెషలిస్ట్ బ్యాట్స్మెన్. అయ్యర్ 70 వన్డేలలో 2,845 పరుగులు చేశాడు. వికెట్ కీపర్గా కేఎల్ రాహుల్ ఆడే అవకాశం ఉంది, ఆయన ఐదో స్థానంలో బ్యాటింగ్ చేయవచ్చు. దీంతో ధ్రువ్ జురెల్ను తొలి వన్డేకు బెంచ్కే పరిమితం చేసే అవకాశం ఉంది. ఆల్రౌండర్ నితీష్ కుమార్ రెడ్డి ఆరో స్థానంలో ఆడవచ్చు. అతను డెత్ ఓవర్లలో దూకుడుగా ఆడగలడు, అంతేకాక స్పిన్, పేస్ బౌలింగ్ను కూడా సమర్థవంతంగా ఎదుర్కొని మీడియం పేస్ పార్ట్-టైమ్ బౌలింగ్ కూడా చేయగలడు.స్పిన్నర్లుగా అక్షర్ పటేల్, కులదీప్ యాదవ్ జట్టులోకి వచ్చే అవకాశం ఉంది. అక్షర్ దూకుడైన బ్యాటింగ్ కూడా చేయగలడు. కుల్దీప్ యాదవ్ ఇటీవల వెస్టిండీస్తో జరిగిన టెస్ట్ సిరీస్లో ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్గా నిలిచాడు. కాబట్టి వాషింగ్టన్ సుందర్కు ప్లేయింగ్ ఎలెవన్లో చోటు దక్కకపోవచ్చు. పేస్ బౌలర్లుగా మహ్మద్ సిరాజ్, అర్ష్దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ ఆడవచ్చు. పర్త్ పిచ్పై సిరాజ్ ప్రభావవంతంగా ఉండే అవకాశం ఉంది. హర్షిత్ రాణాకు తొలి వన్డేలో చోటు దక్కకపోవచ్చు.


తొలి వన్డేకు టీమిండియా ప్లేయింగ్ ఎలెవన్:
రోహిత్ శర్మ, శుభ్మన్ గిల్ (కెప్టెన్), విరాట్ కోహ్లీ, శ్రేయస్ అయ్యర్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), నితీష్ కుమార్ రెడ్డి, అక్షర్ పటేల్, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, అర్ష్దీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ

# విశ్వజి

# వర్షాకాలంలో ఇమ్యూనిటీ పెంచే ఆహారాలు, వీటితో కూడా బెనిఫిట్స్!




వర్షాకాలంలో సీజనల్ డిసీజెస్ దాడి చేస్తాయి. వర్షాకాలంలో కాలానుగుణంగా వచ్చే రోగాల నుండి కాపాడుకోవడానికి రోగనిరోధక శక్తిని పెంపొందించుకోవడం చాలా అవసరం. వర్షాకాలంలో ఆరోగ్యంగా ఉండాలంటే ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలి? మన ఇమ్యూనిటీని ఏ విధంగా పెంచుకోవాలి? ఈ సీజన్లో ఇమ్యూనిటీని బూస్ట్ చేసే ఆహారాలు ఏమిటి? అనేది ప్రస్తుతం తెలుసుకుందాం. వర్షాకాలంలో ఇమ్యూనిటీ కోసం ఆహారాలు వర్షాకాలం తరచుగా అనేక ఆరోగ్య సమస్యలను తీసుకువస్తుంది. ఆరోగ్యంగా ఉండటానికి, రోగనిరోధక శక్తిని పెంచే ఆహారాల పైన దృష్టి సారించడం చాలా అవసరం. విటమిన్లు మరియు ఖనిజాలతో సమృద్ధిగా ఉన్న సమతుల్య ఆహారం శరీరాన్ని అనేక రోగాల నుండి రక్షించడంలో సహాయపడుతుంది. ఈ సమయంలో మీ రోగనిరోధక వ్యవస్థను మెరుగుపరచడానికి కొన్ని చిట్కాలు ఇక్కడ ఉన్నాయి. వర్షాకాలంలో విటమిన్ సి ఎక్కువగా ఉండే ఆహారాలను తీసుకోవడం మంచిది. విటమిన్ %జ% దాని రోగనిరోధక శక్తిని పెంచే లక్షణాలకు ప్రసిద్ధి చెందింది. నారింజలు, బత్తాయి మరియు నిమ్మ వంటి సిట్రస్ పండ్లు విటమిన్ సి పుష్కలంగా ఉండే పండ్లు. ఇవి మీ రోజువారీ ఆహారంలో చేర్చడం సాధారణ జలుబు మరియు ఫ్లూ నుండి మీ శరీరాన్ని కాపాడుతుంది. ఆకుకూరలు, కూరగాయలను ఎంచుకోండి.. పాలకూర, బచ్చలి కూర మరియు పచ్చి అరటికాయలు వంటి ఆకు కూరగాయలు ముఖ్యమైన పోషకాలతో నిండి ఉంటాయి. ఇవి విటమిన్లు %ూ, జ%, మరియు %ఖ% ను అందిస్తాయి. ఇవి బలమైన రోగనిరోధక వ్యవస్థను నిర్వహించడానికి కీలకంగా పనిచేస్తాయి. మనం తీసుకునే ఆహారంలో ఈ కూరగాయలను చేర్చడం మన ఇమ్యూనిటీని బూస్ట్ చేస్తుంది. తగినంత నీరు త్రాగండి.. సరైన హైడ్రేషన్ మంచి ఆరోగ్యాన్ని నిర్వహించడానికి కీలకం. తగినంత నీరు త్రాగడం శరీరం నుండి విషాలను బయటకు పంపడంలో సహాయపడుతుంది. తగినంత నీటితో పాటు, హర్బల్ టీలు మరియు సూప్‌లు వర్షాకాలంలో కూడా ప్రయోజనకరంగా ఉంటాయి, వేడి మరియు హైడ్రేషన్‌ను అందిస్తాయి. అల్లం మరియు వెల్లుల్లిని చేర్చండి.. అల్లం మరియు వెల్లుల్లి సహజ యాంటీ–ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. వీటిని సులభంగా ఆహారంలో చేర్చుకుంటే మంచిది. అల్లం వెల్లుల్లి రుచిని మాత్రమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచడంలో కూడా సహాయపడతాయి. ప్రొబయోటిక్స్‌ను తీసుకోండి... ప్రొబయోటిక్స్ గట్ ఆరోగ్యంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి, ఇది రోగనిరోధక శక్తి పెంచడానికి దోహదం చేస్తుంది. పెరుగు ప్రొబయోటిక్స్ యొక్క గొప్ప వనరు. దీన్ని మీ ఆహారంలో చేర్చడం జీర్ణశక్తికి మరియు రోగనిరోధక శక్తి పనితీరును మెరుగుపరచడంలో సహాయపడుతుంది. జంక్ ఫుడ్‌ను నివారించండి... ప్రాసెస్ చేసిన ఆహారాలు కాలక్రమేణా రోగనిరోధక వ్యవస్థను బలహీనపరుస్తాయి. వర్షాకాలంలో జంక్ ఫుడ్ తీసుకోవడం పరిమితం చేయడం మంచిది. బదులుగా, అవసరమైన పోషకాలను అందించే సంపూర్ణ ఆహారంపై దృష్టి పెట్టండి.



## ప్రతీరోజూ 7గంటల కంటే తక్కువ సమయం నిద్రపోవటం వలన ఏం జరుగుతుంది?


నిద్ర... మానవ జీవితంలో అతి ముఖ్యమైన భాగం. ప్రతిరోజు ఎనిమిది గంటలు నిద్ర లేకపోతే మనిషి ఆరోగ్యం దెబ్బతింటుంది. ప్రతిరోజు అవసరమైనంత నిద్రపోయిన వారు ఆరోగ్యంగా ఉంటారు. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. చాలామంది అర్ధరాత్రి వరకు మెలకువగా ఉండి ఎప్పుడో పడుకుంటారు. వారు కనీసం 7గంటల పాటు కూడా నిద్రపోరు. అయితే దాని ప్రభావం వారి శరీరం పైన పడుతుందనే విషయాన్ని వారు గమనించరు. కానీ ఇది నిజం. 7 గంటల కంటే తక్కువ నిద్రపోతే జరిగేదిదే ప్రతిరోజు ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోయిన వారిలో రకరకాల సమస్యలు వస్తాయి. శారీరక, మానసిక సమస్యలతో వారు ఇబ్బంది పడాల్సి వస్తుంది. ప్రస్తుతం ఉరుకుల పరుగుల జీవితంలో కూడా సమయం దొరకడం లేదు. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం ఒక వ్యక్తి 7 గంటల కంటే తక్కువ నిద్రపోతే అతనికి అనేక అనారోగ్య సమస్యలు వస్తాయి. లోక్సభ ఎన్నికలు 2024 నియోజకవర్గాలు ఎ అభ్యర్థులు ఎ ఎన్నికల తేదీలు దానం, కడియంకు బిగ్ షాక్ ఇచ్చిన రేవంత్ రెడ్డి తక్కువ సమయం నిద్రపోతే ఆరోగ్యానికి హాని ఏడు గంటల కంటే తక్కువ సమయం నిద్రపోతే అది మీ ఆరోగ్యానికి హాని కలిగిస్తుంది. నిపుణుల అభిప్రాయం ప్రకారం 7 గంటల సమయం కంటే తక్కువ నిద్రపోయే వ్యక్తి వేగంగా బరువు పెరుగుతారు. నిద్ర చక్రంలో ఆటంకాలు ఏర్పడతాయి. ఇవి మానసిక రుగ్మతలకు కూడా కారణమవుతాయి. ఏడు గంటల కంటే తక్కువ నిద్రపోవడం వల్ల వారిలో ఒత్తిడి, టెన్షన్ పెరుగుతుంది. డిప్రెషన్ వంటి సమస్యలను ఎదుర్కొంటారు. సరిపోను నిద్రపోతే శరీరం రిపేర్ 7 గంటలకంటే తక్కువ నిద్రపోయే వ్యక్తులు ఉదయం తాజా అనుభూతిని చెందరు. శరీరంలో అలసట అలాగే ఉంటుంది. రాత్రి సమయంలో నిద్ర పోయినప్పుడు మన శరీరంలో ఉన్న చిన్న చిన్న సమస్యలు రిపేర్ చేయబడతాయి. సరిగ్గా నిద్రపోని వారిలో శరీరం రిపేర్ కాదు. ఫలితంగా అనారోగ్యం వస్తుంది. శరీరం నుంచి టాక్సిన్స్ బయటకు పోవు. నిద్రలేమితో వచ్చే రోగాలివే శరీరంలో విషపదార్థాలు చేరడం వల్ల కొలెస్ట్రాల్ పెరుగుతుంది. దీంతోపాటు రక్తపోటు కూడా పెరుగుతుంది. ఫలితంగా ఇది గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుంది. కాబట్టి ప్రతి ఒక్కరు ఉరుకుల పరుగుల జీవితంలో ఎంత బిజీగా ఉన్నప్పటికీ ఈరోజు ఏడు నుంచి ఎనిమిది గంటలసేపు కచ్చితంగా నిద్ర పోవాలి.

# ‘సామాన్య శాస్త్రానికి’ తను ఒక మారుపేరు!




సైన్స్‌ను సామాన్యుల దగ్గరికి తీసుకుపోవడానికి ‘బెంగళూరు సైన్స్ గ్యాలరీ’ ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి ఫాల్కి. ‘సైంటిఫిక్ స్టోరీ టెల్లర్’గా దేశవిదేశాల్లో పేరు తెచ్చుకున్న జాహ్నవి సైన్స్‌కు సంబంధించిన డాక్యుమెంటరీలు తీసింది. పుస్తకాలు రాసింది. ‘అడగడం’ ‘తెలుసుకోవడం’ అనే ప్రక్రియ జాహ్నవికి ఎంతో ఇష్టమైనది. ఆమెకు బాగా నచ్చే మాట.. రైట్ క్వశ్చన్. రిసెర్చ్ వర్క్ నుంచి కెరీర్‌కు సంబంధించి డైరెక్షన్‌ను మార్చుకోవడం వరకు ‘రైట్ క్వశ్చన్’ అనేది ఆమెకు ఎంతో ఉపయోగపడింది. అమెరికాలోని జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ వరకు తీసుకెళ్లింది. అక్కడ భారతదేశ శాస్త్ర సాంకేతిక చరిత్రను అధ్యయనం చేసింది. ఆ చరిత్రపై బాగా ఇష్టాన్ని పెంచుకుంది. తాను తెలుసుకున్న విషయాలను, తన అభిప్రాయాలను నలుగురితో పంచుకోవడానికి వివిధ మాధ్యమాలను ఎంచుకుంది. ‘బాంబే యూనివర్శిటీ’లో సివిక్స్ అండ్ పాలిటిక్స్ చదువుకున్న జాహ్నవి ‘జార్జియా ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ’లో సైన్స్ అండ్ టెక్నాలజీ హిస్టరీలో డాక్టరేట్ చేసింది. సామాజిక శాస్త్రాల అధ్యయనం ద్వారా సామాజిక కోణంలో సైన్స్‌ను అర్థం చేసుకుంది. ఆమె మాటల్లోనే చెప్పాలంటే ‘సైన్స్ అనేది ఒంటరి కాదు’ సైన్స్‌ను ప్రభావితం చేసే అంశాలు సమాజంలో ఎన్నో ఉంటాయి. ఆ అంశాలకు సైన్స్‌కు మధ్య ఉండే అంతః సంబంధాన్ని లోతుగా అధ్యయనం చేసింది. ‘అటోమిక్ స్టేట్ బిగ్ సైన్స్ ఇన్ ట్వంటీయత్ సెంచరీ ఇండియా సైన్స్’ పుస్తకం జాహ్నవికి ఎంతో పేరు తెచ్చింది. ‘కీ కాన్సెప్ట్స్ ఇన్ మోడ్రన్ ఇండియన్ స్టడీస్’కు కో%--%ఎడిటర్‌గా వ్యవహరించింది. ‘సైక్లోట్రాన్’ పేరుతో సైన్స్ డాక్యుమెంటరీ తీసింది. సైంటిఫిక్ ఇన్‌స్ట్రుమెంట్స్ ద్వారా కథలు చెప్పడం తనకు ఇష్టమైన పని. ‘మెనూ గురించి తెలుసుకోవాలంటే మనం మొదట ఉండాల్సింది టేబుల్ దగ్గర’ అంటున్న జాహ్నవి ‘సైన్స్’ అనే మెనూ గురించి తెలుసుకోవడానికి ‘సైన్స్ గ్యాలరీ’ అనే టేబుల్ దగ్గరికి ప్రజలను తీసుకువస్తుంది. లండన్‌లోని కింగ్స్ కాలేజీ ఫ్యాకల్టీగా పనిచేసిన జాహ్నవి 2018లో ‘బెంగళూరు సైన్స్ గ్యాలరీ’ ఫౌండింగ్ మెంబర్‌గా నియమితురాలైంది. ఉరుకుల పరుగుల పోటీ ప్రపంచానికి కాస్త దూరంగా.. సృజనాత్మకంగా ఆలోచించేలా, ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి. ‘మ్యూజియం’ వాతావరణం ఆమెకు కొత్త కాదు. ‘సైన్స్ మ్యూజియం లండన్’ ఎక్స్‌టర్నల్ క్యురేటర్‌గా పనిచేసి ఎన్నో అనుభవాలను సొంతం చేసుకుంది. ‘మా టార్గెట్ ఆడియెన్స్ పదిహేనేళ్ల పైబడిన వారు అయినప్పటికీ అండర్ గ్రాడ్యుయేట్‌లు, పోస్ట్ గ్రాడ్యుయేట్‌లపై కూడా దృష్టి సారిస్తాం. అంతరిక్షానికి సంబంధించి సమకాలీన, భవిష్యత్ విషయాలపై దృష్టి పెట్టేలా గ్యాలరీ తోడ్పడుతుంది’ అంటుంది జాహ్నవి. శాస్త్రీయ విషయాలతో యువత మమేకం కావడానికి డిజిటల్ ఎగ్జిబిషన్ ద్వారా ప్రయత్నిస్తోంది జాహ్నవి. ‘బ్రేకింగ్ ది వాల్స్ బిట్విన్ సైన్స్ అండ్ కల్చర్’ శీర్షికతో నిర్వహించిన ఆన్‌లైన్ సైన్స్ గ్యాలరీకి కూడా మంచి స్పందన వచ్చింది. ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ జాహ్నవిని హ్యూమానిటీస్ విభాగంలో ‘ఇన్ఫోసిస్ ప్రైజ్’తో సత్కరించింది. సైన్స్‌ను జాహ్నవి అర్థం చేసుకున్న కోణాన్ని, చేపడుతున్న కార్యక్రమాలను ఇన్ఫోసిస్ సైన్స్ ఫౌండేషన్ ప్రశంసించింది.

# రోగనిరోధక శక్తి మరియు జీర్ణక్రియ కోసం లవంగం నీటి ఆరోగ్య ప్రయోజనాలను అన్వేషించండి



ప్రతీ ఇంటా లవంగాలు తప్పని సరిగా ఉంటాయి. వంట ఇంటి మసాలా దినుసుల్లో వినియోగించే ఈ లవంగాలు ఆరోగ్య పరంగా ఎన్నో ప్రయోజనాలు అందిస్తాయి. ఆయుర్వేద ప్రకారం లవంగాలు అద్భుతమైన ఔషధం. లవంగాలు నేరుగా తీసుకోవటం లేదా ఘాటు ఎక్కువగా ఉంటే నీటిలో వేసుకొని తాగటం వలన మంచి ప్రయోజనాలు ఉంటాయి. పలు రోగాలను నయం చేసే గుణం లవంగాలకు ఉంది. ఆరోగ్య పరంగా లవంగాల ద్వారా వచ్చే ప్రయోనాల గురించి ఆయుర్వే వైద్యులు కీలక అంశాలను వెల్లడించారు. నిత్యం లవంగాల నీళ్లను తాగడం వల్ల జీర్ణవ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి పెరుగుతుంది. దీంతో ఆహారాన్ని జీర్ణాశయం సులభంగా జీర్ణం చేస్తుంది. గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి, వికారం వంటి సమస్యలు తగ్గుతాయి. లవంగాల్లో ఉండే యూజినాల్ అనే సమ్మేళనం జీర్ణాశయ గోడలను సంర క్షిస్తుంది. దీంతో అల్సర్లు రాకుండా అడ్డుకోవచ్చు. లవంగాలలో యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇవి యాంటీ మైక్రోబియల్, యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్, యాంటీ ఫంగల్ గుణాలను కలిగి ఉంటాయి. అందువల్ల లవంగాల నీళ్లను తాగితే రోగ నిరోధక వ్యవస్థ బలంగా మారుతుంది. శరీరం ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. లవంగాల్లో యాంటీ సెప్టిక్ గుణాలు సైతం ఉంటాయి. లవంగాలను తింటే నోట్లో ఉండే బ్యాక్టీరియా నశిస్తుంది. %ూశ్రీంశీ =ఘుస% రోజూ చపాతీ తింటే వచ్చే ఆరోగ్య సమస్యలు ఇవే.. జాగ్రత్త మరి..!! లవంగాల నీళ్లను తాగితే శరీరంలోని వాపులు, నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. ముఖ్యం గా ఆర్థరైటిస్ ఉన్నవారికి ఎంతగానో మేలు జరుగుతుంది. అలాగే తలనొప్పి నుంచి బయట పడవచ్చు. అధ్యయనాల ప్రకారం లవంగాల నీళ్లను తాగుతుంటే షుగర్ లెవల్స్ తగ్గుతాయి. లవంగాల్లో నైజెరిసిన్ అనే సమ్మేళనం ఉంటుంది. ఇది ఇన్సులిన్ సెన్సిటివిటీని పెంచుతుంది. దీంతో శరీరం ఇన్సులిన్‌ను సమర్థవంతంగా ఉపయోగించుకుంటుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ అదుపులో ఉంటుంది. శ్వాసకోశ సమస్యలు ఉన్నవారు లవంగాల నీళ్లను తాగుతుంటే ఫలితం ఉంటుంది. గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం కరిగిపోతుంది. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. సీజనల్ గా వచ్చే రోగాల నుంచి బయట పడవచ్చని సూ చిస్తున్నారు. ఇలా.. లవంగాల నీళ్ల ను తీసుకోవటం ద్వారా అనేక ప్రయోజనాలు సొంతం చేసుకోవచ్చు.

# వేగంగా బరువు తగ్గాలంటే ఉదయాన్నే ఈ అలవాట్లను పాటించండి!!



ప్రస్తుతం సమాజంలో చాలామంది ఎదుర్కొంటున్న అతి ప్రధానమైన సమస్య ఊబకాయం. విపరీతంగా బరువు పెరిగి, బరువు తగ్గక ఇబ్బందులు పడుతున్న వారు ఎంతోమంది ఉన్నారు. బరువు తగ్గడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ ఫలితం శూన్యంగా మారడంతో చాలామంది నిరుత్సాహానికి గురవుతున్నారు. అయితే బరువు తగ్గాలి అనుకునే వారు రోజువారీ సరైన దినచర్యను పాటించాలని ఫిట్నెస్ నిపుణులు చెబుతున్నారు. బరువు తగ్గాలనుకునే వారు కొన్ని అలవాట్లను తప్పనిసరిగా అలవర్చుకోవాలని, ఉదయాన్నే లేవగానే ఈ అలవాట్లను పాటించటం వల్ల వేగంగా బరువు తగ్గడం సాధ్యమవుతుందని చెబుతున్నారు. ప్రతిరోజు ఉదయం నిద్ర లేచిన వెంటనే పళ్ళు తోముకోకుండానే ఒక గ్లాసు నీళ్లు తాగడం అలవాటు చేసుకోవాలి. పరగడుపున ఒక గ్లాసు నీళ్లు తాగడం వల్ల ఇది జీర్ణవ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఇది బరువు తగ్గడానికి సహాయపడుతుంది. అంతేకాదు ప్రతిరోజు ఉదయం లేచిన తర్వాత యోగా చేయడం అలవాటు చేసుకోవాలి. యోగా కారణంగా మానసిక ఆరోగ్యం మెరుగు పడడమే కాకుండా, బరువు కూడా బాగా తగ్గుతుంది. ఉదయం నిద్ర లేచిన వెంటనే మార్నింగ్ వాకింగ్ చేయడం అలవాటు చేసుకున్న వారు బరువు బాగా తగ్గడానికి అవకాశం ఉంటుంది. ప్రతిరోజు ఉదయం నడవడం వల్ల శరీరంలో కేలరీలు ఖర్చవుతాయి. దీంతోపాటు సంతోషకర హార్మోన్ల ఉత్పత్తి జరుగుతుంది. ఇది మీ బరువు తగ్గడంతో పాటు, ఆరోగ్యంగా ఉంచేలా చేస్తుంది. ప్రతిరోజు ఉదయం లేచిన తర్వాత వ్యాయామం చేయడం అలవాటు చేసుకోండి. దీంతో ఊబకాయం సమస్య నుంచి ఉపశమనం పొందే అవకాశం ఉంది. అంతేకాదు ఉదయం పూట ఆరోగ్యకరమైన ఆహారాన్ని అల్పాహారంగా తీసుకోవాలి. నూనెలో ముంచి తీసిన పదార్థాలకు స్వస్తి పలకండి. బరువును నియంత్రణలో ఉంచే, పోషకాలు సమృద్ధిగా ఉండే ఆరోగ్యకరమైన ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలి. మంచి ఆహారపు అలవాట్లు, క్రమశిక్షణతో కూడిన జీవన విధానం మిమ్మల్ని బరువు తగ్గేలా చేస్తాయి. ఇక ఈ అలవాట్లను మన జీవితంలో ఒక భాగంగా చేసుకుంటే వేగంగా బరువు తగ్గవచ్చు. ఆరోగ్యంగా జీవించవచ్చు.

# ప్రధాని మోడీ ఓ నిజమైన కర్మయోగి

**దేశం తలెత్తుకునేలా పాలన చేస్తున్న మోడీ**

**కూటమి ప్రభుత్వం మరో 15 0ళ్లు ఉండాలి**

**కర్నూలు సభలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్**



కర్నూలు,అక్టోబరు16 : దేశ సేవే పరమావధిగా ప్రజలకు సేవ చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోదీ ని ఓ నిజమైన కర్మయోగిగా చూస్తామని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ అభివర్ణించారు. ధర్మాన్ని పాటిస్తూ కర్మను పాటించే నాయకుడు మోదీ అని ప్రశంసించారు. కర్నూలు జిల్లాలోని నన్నూరులో 'సూపర్ జీఎస్టీ-సూపర్ సేవింగ్' బహిరంగ సభలో పవన్ కల్యాణ్ ప్రసంగించారు. మోదీ దేశాన్ని మాత్రమే కాదని.. రెండు తరాలను నడుపుతున్నారని కొనియాడారు. దేశం తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్‌ని మోదీ తీసుకువచ్చారని కీర్తించారు. కూటమి 15 ఏళ్లకు తక్కువ కాకుండా బలంగా ఉండాలని ఆకాంక్షించారు. ఎన్ని ఇబ్బందులు ఉన్నా తట్టుకుని మనం నిలబడాలని సూచించారు. మోదీ కేవలం ప్రభుత్వాన్ని మాత్రమే కొనసాగించడం లేదని.. రెండు, మూడు తరాల ప్రజలకు దిశా నిర్దేశర చేస్తున్నారని కొనియాడారు పవన్ కల్యాణ్. ఆత్మ నిర్భర్ భారత్ ద్వారా ప్రపంచ పటంలో దేశాన్ని నిలబెడుతున్నారని ప్రశంసించారు. గూగుల్ లాంటి అతిపెద్ద ప్రాజెక్టులు దేశానికి ప్రత్యేకించి ఆంధ్రప్రదేశ్‌కి వచ్చాయని ఉద్ఘాటించారు. జీఎస్టీ 2.0 సంస్కరణలతో పేదలు, సామాన్యులకు పెద్ద ఎత్తున ప్రయోజనం కలుగుతోందని తెలిపారు. జీవిత, ఆరోగ్య బీమాతో సహా నిత్యావసర వస్తువుల ధరలు తగ్గటంతో ప్రజలు ఆదా చేసుకోగలుగుతారని వివరించారు. కూటమి ప్రభుత్వం కనీసం 15 ఏళ్ల పాటు అధికారంలో ఉండాలని ఆకాంక్షించారు. పెట్టుబడులు పరిశ్రమల నమ్మకాన్ని సడలించకుండా అంతా కలిసి ఉండి స్థిరమైన ప్రభుత్వాన్ని కొనసాగిస్తామని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ప్రధాని నరేంద్ర మోడీని కర్మయోగిగా చూస్తాం.. ఎలాంటి లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్నారు కాబట్టే మోడీని కర్మయోగి అంటాం అని పేర్కొన్నారు. ఇక ఇక, ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం 15 ఏళ్లు ఉండాలని ఆకాక్షించారు పవన్ కల్యాణ్.. దీని కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా తట్టుకొని నిలబడతాం అన్నారు.. ఇబ్బందులు ఉన్నా.. ఏమున్నా తట్టుకుని నిలబడాలని సూచించిన ఆయన.. ఒక తరం కోసం ఆలోచించే నాయకులు సీఎం చంద్రబాబు అని.. ప్రధాని మోడీ, సీఎం చంద్రబాబు నాయకత్వంలో అందరం సమష్టిగా పనిచేస్తాం.. వచ్చే తరం ఆకాంక్షలను ముందుకు తీసుకెళ్తాం అని స్పష్టం చేశారు పవన్ కల్యాణ్.. మరోవైపు, ప్రధాని మోడీ దేశాన్ని మాత్రమే కాదు.. రెండు తరాలను నడుపు తున్నారు.. దేశం తలెత్తి చూసే విధంగా ఆత్మనిర్భర్ భారత్ తీసుకువచ్చారని ప్రశంసించారు.. దేశ జెండా ఎంత పౌరుషంగా ఉంటుందో.. అలాగే దేశ పటాన్ని ప్రపంచపటంలో నిలబెట్టారని పేర్కొన్నారు.

## కల్తీ మద్యం కేసులో ప్రభుత్వం సీరియస్

**జగన్ నేరస్థులను ప్రోత్సహించడంతోనే ఈ కేసు**

**మండిపడ్డ టిడిపి నేత బుద్దా వెంకన్న**

విజయవాడ,అక్టోబర్16 : నకిలీ మద్యంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చ సాగుతోందని టీడీపీ నేత బుద్దా వెంకన్న అన్నారు. నకిలీ మద్యం కేసులో ఉన్నవారిని ప్రభుత్వం కఠినంగా శిక్షిస్తుందన్నారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. జోగి జోగి కలిస్తే బూడిద రాలినట్లు జగన్, జోగి రమేష్ కలిస్తే బూడిద రాలుతుందని తేలి పోయిందని వ్యాఖ్యలు చేశారు. గత ఐదేళ్లల్లో జగన్ అవినీతిని, హత్యలు చేసిన వారిని ప్రోత్సహించారని.. అదే చంద్రబాబు అయితే వెంటనే వారిపై చర్యలు తీసుకున్నారని అన్నారు. జోగి రమేష్ కీలక పాత్ర ఉందని జనార్ధన్ స్వయంగా ప్రకటించారని.. తప్పు చేసి దొరికిపోయి కూడా జోగి రమేష్ సిగ్గు లేకుండా వాగుతున్నారని మండిపడ్డారు. కల్తీ మద్యంతో సంబంధం లేని చంద్రబాబు ఎందుకు ప్రమాణం చేయాలని ప్రశ్నించారు. 'జోగి రమేష్, జనార్ధన్ స్నేహితులం అని చెప్పలేదా. మీ ఇద్దరి మధ్య వాట్సప్ చాటింగ్, ఫేస్ టైమ్ కాల్స్ మాట్లాడింది వాస్తవం కాదా, నువ్వు ఏ తప్పు చేయకపోతే సిట్ ముందుకు వెళ్లు. నీ దగ్గర ఉన్న ఆధారాలు ఇచ్చి సచ్ఛీలత నిరూపించుకో' అంటూ సవాల్ విసిరారు. జగన్ అవినీతి గురించి లోకమంతా తెలుసన్నారు. ఆయన మద్యం కుంభకోణం వల్ల 12 మంది జైలుకు వెళ్లారని.. ఇప్పుడు నకిలీ మద్యం విషయంలో జోగి రమేష్ అడ్డంగా దొరికిపోయారని అన్నారు. ఇంత జరుగుతున్నా జగన్ నిద్ర పోతున్నాడా... జోగి రమేష్‌ను ఎందుకు సస్పెండ్ చేయలేదని నిలదీశారు. కొడాలి నానీ, పేర్ని నాని, దేవినేని అవినాష్, వెల్లంపల్లి, వల్లభనేని వంశీ వీరంతా గత ప్రభుత్వంలో నోటికొచ్చినట్లు వాగారని.. మహిళలని కూడా చూడకుండా దూషించారని బుద్దా వెంకన్న మండిపడ్డారు.

## కర్నూలు చేరుకున్న ప్రధాని మోడీ

**ఓర్వకల్లు విమానాశ్రయంలో ఘనస్వాగతం**

కర్నూలు,అక్టోబర్16 : ఒకరోజు పర్యటన కోసం ప్రధాని నరేంద్ర మోదీ గురువారం కర్నూలులోని ఓర్వకల్లు విమానాశ్రయానికి చేరుకున్నారు. ఆయనకు ఏపీ గవర్నర్ జస్టిస్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్ తదితరులు ఘన స్వాగతం పలికారు. ఈసందర్భంగా బరువు బాగా తగ్గిపోయావంటూ మంత్రి నారా లోకేశ్‌తో ప్రధాని నరేంద్ర మోదీ సరదా వ్యాఖ్యలు చేశారు. లోకేశ్‌తో మోదీ మాట్లాడుతూ గతసారి చూసినప్పటికంటే ఇప్పుడు చాలా బరువు తగ్గావు. త్వరలోనే మీ నాన్నలా తయారవుతావని వ్యాఖ్యానించారు. ఇక్కడి నుంచి మోదీ హెలికాప్టర్‌లో సున్నిపెంట చేరుకున్నారు. హెలికాప్టర్‌లో మోడీ వెంట సిఎం చంద్రబాబు, డిప్యూటి సిఎం పవన్ కళ్యాణ్ వెళ్లారు. రోడ్డుమార్గంలో శ్రీభ్రమరాంబ, మల్లికార్జున స్వామి దర్శనానికి వెళ్లారు. మధ్యాహ్నం శ్రీశైల మల్లన్న క్షేత్రంలో దర్శించుకున్నారు. అనంతరం అక్కడి నుంచి హెలికాప్టర్‌లో నన్నూరుకు చరుకున్నారు. రాగమయూరి గ్రీన్ హిల్స్ వద్ద 'సూపర్ జీఎస్టీ.. సూపర్ సేవింగ్స్' బహిరంగ సభకు హాజరయ్యారు.

## కర్నూలు సభకు భారీగా జనం రాక

**జనం కోసం ప్రత్యేకంగా ఆహారపు పొట్లాల పంపిణీ**

కర్నూలు,అక్టోబర్16 : ప్రధాని మోదీ సభ సందర్భంగా కర్నూలుకు భారీగా ప్రజలు తరలివచ్చారు. కూటమి పార్టీల నేతలు, కార్యకర్తలు ఇప్పటికే ఆయా ప్రాంతాల నుంచి బయల్దేరారు. సభకు వచ్చే ప్రజల కోసం ఆహార ఏర్పాట్లు చేశారు. కర్నూలులోని పలు ప్రాంతాల్లో ఆహార పొట్లాలను సిద్ధం చేసారు. నంద్యాల-కర్నూలు రోడ్డులో ఆహార ఏర్పాట్లను మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి పరిశీలించారు. ఫుడ్‌స్టాల్‌లో ఏర్పాటు చేసిన వివిధ రకాల వంటకాలు, ఆహార పదార్థాల నాణ్యతను ఆయన పరిశీలించారు. సభకు వచ్చే సామాన్య ప్రజలు, కూటమి నేతలు, కార్యకర్తలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని నిర్వాహకులకు మంత్రి సూచించారు.

## ఇంద్రకీలాద్రిపై దీపావళి శోభ

**19న ధనత్రయోదశిన శ్రీమహాలక్ష్మియాగం**

**నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఇవో**

విజయవాడ, అక్టోబరు16 : విజయవాడ ఇంద్రకీలాద్రి దుర్గామల్లేశ్వం స్వామి వార్ల దేవస్థానం దీపావళి శోభను సంతరించుకుంది. ఈ నెల 19వ తేదీన ధన త్రయోదశి సందర్భంగా శ్రీ మహాలక్ష్మి యాగం, 20వ తేదీన దీపావళి సందర్భంగా శ్రీ ధనలక్ష్మి పూజ, దీపాలంకరణ, బాణాసంచా వెలిగించడం అనంతరం రాత్రి 7 గంటల నుంచి అమ్మవారి ప్రధాన ఆలయంతో పాటు ఉపాలయాలన్నీ కవాట బంధనం చేస్తున్నట్లు ఇవో వివరించారు. కార్తీక మాసం సందర్భంగా ఈ నెల 22వ తేదీ నుంచి వచ్చే నెల 20వ తేదీ వరకు మల్లేశ్వరస్వామి వారి ఆలయంలో ప్రత్యేక అభిషేక కార్యక్రమాలు జరుగుతున్నట్లు వెల్లడించారు.ఈ నెల 23వ తేదీన గాజుల అలంకారంలో దర్శనమివ్వనున్నారు దుర్గమ్మ. ఈ నేపథ్యంలో చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ మీడియాతో మాట్లాడారు. నూతన క్యాలెండర్‌ని ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా భవానీ దీక్షా విరమణల షెడ్యూల్ విడుదల చేశారు. నవంబర్ 1వ తేదీ నుంచి దుర్గమ్మ మండల దీక్షాధారణలు ప్రారంభం అవుతాయని తెలిపారు. నవంబర్ 21వ తేదీ నుంచి దుర్గమ్మ అర్ధమండల దీక్షా ధారణలు ప్రారంభం అవుతాయని వెల్లడించారు. డిసెంబర్ 4న కలశజ్యోతి ఉత్సవం, డిసెంబర్11 నుంచి 15వ తేదీ వరకు భవానీ దీక్షల విరమణలు ఉంటాయని వివరించారు. ఐదురోజుల పాటు భవానీ దీక్షా విరమణలు జరుగనున్నాయని చెప్పుకొచ్చారు. డిసెంబర్ 15వ తేదీన ఉదయం 10 గంటలకు మహా పూర్ణాహుతి, భవానీ దీక్ష విరమణలు ముగింపు ఉంటుందని తెలిపారు. భవానీ దీక్షా విరమణల సందర్భంగా డిసెంబరు 11వ తేదీ నుంచి 15వ తేదీ వరకు దేవస్థానంలో జరిగే అన్ని ప్రత్యక్ష, పరోక్ష ఆర్జిత సేవలు నిలిపివేస్తున్నట్లు ఆలయ చైర్మన్ బొర్రా రాధాకృష్ణ, ఈవో శీనా నాయక్ పేర్కొన్నారు.

## నిమిషప్రియ కేసులో స్టే కొనసాగుతోంది

**మరణశిక్ష అమలుపై సుప్రీంకు కేంద్రం వివరణ**

న్యూఢిల్లీ,అక్టోబర్16 : యెమెన్‌లో మరణశిక్షను ఎదుర్కొంటున్న భారత నర్సు నిమిష ప్రియకు శిక్ష అమలుపై స్టే కొనసాగుతోందని గురువారం సుప్రీంకోర్టుకు కేంద్రప్రభుత్వం వెల్లడించింది. తీవ్రమైన పరిణామాలు ఏమీ జరగలేదని తెలిపింది. ఈ భారతీయ నర్సును కాపాడేందుకు కేంద్ర ప్రభుత్వం దౌత్యమార్గాలను ఉపయోగించేలా ఆదేశించాలని కోరుతూ దాఖలైన పిటిషన్‌ను సుప్రీంకోర్టు విచారిస్తోంది. తాజాగా ఆ మరణశిక్ష గురించి ప్రశ్నించింది. ఆమెకు చట్టపరమైన సహకారం అందిస్తోన్న 'సేవ్ నిమిషప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్' తరఫు న్యాయవాది స్పందిస్తూ.. శిక్ష అమలుపై స్టే కొనసాగుతోందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం తరఫున అటార్నీ జనరల్ వెంకటరమణి మాట్లాడుతూ.. ప్రస్తుతం ఈ కేసులోకి కొత్త మధ్యవర్తి వచ్చారు. ఇప్పటివరకు మంచి విషయం ఏంటంటే.. తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకోకపోవడమేనని వెల్లడించారు. ఈ వాదనలు విన్న అత్యున్నత న్యాయస్థానం కేసును జనవరికి వాయిదా వేసింది. అయితే ఏవైనా అత్యవసర పరిస్థితులు ఉంటే.. ముందస్తు లిస్టింగ్ కోసం దరఖాస్తు చేసుకునే వెసులుబాటు కల్పించింది. నిమిష ప్రియ నర్సింగ్ కోర్సు పూర్తిచేసిన తర్వాత 2008లో యెమెన్ వెళ్లి అక్కడే ఉద్యోగంలో చేరారు. ఆ దేశ నిబంధనల ప్రకారం స్థానిక వ్యక్తి తలాల్ అదిబ్ మెహది భాగస్వామ్యంతో అల్అమన్ మెడికల్ కౌన్సిల్ సెంటర్‌ను ప్రారంభించారు. తర్వాత ఆ వ్యక్తి ప్రియను వేధించి, పాస్‌పోర్ట్, ఇతర పత్రాలను లాక్కొన్నాడన్న ఆరోపణలు ఉన్నాయి. 2016లో అతడిపై ప్రియ పోలీసులకు కూడా ఫిర్యాదు చేసింది. కానీ, వారు ఆమెను పట్టించుకోలేదు. దీంతో 2017లో మెహదికి మత్తుమందు ఇచ్చి అతడి వద్ద ఉన్న తన పాస్‌పోర్టును స్వాధీనం చేసుకోవాలని భావించింది. కానీ, ఆ డోస్ ఎక్కువకావడంతో అతడు చనిపోయాడు. ఆ తర్వాత మృతదేహాన్ని ఓ వాటర్ ట్యాంక్‌లో పారేసింది. చివరికి అక్కడినుంచి సౌదీకి వెళ్లిపోతుండగా.. సరిహద్దుల్లో ఆమెను అరెస్టు చేసి, మరణశిక్ష విధించారు. భారత ప్రభుత్వం, మత పెద్దల ప్రయత్నాలతో ప్రస్తుతానికి ఆ శిక్ష అమలు వాయిదాపడింది.

## రోగులకు భరోసా కల్పించండి: ఎమ్మెల్యే

చేవెళ్ల,అక్టోబర్16 : రోగులతో ఆప్యాయంగా మాట్లాడి వైద్యం చేయాలని ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి వైద్యులకు సూచించారు. చికిత్సకు వచ్చిన వారికి భరోసా కల్పించాలని అన్నారు. వారికి మనోధైర్యం ముఖ్యమని అన్నారు. గురువారం ఆయన తాండూరు జిల్లా ఆసుపత్రి, నర్సింగ్ విద్యార్థుల వసతి గృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. వార్డులన్నీ తిరిగి రోగులతో మాట్లాడారు. వైద్యులు సమయపాలన పాటించాలని కోరారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఎదుర్కొంటున్న నీటి సమస్య, డ్రైనేజీ వ్యవస్థ బాగాలేదని వైద్య సిబ్బంది ఆయన దృష్టికి తీసుకెళ్లారు. ఆసుపత్రిలో ఉన్న సమస్యల పరిష్కారానికి పక్షం రోజుల్లోగా చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే వారికి హామీ ఇచ్చారు. ఈ పర్యవేక్షణలో వినయ్ కుమార్, ఆర్ఎంవో ఆనంద్ గోపాల్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# తిరుగలేని శక్తిగా భారత్ అభివృద్ధి

**దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత**

**మోడీపై ప్రశంసలు కురిపించిన మంత్రి లోకేశ్**



కర్నూలు,అక్టోబరు16 : ప్రధాని మోదీ భారత్‌ను తిరుగులేని శక్తిగా మారుస్తున్నారని ఏపీ మంత్రి నారా లోకేశ్ అన్నారు. కర్నూలు శివారులోని నన్నూరు వద్ద 'సూపర్ జీఎస్టీ- సూపర్ సేవింగ్స్' పేరుతో ఏర్పాటు చేసిన బహిరంగసభలో లోకేశ్ ప్రసంగించారు. పలు సినిమాల్లోని డైలాగులు చెబుతూ ప్రధానిపై ప్రశంసలు కురిపించారు. 'పహల్గాం దాడి తర్వాత 'నమో' దెబ్బకు పాకిస్థాన్ దిమ్మతిరిగింది. అమెరికా సుంకాలు పెంచితే పెద్ద దేశాలే వణికిపోయాయి. కానీ, నమో స్టైలే వేరు. పేద, మధ్యతరగతి ప్రజలపై జీఎస్టీ భారం తగ్గించారు. దసరా-దీపావళి కలిసి వస్తే ఎలా ఉంటుంది. అలాంటి పండగను దేశ ప్రజలకు అందించారని లోకేశ్ తెలిపారు. బ్రిటీష్ వారిని గడగడలాడించిన ఉయ్యాలవాడ పుట్టిన నేల అని.. కర్నూలు ప్రజల రాజసం కొండారెడ్డి బురుజు అని చెప్పుకొచ్చారు. మన నమో అంటే విక్టరీ.. ఆయన ఏ కార్యక్రమం చేపట్టినా విజయమే అని అన్నారు. గుజరాత్ సీఎంగా.. దేశ ప్రధానిగా 25 ఏళ్లు పూర్తి చేస్తున్నారని తెలిపారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీది అంటూ మంత్రి కొనియాడారు. మోదీ కొట్టిన దెబ్బకు పాక్ దిమ్మ తిరిగిందన్నారు. ట్రాంప్ టారిఫ్స్‌తో పలు దేశాలు వణికినా మోదీ బెదరలేదని అన్నారు. జీఎస్టీ తగ్గింపుతో ప్రజలకు సూపర్ సేవింగ్ అయ్యిందన్నారు. పేద ప్రజల చిరునవ్వే మోదీకి పండుగన్నారు. దేశాన్ని సూపర్ పవర్‌గా మార్చిన ఘనత మోదీదే అని వెల్లడించారు. జీఎస్టీ తగ్గింపుతో రూ.8వేల కోట్ల ఆదాయం కోల్పోతామని చెప్పినా.. పేదలకు మంచి జరుగుతుందని సీఎం అన్నారని తెలిపారు. డబుల్ ఇంజన్ బు÷-లలెట్ ట్రైన్ సర్కార్ కేంద్రంలో, రాష్ట్రంలో ఉందన్నారు. పారిశ్రామిక ప్రాజెక్టులు, రైల్వే, హైవే ప్రాజెక్టులు ఏపీకి వచ్చాయని చెప్పారు. భారత్ 4వ ఆర్థిక వ్యవస్థగా ఎదగడానికి కారణం ప్రధాని మోదీనే అని అంటూ ప్రధానిపై మంత్రి లోకేష్ ప్రశంసల వర్షం కురిపించారు. కాగా.. జిల్లాలో ప్రధాన ప్రధాన మంత్రి నరేంద్ర పర్యటన కొనసాగుతోంది. శ్రీశైలం శ్రీభ్రమరాంబ మల్లికార్జున స్వామిని దర్శనం అనంతరం నన్నూరులో 'సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్' బహిరంగసభలో పాల్గొన్నారు ప్రధాని. ఈ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి శివుడి జ్ఞాపికను బహూకరించారు సీఎం. ఆపై మోదీని సీఎం, డిప్యూటీ సీఎం శాలువతో సత్కరించారు. అలాగే ప్రధానికి ఏపీ బీజేపీ చీఫ్ మాధవ్ ఆంజనేయస్వామి జ్ఞాపిక అందజేశారు.

## కర్నూలు జిల్లాలో ప్రధాని మోడీ పర్యటన

**ముందస్తుగా లెఫ్ట్ నేతలు పలువురి గృహనిర్బంధం**

**విద్యార్థి సుగాలి ప్రీతి తల్లికి తప్పని నిర్బంధం**

కర్నూలు,అక్టోబర్16 : భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జిల్లాలో పర్యస్తున్న నేపథ్యంలో పోలీసులు వామపక్ష నాయకుల పై ప్రజాసంఘాల నాయకులపై నిర్బంధాన్ని ప్రయోగించారు. గురువారం తెల్లవారుజామునే 4:30 గంటలకే వామపక్ష నాయకుల ఇళ్లను పోలీసులు ముట్టడించి గృహనిర్బంధం చేశారు. ఈ మేరకు సిపిఎం కర్నూలు జిల్లా కార్యదర్శి డి గౌసుదేశాయిని వన్ టౌన్ లోని ఆయన నివాస గృహ ప్రాంగణంలో నిర్బంధించారు. సిపిఐ జిల్లా నగర కార్యదర్శి రామకృష్ణారెడ్డి, సిపిఎం ఓల్డ్ టౌన్ నగర కార్యదర్శి ఎం రాజశేఖర్, జిల్లా నాయకులు అలివేలు, సిఐటియు నాయకులు ప్రభాకర్ సాయిబాబా, షరీఫ్, కాజా, సిపిఐ నగర సహాయ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి సోమన్న, దళిత విద్యార్థి సంఘాల నాయకులు మాల వెంకటేష్, ఓబులేసులను అరెస్టు చేశారు. భారత ప్రధాని నరేంద్ర మోడీ జిల్లా పర్యటనను నిరసిస్తూ గో బ్యాక్ మోడీ అంటూ సిపిఐ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమాన్ని సిపిఐ నాయకులు కార్యకర్తలు చేపట్టారు. ఈ మేరకు త్రీటౌన్ పోలీసులు నిరసనకారులను దౌర్జన్యంగా అరెస్టు చేసి మూడో పట్టణం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సిపిఐ కార్యకర్తలు స్టేషన్‌కు చేరుకొని అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలని బైఠాయించి నినాదాలు చేశారు. ఇకపోతే విద్యార్థిని సుగాలి ప్రీతి అనుమానాస్పద మతి కేసులో న్యాయం చేయాలంటూ పోరాడుతున్న ఆమె తల్లి సుగాలి పార్వతిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. సుగాలి పార్వతి ప్రధానిని కలుసుకుని తమకు న్యాయం చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని సమర్పించాలని భావించారు. అయితే పలు భద్రతా కారణాలు చూపుతూ, ఆమెను ముందస్తుగా పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. ఆమెతో పాటు సుగాలి ప్రీతి కుటుంబ సభ్యులందరినీ పోలీసులు గృహ నిర్బంధంలో ఉంచారు.

## రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం

**దుండగుడిని అరెస్ట్ చేసిన పోలీసులు**

గుంటూరు,అక్టోబర్16 : రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం చేసిన నిందితుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల క్రితం గుంటూరు స్టేషన్‌కు చేరుకున్న సంత్రగాచి స్పెషల్ రైలులోని మహిళా బోగీలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. సీసీ కెమెరాల సాయంతో నిందితుడిని గుర్తించారు. తెనాలి స్టేషన్‌లో గుంటూరు రైల్వే పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. ఓ మహిళ సోమవారం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో సంత్రగాచి స్పెషల్ రైలు మహిళా బోగీలో ఎక్కారు. గుంటూరు వచ్చేసరికి ఆ భోగిలో ప్రయాణికులు ఎవరూ లేరు. ఆమె మాత్రమే మిగిలారు. రన్నింగ్ ట్రైన్‌లో మహిళ భోగికి ప్రవేశించాడు. కొద్దిసేపటికే తలుపు మూసివేసి ఆమెను కత్తితో బెదిరించాడు. ఆమె వద్ద ఉన్న రూ.5,600, సెల్‌ఫోన్, హ్యాండ్‌బ్యాగును లాక్కొని దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. పెదకూరపాడులో ఫలకనామ ఎక్రెప్రెస్ క్రాసింగ్ కోసం రైలును నిలిపివేశారు. అదే అదునుగా పెదకూరపాడు రైల్వే స్టేషన్ దిగి పారిపోయాడు. మంగళవారం రైలు చర్లపల్లి స్టేషన్‌కు చేరుకున్న అనంతరం బాధితురాలు సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నడికుడి జీఆర్పీ పోలీసులకు బదిలీ చేశారు దీంతో రంగంలోకి దగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుదుని పట్టుకున్నారు.

## ప్రధాని పర్యటనపై అసత్య ప్రచారాలు

**వైకాపా తీరుపై కేంద్ర ఇంటిలిజెన్స్ ఆరా**

అమరావతి,అక్టోబర్16 : ప్రధానమంత్రి నరేంద్రమోదీ రాష్ట్ర పర్యటనను సైతం వైకాపా అసత్య ప్రచారానికి వాడుకోవడంపై కేంద్ర ఇంటెలిజెన్స్ ఆరా తీసినట్టు సమాచారం. ప్రధాని రాష్ట్ర పర్యటన సందర్భంగా కర్నూలు విమానాశ్రయం వద్ద స్వాగతం పలకడం, వీడ్కోలు పలికే సందర్భాల్లో ప్రొటోకాల్ ప్రకారం వైకాపా ప్రజాప్రతినిధులకు రాష్ట్ర ప్రభుత్వం అవకాశం కల్పించింది. దీన్ని రాజకీయం చేసి వైకాపా విమర్శల పాలయ్యింది. ప్రధాని మోదీకి వైకాపా ప్రజాప్రతినిధులు ఎలాంటి వినతిపత్రం ఇవ్వకపోయినా.. మెడికల్ కాలేజీలు, వాల్మీకిలను ఎస్టీల్లో చేర్చాలని వినతి పత్రం ఇచ్చి ప్రధానిని కోరినట్టు అసత్య ప్రచారానికి ఆ పార్టీ అనుబంధ మీడియాల్లో అసత్య ప్రచారం చేశారు. ప్రధానికి ఆహ్వానం పలికిన సందర్భాన్ని సైతం ఫేక్ ప్రచారానికి వాడుకోవడాన్ని కేంద్ర వర్గాలు తప్పుబట్టినట్లు తెలుస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ప్రధాని రాష్ట్ర పర్యటన సందర్భంగా ప్రొటోకాల్ ప్రకారం ప్రతిపక్ష పార్టీని వైకాపా ఆహ్వానించలేదు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రధాని కార్యక్రమాల్లో ప్రొటోకాల్ ప్రకారం వైకాపా ప్రజా ప్రతినిధులను సైతం ఆహ్వానించి తగు గౌరవం ఇస్తోంది. ఇచ్చిన గౌరవాన్ని నిలబెట్టుకోకుండా..వైకాపా నేతలు అసత్య ప్రచారానికి తెరలేపడంపై కూటమి నేతలు మండిపడుతున్నారు.

## అన్నదమ్ముల వివాదం

**తమ్ముడి దాడితో వదిన మృతి**

వరంగల్,అక్టోబర్16 : జిల్లాలో దారుణం చోటుచేసుకుంది. అన్నపై తమ్ముడు దాడి చేయగా.. అడ్డొచ్చిన వదిన తీవ్రగాయాలతో మృతిచెందారు. నల్లబెల్లి మండలం కొండాపురంలో ఈ ఘటన చోటు చేసుకుంది. అన్న మేరుగుర్తి రమేశ్‌పై తమ్ముడు సురేశ్ కత్తితో దాడికి పాల్పడ్డాడు. ఈ క్రమంలో వదిన స్వరూప (30) అడ్డు వచ్చింది. దీంతో ఆమెకు తీవ్రగాయాలయ్యాయి. అంబులెన్స్‌లో నర్సంపేట ఏరియా ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో స్వరూప మృతిచెందారు. గాయాలతో ఆస్పత్రిలో రమేశ్ చికిత్స పొందుతున్నాడు. అన్నదమ్ముల మధ్య డబ్బు వివాదమే ఈ ఘటనకు కారణంగా పోలీసులు భావిస్తున్నారు.

## రశ్మిక
### మైసా సంగీత దర్శకుడుగా జేక్స్ బిజోయ్

నేషనల్ క్రష్ రశ్మిక మందన  నటిస్తున్న పవర్ ఫుల్, ఫీమేల్ సెంట్రిక్ యాక్షన్ మూవీ 'మైసా'  ఈ సినిమాతో రవీంద్ర పుల్లె  డైరెక్టర్ గా అరంగేట్రం చేస్తున్నాడు. అన్‌ఫార్ములా ఫిల్మ్ సంస్థ భారీ బ్జడెట్‌తో పాన్-ఇండియా స్థాయిలో 'మైసా' సినిమాను నిర్మిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా మేకర్స్ ఒక ఇంట్రస్టింగ్ అప్డేట్ ఇచ్చారు. నాని నటించిన 'సరిపోదా శనివారం'  చిత్రానికి సంగీతం అందించిన ప్రముఖ సంగీత దర్శకుడు జేక్స్ బిజోయ్ ను 'మైసా' చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్ గా ఎంపిక చేశారు. ఈ సందర్భంగా జేక్స్ బిజోయ్ ట్రైబల్ వాయిద్యాలతో రీరికార్డింగ్ చేస్తున్న వీడియోను రిలీజ్ చేశారు. ఈ సౌండింగ్ అదిరిపోయింది. 'మైసా' మ్యూజికల్ గా గ్రాండ్ స్కేల్ లో వుండబోతుందని ఈ వీడియో చూస్తే అర్థమౌతోంది. 'మైసా' గోండు తెగల బ్యాక్ డ్రాప్ లో హై-ఆక్టేన్ ఎమోషనల్ యాక్షన్ థ్రిల్లర్ గా ఉండబోతోంది. రశ్మిక మందణ్ణ ఇంతకుముందు ఎప్పుడూ చూడని ఇంటెన్స్ అవతార్ లో కనిపించనుంది. ఈ సినిమాకు సూర్య 'రెట్రో' సినిమాకి పని చేసిన శ్రేయాస్ పి కృష్ణ డీవోపీగా పని చేస్తున్నారు. యాక్షన్ ని 'కల్కి 2898 ఏ డీ' ఫేమ్ ఆండి లాంగ్ డిజైన్ చేస్తున్నారు.









## పెద్ది నుంచి త్వరలో లవ్ సాంగ్
### దర్శకుడు బుచ్చిబాబు సానా

రామ్‌చరణ్ హీరోగా జాన్వీ కపూర్ కథానాయికగా 'ఉప్పెన' ఫేమ్ బుచ్చిబాబు సానా  కాంబోలో తెరకెక్కుతున్న చిత్రం 'పెద్ది' . ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ సిక్సర్ కొట్టి అభిమానుల్లో విపరీతమైన క్రేజ్ పెంచేసింది.  ఆస్కార్ విజేత ఏఆర్ రెహమాన్ సంగీతం అందిస్తుండటంతో ఆ క్రేజ్ మరింత రెట్టింపు అయింది.  దసరాకు వస్తుందనుకున్న ఫస్ట్ సింగిల్ రాకపోవడంతో ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారు. అయితే దర్శకుడు బుచ్చిబాబు దీపావళికి దద్దరిలే అప్‌డేట్ ఇచ్చారు. తాజాగా జరిగిన ఓ కార్యక్రమంలో తాజా అప్‌డేట్ ఇచ్చారు దర్శకుడు సానా బుచ్చిబాబు. ఆ కార్యక్రమంలో 'పెద్ది' విశేషాలేంటని యాంకర్ ప్రశ్నించగా త్వరలో మంచి లవ్ సాంగ్ ప్రేక్షకుల ముందుకురాబోతుందని. ఆ పాటకు సంగీత దర్శకుడు ఏ.ఆర్ రెహమాన్ అదిరిపోయేలా మ్యూజిక్ ఇచ్చారని ఆయన చెప్పారు. ఆ అప్‌డేట్ ఫ్యాన్స్‌లో ఉత్సాహం నింపింది. అయితే  ఈ పాట దీపావళికే వస్తుందని ఆడియన్స్ ఎక్స్‌పెక్ట్ చేస్తున్నారు. దర్శకుడు దానిపై క్లారిటీ ఇవ్వలేదు. స్పోర్ట్స్ బ్యాక్‌డ్రాప్‌లో సాగే మాస్, యాక్షన్ ఎంటర్‌టైనర్ ఇది. 'ఉప్పెన' బ్లాక్‌బస్టర్ తర్వాత బుచ్చిబాబు నుంచి వస్తున్న సినిమా కావడంతో ఈ సినిమాపై భారీ అంచనాలున్నాయి.



## వెట్రిమారన్ తెలుగు సామ్రాజ్యం
### ఎన్టీఆర్ వాయిస్‌తో ప్రోమో విడుదల

తమిళ దర్శకులలో వెట్రిమారన్ ది ఓ ప్రత్యేక శైలి. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి, వారి సమస్యలను తెరకెక్కించడంలో వెట్రిమారన్ దిట్ట. అంతేకాదు... వేరే దర్శకులతోనూ ఇలాంటి కథలనే సినిమాలుగా నిర్మించిన వ్యక్తి వెట్రిమారన్. తెలుగులోని స్టార్ దర్శకులతో సినిమాలు చేయాలని ఆయన కొంతకాలంగా అనుకుంటున్నారు. కానీ ఏ ప్రాజెక్ట్ కూడా సెట్ కావడం లేదు. ఎన్టీఆర్ తోనూ వెట్రిమారన్ సినిమా చేస్తే బాగుంటుందని భావిస్తున్న అభిమానులు చాలా మందే ఉన్నారు. ఆ మధ్య సూర్య హీరోగా వెట్రిమారన్ ఓ సినిమా చేస్తాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ మూవీ అనివార్య కారణాలతో ఆగిపోవడంతో ఇప్పుడు శింబుతో 'అరసన్' మూవీని చేస్తున్నాడు వెట్రిమారన్. ఈ సినిమా తెలుగు వర్షన్ కు ఎన్టీఆర్ సైతం తన గొంతుతో చేయూతనివ్వబోతున్నాడు. శిలంబరసన్, వెట్రిమారన్ కాంబోలో తెరకెక్కుతున్న 'అరసన్'ను తెలుగులో 'సామ్రాజ్యం' పేరుతో డబ్ చేస్తున్నారు. దీని ప్రోమో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ తో రాబోతోంది. ఈ మధ్య ఎన్టీఆర్ 'కింగ్ డమ్' మూవీకి వాయిస్ ఓవర్ అందించాడు. ఆ సినిమాను హిందీలో 'సామ్రాజ్య' పేరుతో డబ్ చేశారు. ఇప్పుడు 'అరసన్' మూవీని తెలుగులో 'సామ్రాజ్యం'గా డబ్ చేయడం, దాని ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. మొత్తానికి 'సామ్రాజ్యం' అనే టైటిల్ కు ఎన్టీఆర్ కు ఏదో అవినాభావ సంబంధం ఉన్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాను సీనియర్ నిర్మాత థాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ కు, హీరో శింబుకు మధ్య కూడా మంచి అనుబంధం ఉంది. బేసికల్ గా మంచి సింగర్ అయిన శింబు తెలుగు సినిమాల్లో కొన్ని పాటలు పాడాడు. అందులో ఎన్టీఆర్ 'బాద్ షా' మూవీ కూడా ఒకటి. ఇటు దర్శకుడు, అటు కథానాయకుడు ఇద్దరితో ఉన్న అనుబంధం కారణంగా 'సామ్రాజ్యం' ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇచ్చాడని అంటున్నారు.




## వరుస సినిమాలతో
# అనుపమ దూకుడు

మరో రెండు సినిమాల విడుదల మలయాళ ముద్దుగుమ్మ అనుపమా పరమేశ్వర్ ఒక్కసారిగా తన జోరు పెంచింది. గత రెండు మూడేళ్ళుగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలన్నీ వరుస పెట్టి విడుదల కావడం మొదలైంది. దాంతో ఈ యేడాది అనుపమా పరమేశ్వరన్ నటించిన సినిమా మొత్తం ఆరు జనం ముందుకు వచ్చినట్టయ్యింది. విశేషం ఏమంటే ఈ ముద్దుగమ్మ నటించిన నాలుగు చిత్రాలు ఇప్పటికే ఈ యేడాది విడుదల కాగా, గురువారం ఓ మలయాళ చిత్రం, శుక్రవారం తమిళ చిత్రం జనం ముందుకు వస్తున్నాయి. ఈ యేడాది ప్రారంభంలోనే ప్రదీప్ రంగనాథన్ సరసన అనుపమా పరమేశ్వరన్ నటించిన 'డ్రాగన్'  మూవీ విడుదలైంది. ఇది తెలుగులోనూ వచ్చింది. ఆ తర్వాత అనుపమా పరమేశ్వరన్ నటించిన మలయాళ చిత్రం 'జానకి వి వర్సెస్ స్టేట్ ఆఫ్ కేరళ' సినిమా వచ్చింది.అనుపమా ఎంతో ఇష్టంగా చేసిన సినిమా 'పరదా'. తెలుగులో 'సినిమా బండి, శుభం' చిత్రాలను తెరకెక్కించిన ప్రవీణ్ కాండ్రేగుల ఈ సినిమాను రూపొందించాడు. విడుదలకు ముందు ఎంతో బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమా ఆ తర్వాత పెద్దంత ప్రభావాన్ని చూపించలేక పోయింది. ఈ సినిమా ప్రమోషన్స్ లో అనుపమా పరమేశ్వరన్ భావోద్వేగానికి గురి కావడంతో అప్పట్లో సోషల్ మీడియాలో ఆమె గురించి విశేష ప్రచారం జరిగింది. ఇక ఈ యేడాది వచ్చిన అనుపమా పరమేశ్వరన్ నాలుగో చిత్రం 'కిష్కింధపురి' . బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తో గతంలో 'రాక్షసుడు' మూవీలో నటించిన అనుపమా పరమేశ్వరన్. మరోసారి వీరిద్దరి కాంబోలో వచ్చిన 'కిష్కింధపురి' థియేట్రికల్ గా ఆశించిన స్థాయిలో కలెక్షన్స్ రాబట్టలేకపోయినా... ఓటీటీలో మంచి స్పందనే దీనికి లభించింది. తాజాగా దీపావళి కానుకగా అనుపమా పరమేశ్వరన్ నటించిన 'ది పెట్ డిటెక్టివ్' అనే మలయాళ చిత్రం గురువారం జనం ముందుకు వచ్చింది. నిజానికి ఇది గత యేడాది విడుదల కావాల్సిన సినిమా. రకరకాల కారణాలతో వాయిదా పడి ఎట్టకేలకు విడుదలైంది. గతంలో మారి సెల్వరాజ్ తెరకెక్కించిన 'పరియేరుమ్ పెరుమాళ్'లో తనకు నటించే అవకాశం వచ్చిందని, కానీ అప్పుడు దాన్ని ఉపయోగించుకోలేక పోయానని, ఇప్పుడు మరోసారి ఆయన మూవీ 'బైసన్'లో ఛాన్స్ దక్కడం ఆనందాన్ని కలిగించిందని అనుపమా చెబుతోంది. మరి ఈ రెండు సినిమాల్లో ఏదైనా ఆమెకు మెమొరబుల్ హిట్ ను అందిస్తుందేమో చూడాలి.



## సక్సెస్‌కు రవితేజ ఎదురుచూపు

మాస్ మహరాజా రవితేజ కు సాలీడ్ హిట్ పడి చాలా కాలమే అయ్యింది. చిరంజీవితో కలిసి రవితేజ నటించిన 'వాల్తేరు వీరయ్య' తర్వాత మళ్ళీ ఆ స్థాయి సక్సెస్ ను రవితేజ చూడలేదు. అయితే బ్యాక్ టు బ్యాక్ సినిమాలు మాత్రం రవితేజ చేసేస్తున్నాడు. అక్టోబర్ 31న రవితేజ 75వ చిత్రం 'మాస్ జాతర' జనం ముందుకు రాబోతోంది. 'ధమాకా'తర్వాత శ్రీలీల మరోసారి ఈ సినిమాలో రవితేజతో జోడీ కట్టింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా పాటలు బాగానే అలరిస్తున్నాయి. నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ సినిమాతో రచయిత భాను భోగవరపు దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ఇది యాక్షన్ ఎంటర్ టైనర్ జానర్ కు చెందిన సినిమా. ప్రస్తుతం రవితేజ నటిస్తున్న 76వ చిత్రానికి కూడా ఒకప్పటి రచయిత కిశోర్ తిరుమల దర్శకత్వం వహిస్తున్నాడు. 'నేను శైలగ, ఉన్నది ఒకటే జిందగీ, రెడ్' వంటి రొమాంటిక్, యాక్షన్ మూవీస్ ను తీసిన అనుభవం కిశోర్ తిరుమలకు ఉంది. పైగా అతనిది మంచి పెన్. రవితేజ సరసన ఈ సినిమా ఆషికా రంగనాథ్, కేతిక శర్మ హీరోయిన్లుగా నటిస్తున్నారు. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ స్పెయిన్ లో జరుగుతోంది. సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్న ఈ సినిమాకు మొదట్లో 'అనార్కలి' అనే టైటిల్ అనుకున్నారు. కానీ ఇప్పుడీ సినిమాకు 'భర్త మహాశయులకు విజ్ఞప్తి' అనే పేరు పెట్టబోతున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. రాబోయే సంక్రాంతి బరిలో ఈ సినిమా కూడా నిలుస్తుందని అంటున్నారు. ఇది ఫ్యామిలీ డ్రామా. ఇక రవితేజ చేయబోతున్న 77వ చిత్రాన్ని శివ నిర్వాణ  డైరెక్ట్ చేయబోతున్నాడని తెలుస్తోంది. 'నిన్ను కోరి, మజిలి, టక్ జగదీశ్, ఖుషీ' సినిమాలను తెరకెక్కించిన శివ నిర్వాణ ఈసారి థ్రిల్లర్ డ్రామాను తీయబోతున్నాడట. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ దీనిని ప్రొడ్యూస్ చేస్తుందని తెలుస్తోంది. ఇందులో రవితేజ తన వయసుకు తగ్గ పాత్ర చేస్తాడని అంటున్నారు.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Abhyudaya Publications,& Printers Algunoor, MDI: Thimmapur District, Karimnagar. 505001(T.S) Published at H.NO. 6-3-289,Kishan Nagar, Karimnagar MDI: District karimnagar- 505001(T.S) Editor: B.Srinivas, RNI NO. APTEL/2006/18964, Cell : 7989575563, Mail:thecrimenews123@gmail.com